


# 2015-2016 లో మేషరాశి ఫలితములు

| ఆదాయం - 14 | వ్యయం - 14 | రాజ - 3 | అవ - 6 |
|---|---|---|---|

**అశ్విని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు మేషరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**మేషరాశి** - మేషరాశి వారికి ఈ సంవత్సరం బాగుంది. చాలా రకాల ఆటంకాలు అధిగమించి దాదాపుగా అన్ని రంగాలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. విలువైన స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. వాహనయోగం, గృహయోగం సానుకూల పడతాయి. వాహనం మార్పు చేస్తారు. శుభకార్యాలకు సంబంధించిన విషయాలు ఒక కొలిక్కి వస్తాయి. విదేశీయాన సంబంధిత విషయాలు సానుకూల పడతాయి. బంధువులతో ఏర్పడిన వైరాలు మధ్యవర్తుల ప్రమేయంతో సమసి పోతాయి. సమాజంలో పరపతి పెరుగుతుంది. మీ స్థాయి అంతస్తుని పెంచుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మాటే నెగ్గించుకుంటారు. ఆరోగ్య వృద్ధి కోసం చేసే నూతన విధానాలు మంచి ఫలితాలనిస్తాయి. స్వయంకృతాపరాధాల వలన కొంత నష్టపోతారు. అయితే అది పెద్దగా లెక్కించదగినది కాదు. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. కొంతమంది భాగస్తులకు ఉద్వాసన పలుకుతారు. స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని అమ్మే ప్రయత్నాలు చేయవద్దు. అధికారులు రాజకీయ నాయకులు మీకు అండదండగా నిలుస్తారు. మనోధైర్యం పెరుగుతుంది. మానసిక ఉత్సాహం కలుగుతుంది. ప్రతి విషయంలోనూ సహోదర, సహోదరీవర్గం, తల్లిదండ్రులు మీ హితవు కోరే పెద్దలు కొండంత అండగా నిలుస్తారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి సోమరితనాన్ని పక్కన పెట్టి, శారీరకంగా, మానసికంగా శ్రమించాలి. చతుర్ధ స్థానంలో సంచరిస్తున్న గురువు, అష్టమ స్థానంలో సంచరిస్తున్న శని షష్ఠమంలో సంచరించు రాహువు, వ్యయంలో సంచరించు కేతువు, గురు, శుక్ర మౌఢ్యములు, రవి,చంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి.

విద్యా సంబంధమైన విషయాలకు అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. పూర్వీకులపరంగా రావలసిన ఆస్తి చేతికి అందుతుంది. వ్యాపారంలో చేసే మార్పుల వల్ల మంచి ఫలితాలు వస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలపైన దుష్ప్రచారం జరుగుతుంది. కొందరు ప్రత్యర్థులు పిటిషన్లు పెడతారు. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల కృత్రిమంగా ఇబ్బందులు ఏర్పడతాయి. అపనిందలు, సమర్థవంతంగా ఎదుర్కొంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. నిలకడ కలిగిన ఉద్యోగం లభిస్తుంది. పిల్లల్ని చదువుకోసం విదేశాలకు పంపే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకు ఋణాలు ఇబ్బంది పెడతాయి. రాజకీయ జీవితం నూతన బాధ్యతలు బాగుంటాయి. ప్రతిష్టాత్మక సంస్థలలో పని చేయడానికి అవకాశాలు లభిస్తాయి. ప్రతివిషయంలోనూ, ప్రతి రంగంలోనూ గట్టి పోటీ ఎదుర్కొంటారు. మీ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. అపరాలు, ఆహారధాన్యాల వ్యాపారం లాభిస్తుంది. వ్యవసాయ సంబంధ విషయాలు సంతృప్తికరంగా ఉండవు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. పనికి మాలిన అదనపు బాధ్యతలు కొంతకాలం భరించవలసి వస్తుంది. ఉద్యోగంలో కొంతకాలం అనారోగ్యకర వాతావరణం నెలకొంటుంది. కార్యాలయంలో చాలా మందికి మీ పనితీరు నచ్చదు. కష్టించి సాధించుకున్న ఉన్నత పదవి ఎందుకూ పనికి రాకుండా పోతుంది. మీడియాపరంగా కొంత అపఖ్యాతి వస్తుంది. ఆవేశాన్ని అదుపులో ఉంచుకోవడం చెప్పదగిన సూచన. కోర్టు సంబంధమైన పిటిషన్లు కేసులు ప్రధాన ప్రస్తావన అంశాలు అవుతాయి. స్త్రీలతో వివాదాస్పద అంశాల సర్దుబాటుకు మీరు ఎంత శ్రమించినా ఫలించవు. చెల్లించవలసిన పన్నులే తిరిగి చెల్లించవలసి వస్తుంది. వ్యాపారంలో నమ్మకంతో మీరు ఇచ్చిన అప్పు సంకటంగా మారుతుంది. ఉద్యోగపరంగా స్థానచలనం సంభవించవచ్చు. మీ శక్తి సామర్థ్యాలకు పదేపదే పరీక్షలు ఎదురవుతుంటాయి. అయినప్పటికీ విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. మిమ్మల్ని మీరు ఋజువు చేసుకుంటారు. మీ అభివృద్ధి చూసి మీ ఆత్మీయులు సైతం అసూయపడతారు. మిత్రభేదం తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తారు. ఎంతో సహనంతో ప్రవర్తించి స్నేహాన్ని నిలబెట్టుకుంటారు. మీకు అండదండగా ఉండే అధికారులకు స్థానచలనం సంభవించడం మీకు ఇబ్బందిగా మారుతుంది. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ప్రభుత్వపరంగా రావలసిన అధికార పత్రాలు చేతికి అందుతాయి. ప్రభుత్వంలో మీ పలుకుబడి బాగా పనిచేస్తుంది. కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు వహిస్తారు. ప్రతి విషయాన్ని ఆచితూచి పరిశీలిస్తారు. డబుల్ రిజిస్ట్రేషన్ గండం నుండి బయటపడతారు. మిమ్మల్ని మోసం చేయాలనుకున్న వారికి గట్టిగా బుద్ధి చెబుతారు. వాళ్ళని ఎవరూ నమ్మకుండా బహిష్కరించే విధంగా చేయగలుగుతారు. సెంటిమెంట్ ప్రకారం వ్యాపారంలో ప్రధాన నిర్ణయాలు తీసుకుంటారు.

విదేశాలలో ఉన్నవారితో సంబంధ బాంధవ్యాలు వ్యాపారాభివృద్ధికి ఉపయోగపతాయి. విద్యా సంబంధమైన విషయాలలో అఖండమైన ఖ్యాతి పురోగతి గ్రహస్థితి సూచిస్తుంది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.యస్, ఐ.ఐ.టి వంటి ఉన్నత పరీక్షలకు ఎంపికవుతారు. ఇంట్లో ప్రోత్సాహం బాగానే ఉన్నా చిల్లరమల్లర తగాదాలు చికాకు కలిగిస్తాయి. కంబైన్డ్ స్టడీస్ వల్ల నష్టపోతామని గ్రహించి

జాగ్రత్త పడతారు. ఉన్నత స్థానంలో ఉన్న కొందరు పెద్దల వల్ల మీకు అన్యాయం జరుగుతుంది. అందరికీ న్యాయం చేసే వ్యక్తులు మీ విషయంలో ఇలా ప్రవర్తించారంటే ఎవ్వరూ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయంగా మిమ్మల్ని దెబ్బతీయడానికి మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. మధ్యమధ్యలో విషజ్వరాలు, చెవి, ముక్కు సంబంధిత అనారోగ్యాలు బాధిస్తాయి. వ్యాపార సంబంధమైన విషయాలను అయిన వాళ్ళకు దూరంగా ఉంచుతారు. ఆర్థికపరమైన ప్రయోజనాలు వ్యక్తిగత సంబంధమైన ప్రయోజనాలను వేరువేరుగా చూడలేని కారణంగా నష్టపోతారు. ఇది మీ బలహీనతగా ఋజువు అవుతుంది. “సమాజంలో ప్రతి విషయం ధనంతో ముడిపడి ఉన్నది” అన్న సంగతి మీరు గ్రహించలేక నష్టపోతారు. ఆప్యాయతలు, పరిచయాలు, స్నేహాలు ఇవి ధనం ముందు పని చేయవని తెలుసుకోలేక నష్టపోతారు. దొంగ స్వామీజీలను నమ్మి నష్టపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

మీకు ఏమాత్రం అనుభవం లేని వ్యాపారాన్ని ప్రారంభించి అనారోగ్యకర పోటీ ఎదుర్కోలేక పోతారు. కీలక సమయాలలో బంధుమిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ప్రింటింగ్, ప్రచార సంబంధిత వ్యాపారాలు లాభిస్తాయి. వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలన్న ఆలోచన వస్తుంది. అయితే ఏ విషయాన్ని నిర్ణయించుకోలేక పోతారు. అవార్డులు వచ్చినప్పుడు పొంగిపోవడం, రానప్పుడు కృంగిపోవడం కాకుండా ధైర్యంగా కష్టసుఖాలు ఎదుర్కొంటారు. సభలు, సమావేశాలు బహిరంగ సభలు సర్వసాధారణం అవుతాయి. సంతానం వల్ల మీ కుటుంబ పరపతి పెరుగుతుంది. కొన్ని విషయాలు గోప్యంగా ఉంచడం వలన మేలు జరుగుతుంది. ఆదాయానికి మించిన ఖర్చులను అదుపు చేయడంలో విజయం సాధిస్తారు. పొదుపు ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులలో, మిత్రులలో అంతర్గత రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. మార్పు రాని వ్యక్తులలో మార్పు తీసుకురావడానికి మీ సమయం వృథా చేసుకోవద్దు. అంతర్గత రాజకీయాల కారణంగా వళ్లు తెలియకుండా మరొకరికి ఆర్థిక సహాయం చేస్తారు. రాని బాకీలు వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల లాభం, నష్టం లేకుండా బయటపడతారు. ఒక చోట నష్టపోయినా దైవానుగ్రహం వల్ల మరోచోట లాభపడతారు.

నిల్వ ఉంచిన అపరాలు, ఆహార ధాన్యాల వల్ల లాభపడతారు. సివిల్, కేసుల్లో తీర్పులు అనుకూలంగా వస్తాయి. ప్రేమ వివాహం గురించి మీ అభిప్రాయాలు విమర్శలకు దారి తీస్తాయి. విదేశాల నుండి వచ్చే ఆర్థిక సహాయం వల్ల మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలు పురోగమనంలో ఉంటాయి. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించాలి. మేధాదక్షిణామూర్తి రూపు కూడా ధరించాలి. మీ బంధువుల ఆస్తులకు సంబంధించి పూర్వీకుల ఆస్తి పంపకాలకు సంబంధించి వ్రాసిన డాక్యుమెంట్లు అస్పష్టంగా ఉంటాయి. అవి విభేదాలకు దారి తీస్తాయి. మీరు మధ్యవర్తిత్వం చేసి వ్యవహారాన్ని ఒక కొలిక్కి తీసుకు వస్తారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచిస్తారు. ఇందువల్ల పరోక్షంగా మీరు లాభపడతారు. ఇతరుల మీద మీరు చేసిన ఆరోపణలకు సంబంధించిన విషయం తాలూకు సాక్ష్యాధారాలు మీ చేతికి లభిస్తాయి. అన్ని విషయాలు మీకు అనుకూలంగా ఉన్నట్టుగానే గ్రహగతులు గోచరిస్తున్నాయి. సర్వదోష నివారణాచూర్ణంతో స్నానం చేస్తే మంచిది. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు మిమ్ములను నమ్మకంలోకి తీసుకుంటారు. వారికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యతలు మీకు అప్పగిస్తారు. వాళ్ళు అప్పగించిన పనులు సమర్థవంతంగా పూర్తి చేసి మీ సామర్థ్యాన్ని ఋజువు చేసుకుంటారు. దీనివల్ల ఎంతోమంది మీకు దగ్గరవుతారు.

ఎంతోకాలంగా బరువుగా మారిన బాధ్యతలను దించుకోగలుగుతారు. బంగారం విలువైన ఆభరణాల విషయంలో జాగ్రత్త వహించండి. అన్యభాషలు నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. రాజకీయ జీవితంలో స్వల్ప ఒడిదుడుకులు ఉంటాయి. లైసెన్స్‌లు, లీజులు పునరుద్ధరించబడతాయి. వ్యాపార ప్రదేశం గురించి కొంత వివాదం తాత్కాలికంగా నెలకొంటుంది. విందులు, వినోదాలు, పిక్నిక్‌లు అధికమవుతాయి. ఉత్సాహంగా పాల్గొంటారు. చలన చిత్ర రంగంలోని వారికి, టీవి రంగంలోని వారికి అనుకూలమైన కాలం. వైరి వర్గంతో ముఖాముఖి తలపడడానికి ఇష్టపడరు. వారి బారి నుండి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. పెద్దల సంస్మరణార్థం కొన్ని సామాజిక, ఆధ్యాత్మికపరమైన కార్యక్రమాలు చేస్తారు. విదేశాలలో నివసించేవారు స్వగృహం కొనుగోలు చేస్తారు. గ్రీన్‌కార్డ్, స్టాంపింగ్ వంటివి అనుకూలిస్తాయి. మీ శ్రేయస్సుకోరుకునే వారు ఎందరో ఉన్నారని తెలిసి సంతోషపడతారు. స్వప్రయోజనాలే కాకుండా అంతో ఇంతో సామాజిక సేవ చేయాలని నిర్ణయించుకుంటారు. అమలు చేస్తారు.

సంవత్సర ద్వితీయార్థంలో విదేశాలలో విద్యనభ్యసించడానికి ఉద్యోగం చేయడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా ఋణం కూడా మంజూరవుతుంది. ప్రభుత్వ పరంగా రావలసిన రాయితీలు, సబ్సిడీలు, అధికార ధృవీకరణ పత్రాలు, ఋణాలు మీకు సానుకూలపడతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మీ పట్టుదల వల్ల ఒక పునర్వివాహం ఘనంగా జరుగుతుంది. సంతాన ప్రాప్తి కలుగుతుంది. నూనె, లోహపు వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, రత్న వ్యాపారులకు, రవాణా వ్యాపారులకు కాలం మధ్యస్థంగా ఉంది. కార్యాలయంలో మిమ్మల్ని ఏదో ఒక వర్గానికి చెందిన వ్యక్తిగా ముద్రవేస్తారు. కానీ మీరు అందరి మనిషిగా ఆమోదించ బడతారు. కష్ట సమయంలో ఒక స్త్రీ సహకారం లభిస్తుంది. అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ వ్యక్తిగత పరపతి, మీ సంస్థ గుడ్‌విల్ రెండూ పెరుగుతాయి. వ్యాపార పరంగా, సంస్థాపరంగా ఉన్నటువంటి దీర్ఘకాలిక వివాదాలు పరిష్కారమవుతాయి. మీరు వదిలించు కోవాలని భావించిన వ్యక్తులను వదిలించుకోగలుగుతారు. కుటుంబంలో బంధుమిత్రుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. ముఖ్యమైన కార్యక్రమాల బాధ్యతలు సన్నిహితులకు అప్పగించినా మీ పర్యవేక్షణలోపం కానీ, మరొకరి మీద అపనమ్మకం కానీ ఉండదు. సందర్భాన్ని బట్టి అప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటారు. కుటుంబ సమేతంగా సుదూరప్రాంత పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు.

వివిధ ప్రదేశాలు, వ్యక్తులను శ్రమించి దర్శించుకుంటారు. అవసరమైన సమాచారం కోసం ధనాన్ని, పాత పరిచయాల్ని ఉపయోగించుకుంటారు. ఒప్పందాలు, ఒడంబడికలు వీలైనంత త్వరగా అమలు చేయడమే మంచిది. సహోదర, సహోదరీ వర్గంతో, ఆస్తి వ్యవహారాలు అందుకు సంబంధించిన ఇతరత్రా అంశాలు చర్చకు వస్తాయి. కోర్టుపరంగా వాయిదా పడుతూ వస్తున్న విషయాలు ఒక పరిష్కార దశకు వస్తాయి. చదువు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన దూరప్రయాణాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధ వృత్తులలో ఉన్న వారికి విశేష ఆదరణ లభిస్తుంది. క్రమశిక్షణతో అవకాశాలను చక్కగా సద్వినియోగ పరచుకుంటారు. మీ శత్రువులకు సంబంధించిన ఒక రహస్య సమాచారం మీకు అందుతుంది. కానీ అది అంతగా ఉపయోగపడదని పక్కన పెడతారు. సంతాన పురోగతి, వారి ఆధ్యాత్మిక జీవనశైలి మీకు సంతోషం కలిగిస్తుంది. భార్యవైపు బంధువులకు సహాయం చేస్తారు. కొన్ని బాధ్యతల నుండి కొందరికి ఉద్వాసన చెబుతారు. నిర్మొహమాటంగా ప్రవర్తిస్తారు. అస్తవ్యస్థంగా ఉన్న కొన్ని వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కబెడతారు. పాత స్నేహితులతో కాలాన్ని అప్పుడప్పుడు ఆనందంగా గడుపుతారు. విందులు, వినోదాలు ఆకర్షిస్తాయి. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆధ్యాత్మిక వాతావరణం, గురువుల బోధనలు, జ్యోతిష్యశాస్త్రం వంటివి మానసిక ధైర్యం కలిగిస్తాయి. స్వలాభం కోసం మీరు చేసే రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం. బంధువులతో విరోధం పెంచుకోవద్దు. మీ వినయ విధేయతలు, ప్రవర్తన, సందర్భానుసారంగా తీసుకునే నిర్ణయాలు, స్నేహితులను భాగస్వాములను ఆకట్టుకుంటాయి. విచారణలు, సంప్రదింపులు, సందర్శనలు, సంభాషణలు మొదలైనవి సానుకూల పడతాయి. మీ పరిశీలనలో కొన్ని ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు. అవి వృత్తి, ఉద్యోగాలు పరంగా ఎంతగానో ఉపయోగపడుతుంది. జాయింట్ ఖాతాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కాఫీలు, టీలు, సిగరెట్లు తగ్గిస్తారు. ధర్మంపక్షాన నిలబడి సామూహిక న్యాయం కోసం మీరు చేసే ప్రయత్నం చాలా మందికి ఉపయోగపడతాయి. అయితే ఇందుకు మీరు వ్యక్తిగతంగా ఇబ్బంది పడతారు. ఇంట్లో వ్యాపార ప్రదేశాలలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది. జీవితాశయం నెరవేర్చుకుంటారు. మీ శక్తి సామర్థ్యాలు నిరూపించుకుంటారు. ఆర్థికంగా బలపడతారు ఈ సంవత్సరం ఈ రాశివారు శక్తి కంకణం ధరించండి.


**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**మేషరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. చాలా విషయాలలో ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వ్యాపారసంబంధ విషయాలు సానుకూలంగా ఉన్నాయి. విద్యా సంబంధ విషయాలలో ఏర్పడిన ఆటంకాలను అతికష్టం మీద అధిగమించగలుగుతారు. సామాజిక వాతావరణ పరిస్థితులు ఇబ్బంది కలుగజేస్తాయి. ఉన్నతమైన మీ ఆశయాలు నెరవేర్చుకోవడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. వృద్ధులు, పెద్దల ఆశీస్సులు లభిస్తాయి. నిర్మొహమాటంగా మాట్లాడే మీ ధోరణి వల్ల ఇబ్బందులు వస్తాయి. కొంతమంది దంపతుల దాంపత్య జీవితంలో విభేదాలు తలెత్తే అవకాశముంది. సంతాన సంబంధ విషయాలు బాగున్నాయి. పిల్లలను అతిగారాబం చేయడం వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. ప్రేమ వివాహాలు విఫలమవుతాయి. కీళ్ళు, కండరాలకు సంబంధించిన అనారోగ్య బాధలు ఇబ్బంది పెట్టవచ్చు. అలంకార సామాగ్రి విక్రయాలు, బ్యూటీ పార్లర్ మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ పేరు మీద కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఈ రాశిలో జన్మించిన వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది.

అవివాహితులకు వివాహ కాలం. సంతాన సాఫల్య కేంద్రాల వల్ల దొంగ స్వామీజీల వల్ల మోసపోతారు. మీరు స్వయం శక్తితో పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగం పొందుతారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి ఉన్నత స్థానాలకు ఎంపికవుతారు. సంతానలేమితో బాధపడుతున్న వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. “స్త్రీకి అందం కొన్ని సందర్భాలలో శాపం అవుతుంది.” మీరు కోరుకున్న వారిని వివాహం చేసుకోలేరు. మారని ఈ మనిషిని మార్చడానికి ప్రయత్నించి విఫలం అవుతారు. ఓర్పు, సహనం నశిస్తుంది. చట్టపరమైన విషయాల గురించి ఆలోచిస్తారు. చర్చిస్తారు. ఎంతో దగ్గరైన ఆత్మీయులతో చట్టబద్ధంగా, శాశ్వతంగా విడిపోతారు. ఆర్థిక స్థితి బాగుంటుంది. సమాజంలో అన్ని విధాల ఎదుగుదల బాగుంటుంది. అయితే మీ ఎదుగుదల చూసి ఆనందించే వారు కరువవుతారు. డబ్బు ప్రధానమైదే! కానీ, అంతకంటే ముఖ్యమైనవి ఎన్నో ఉన్నాయని తెలుసుకుంటారు. రక్తసంబంధీకులను, శత్రువులను చూసినట్టు చూస్తారు. ప్రతి రోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. విమర్శలను లెక్క చేయరు. కఠినమైన సమస్యలను ఎదురొడ్డి ధైర్యంగా పోరాడుతారు. అందరికీ మీరు సంపాదించిన డబ్బు మీద ఉన్న ప్రేమ మీ మీద లేదని తెలుసుకుంటారు. శాశ్వతంగా దూరమైన వ్యక్తుల జ్ఞాపకాలు మనోవేదనకు కారణమవుతాయి. కన్నీళ్లు తెప్పిస్తాయి. అయిన వాళ్ళ తప్పులను క్షమించి సంతానం చేసిన పొరపాట్లను మనస్సులోనే దిగమ్రింగి వారిని సరైన మార్గంలో నడిపిస్తారు. రాజకీయాలు లాభిస్తాయి. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు ఈ సంవత్సరం శక్తిడాలర్ ధరించాలి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**



# 2015-2016 లో వృషభరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 6 | రాజ - 8 | అవ - 6 |
|---|---|---|---|

**కృత్తిక 2, 3, 4, పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**వృషభరాశి -** ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం చాలా బాగుంది. కుటుంబ పురోగతి, ఆర్థిక పురోగతి బాగుంటాయి. విద్యా సంబంధ విషయాలు సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. కొన్ని స్థిరాస్తులు కొంటారు. కొన్ని స్థిరాస్తులు అమ్మి వేరే విధంగా అభివృద్ధి చేస్తారు. పరపతి కలిగిన రాజకీయ నాయకులు, స్నేహితులు అండగా ఉంటారు. బలహీనులైన అధికారులు, పనికిరాని స్నేహితులు, బంధువర్గం దూరమవుతారు. మీకు రావలసిన ధనం కొద్దికాలం ఇతరుల చేతిలో ఉంటుంది. మారు బేరాలకు సంబంధించిన లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక పురోగతికి నూతన వ్యాపారాలు చేయాలని గట్టిగా నిర్ణయించుకుంటారు. అయితే ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతారు. మీడియా వల్ల మేలు జరుగుతుంది. న్యాయ పోరాటానికి కొన్ని విషయాలలో సిద్ధ పడతారు. ఇతరుల అవినీతికి సంబంధించిన విషయాలు వెలుగులోకి తెచ్చి ఋజువు చేస్తారు. కాంట్రాక్టు, సబ్ కాంట్రాక్టులు, లీజులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన శాఖలు నెలకొల్పుతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు చదువుకున్న చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. జీవితాశయం నెరవేరుతుంది. రాజకీయ జీవితం బాగుంటుంది. ఆశించిన లాభాలు, ఫలితాలు మీకు చేతికి అందుతున్న వేళ స్వార్థపరులు మీకు సన్నిహితంగా మెలుగుతారు. చాలా జాగ్రత్త వహించండి. నరదృష్టి, బంధు, ఘోష అధికంగా ఉంటుంది. నాగసింధూరం ధరించండి. అన్నదానానికి, గో సంరక్షణకు మీ శక్తిమేర విరాళాలిస్తారు. భాగస్వాముల పనితీరుని ఒక కంట కనిపెడుతూనే ఉంటారు. వారిలో లోపం కంటపడినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఎప్పుడూ వ్యవహరించరు. పరిస్థితులు బేరీజు వేసుకుని సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుని లాభపడతారు. ఎక్కువ జీతం ఇచ్చి నమ్మకమైన సేవక జనాన్ని నియమించుకుంటారు. ఉద్యోగపరంగా మీ స్థాయి పెరుగుతుంది. మీ రాజకీయ జీవితం బాగుంటుంది.

సినిమా, టివి రంగంలోని వారికి, ట్రావెల్స్, ఆటోమోబైల్స్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అపార్ట్‌మెంట్ కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. చెప్పుడు మాటలు విని కాకుండా, వాస్తవాలు స్వయంగా తెలుసుకుని నిర్ణయం తీసుకోండి. బంగారం, వెండి, విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాయిదా పద్ధతిలో అవసరం లేకపోయినా కొన్ని వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బకాయిలు, ప్రభుత్వపరంగా రావలసిన బిల్లులు చేతికి అందుతాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు వస్తాయి. సరైన సమయానికి ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయండి. ఇతరులు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతాయి. ఇదే సమస్యగా మారుతుంది. డబ్బులు వసూలు చేసుకోలేరు. వారిపై చర్య తీసుకోలేరు. ఈ రాశిలో జన్మించిన కొందరి విషయంలో విడాకులు అనివార్యమవుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అగ్రిమెంట్స్ పూర్తవుతాయి. నూతన లైసెన్స్‌లు లభిస్తాయి. విద్యా సంబంధ, నిర్మాణ సంబంధ ఋణాలు మంజూరవుతాయి. పశువుల పెంపకం, పౌల్ట్రీ వ్యాపారులకు అనుకూలం. ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు మధ్యస్థంగా ఉంది. పాల ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. ఇంటర్నెట్ సెంటర్, వైద్య పరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉంది. రాజకీయ పైరవీలు లాభిస్తాయి. కీళ్ళ నొప్పులు ఇ.ఎన్.టి. సమస్యలు ఇబ్బంది పెడతాయి. యోగాసనాలు మెడిటేషన్ వల్ల లబ్ది పొందుతారు. తెలిసీ తెలియని వైద్యము చేయించుకోవద్దు. ప్రకృతి వైద్యాలకు దూరంగా ఉండండి. సంతానం లేని వారు సంతాన పాశుపతహోమం చేయించండి. తప్పక సంతానం కలుగుతుంది. పుస్తక పఠనం, గ్రంథరచన పట్ల శ్రద్ధ అధికమవుతుంది. పట్టుదలతో కృషి చేస్తారు. ఈ పట్టుదల వెనుక ఆంతర్యంలో ప్రతీకారం, పగ పొంచి ఉంటాయి. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని మీ పెద్దరికాన్ని కాపాడుకుంటారు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. వారి అవసరాలకు ఆదుకుంటారు. పెద్దలు, తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. అధిక శ్రమ చేస్తారు. అయితే మీరు ఊహించని పరిణామాలు ఏర్పడడం వల్ల ప్రత్యర్థుల వ్యూహం వల్ల అంతగా లాభాలు రావు. అయినప్పటికీ మరో రూపంలో ధనం వస్తుంది. ఆ లోటు పూడుస్తుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలలో అవకతవకలు చోటు చేసుకుంటాయి. మీ స్నేహితుల సహకారంతో వాటిని ఒక గాడిలో పెట్టగలుగుతారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పని చేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. పోస్ట్‌పెయిడ్ చెక్కులు వివాదాస్పదం కాకుండా జాగ్రత్తలు

పడండి. ఫైనాన్స్ స్కీమ్‌లకు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులలో స్థాయి పెరుగుతుంది. వాహనం మార్పు చేస్తారు. లేదా కొత్త వాహనాన్ని కొంటారు. కోర్టు పరమైన వ్యవహారాల గురించి విస్తృతమైన చర్చ కొనసాగిస్తారు. కోర్టు తీర్పులు రాకుండానే మధ్యవర్తి ప్రయత్నాలు ఫలిస్తాయి. శాంతి సహనం, ఓర్పు వహించి చర్చలు ఫలవంతం చేసుకుంటారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మీ భాగస్వాముల వద్ద, స్నేహితుల వద్ద మీ విశ్వాసాన్ని నిరూపించుకోవలసి రావడం ఇబ్బందిగా మారుతుంది. మీరు అందరిలోనూ ప్రత్యేకత కలిగి ఉండడం కొందరి అసూయకు కారణం అవుతుంది. మీ ద్వారా సహాయం పొంది ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు, అధికారులు, నాయకులు సమయం వచ్చినప్పుడు మీకు అండగా నిలుస్తారు. సంతాన పురోగతి విషయంలో చెప్పుకోదగిన సహాయం చేస్తారు. మీ వ్యాపారంలో ఓ స్త్రీ భాగస్వామ్యం కలిసి వస్తుంది. మిమ్మల్ని పొగిడే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి పొగడ్తల వెనుక ఆంతర్యం గ్రహించండి. మంచిగా ఉంటూ కీలక సమయంలో నమ్మక ద్రోహం చేస్తారు. మంచిగా ఉన్నట్టు నటించినా మీ అభివృద్ధి పట్ల వారికి ఎనలేని ద్వేషం ఉంటుంది. యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహిస్తారు. సభలు నిర్వహించడంలో మీ ప్రత్యేకత చాటుకుంటారు. "భీష్ముని వలే అస్త్ర సన్యాసం" చేయడానికి పరిస్థితులు అనుకూలించవు. మీ కుటుంబ, బంధువుల విషయంలో ఇతరుల మితిమీరిన జోక్యం ప్రతికూల ఫలితాలకు దారి తీస్తుంది. ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలు పునః ప్రారంభిస్తారు. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. కొత్తవారితో కలుపుగోలుగా ఉంటారు. ఎట్టి పరిస్థితులలోనూ అనవసర విషయాలలో జోక్యం చేసుకోరు. జాగ్రత్తగా వ్యవహరిస్తారు. దురాశకు పోయి మోసపోయిన మీ ఆత్మీయులను ఓదారుస్తారు. మీ చేతనైన సహాయం చేస్తారు. చిన్నపాటి ప్రయోజనాలకు కూడా ఎక్కువగా కష్టపడవలసి రావడం మానసిక అశాంతికి కారణమవుతుంది. "స్వార్థం" అనే రెండు అక్షరముల విషపు మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహమంటే వ్యాపారమని స్వార్థం తేల్చి చెబుతుంది. ఈ రకమైన అనుభవాలు మీ మనస్సును బాధిస్తాయి. స్నేహం అంటేనే భయం కలుగుతుంది.

కొన్ని ప్రయోజనాలు వదులుకుని మీ పెద్దరికాన్ని, మర్యాదను నిలుపుకుంటారు. వృత్తి, ఉద్యోగాలలో ఆటంకాలు అధిగమిస్తారు. మీకు ఇబ్బంది కలిగించే ఉత్తర్వులు మీ ప్రమేయం లేకుండానే రద్దవుతాయి. 'దైవానుగ్రహం ఉంది' అని నిరూపించే విధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. తొందరపడి అడ్వాన్సులు ఇవ్వవద్దు. డాంబికంగా వ్యవహరిస్తూ గొప్పలు చెప్పుకునే వారిని దూరంగా ఉంచండి. దైవ సంబంధమైన మొక్కుబడులు తీర్చుకుంటారు. బద్ధకం, అతినిద్ర, అలసట, నీరసం, మతిమరుపు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. పోలీసు శాఖలోని వారికి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారమవుతాయి. ముఖ్యమైన నేరస్తులను పట్టుకో గలుగుతారు. వివాహాది శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందించడం మంచిది కాదని గ్రహించండి. మీ ప్రతిస్పందన శత్రువులకు బలం చేకూరుస్తుంది. కేశ సంరక్షణ కోసం మీరు తీసుకునే జాగ్రత్తలు సఫలీకృతమవుతాయి. స్వార్థపరుల సంకుచిత వైఖరి మీకు స్పష్టంగా అర్థమవుతుంది. ముందుగా ఏ విషయాన్ని స్పష్టం చేయరు. ఎదుటి వారి వ్యూహాలు గ్రహించి ఎత్తుకు పై ఎత్తులు వేస్తారు. ప్రయోజనాలు కాపాడుకుంటారు. వంశపారంపర్య ఆస్తులు కలిసి వస్తాయి. అందులో అధికారం లేని వారికి కూడా కొంత వాటా పంచి ఇస్తారు. మీ ఔదార్యం, మీ దానధర్మాలే మిమ్మల్ని ప్రతి విషయంలో ఆదుకుంటాయి. కొంతమంది ఉన్నత స్థాయి వ్యక్తులతో బాహాబాహి పోరాటం తప్పదు. మీ స్థాయికి మించిన పనులు చేపడతారు మీ పెట్టుబడి కేవలం ధైర్యం, మొండితనం. సంవత్సర ప్రథమార్థంలో కుటుంబ సంబంధిత విషయాలు అసంతృప్తికి దారి తీస్తాయి. గతంలో చెడ్డవారికి చేసిన సహాయానికి గాను ప్రస్తుతం బాధపడవలసి వస్తుంది. కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభమవుతుంది. ఇది మీ మానసిక ఉత్సాహానికి కారణమవుతుంది. న్యాయపరమైన విషయాలలో ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. ప్రతి విషయంలో జాగ్రత్త వహించండి. వివాదాస్పద అంశాలు ఎక్కువగా చోటు చేసుకుంటాయి. ప్రింట్‌మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వల్ల ఇబ్బందులు వస్తాయి. వ్యాపార సంబంధమైన విషయాలలో నిష్కారణమైన నిందలు మోయవలసి వస్తుంది. ఎవరితో సంబంధం లేకుండా మీరు చేసే ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఫర్నిచర్, గృహ సంబంధ పరికరాలు హోమియోపతి, ఆయుర్వేద వైద్యం, హోటళ్లు, బేకరీలు సంబంధిత వృత్తులలో ఉన్న వారికి అనుకూలం. రాజకీయ సంబంధిత బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి ప్రఖ్యాతి గడిస్తారు. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులకు గ్రహస్థితి అనుకూలంగా ఉంది. మంచి మార్కులు సాధిస్తారు. నిత్యం సరస్వతీ తిలకం ధరించాలి. కొన్ని సందర్భాలలో ఇతరులతో పోల్చుకుని వారి కన్నా తక్కువ స్థాయిలో ఉన్నామని చింతిస్తారు. ఆత్మనూన్యతా భావం ఏర్పరచుకుంటారు. కుటుంబ సభ్యులతో కలిసి సుందర ప్రదేశాలు సందర్శిస్తారు. తీర్థయాత్రలు, క్లబ్బులు, యూనియన్లు మొదలైనవి జీవితంలో ఒక భాగం అవుతాయి. ప్రతిష్టాత్మక సేవా సంస్థలలో మీకు గౌరవ స్థానం లభిస్తుంది. ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకుంటారు. ఏనాడో చేసిన పొరపాటుకు ఇప్పుడు మూల్యం చెల్లించవలసి వస్తుంది. సమస్యలను వదిలి పెట్టి పారిపోవడానికి వీల్లేదు. సైంధవుడిలా అడ్డుపడి పోరాడడం మినహా మరోదారి లేదు. ప్రేమ వివాహాలు విఫలం అవుతాయి. స్త్రీలతో విరోధం, స్త్రీల సహాయ నిరాకరణ వారితో అభిప్రాయ బేధాలు ఏర్పడి కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయలేరు. మీ ఐకమత్య సిద్ధాంతం వల్ల మీరు ఒంటరి వారవుతారు. రియల్ ఎస్టేట్,

నిర్మాణ సంబంధ విషయాలు అనుకూలిస్తాయి. క్రమశిక్షణ లేక ధిక్కారంతో అనవసరపు ఖర్చులు చేసే మీ వారిని అదుపు చేయడంలో విఫలం అవుతారు. మంచి విషయాలు బోధించి కుటుంబంలో చాలా మందికి విరోధులవుతారు. ఈ రాశివారు మహాపాశుపత కంకణం ధరించాలి. ప్రతి రోజు అష్టమూలికాతైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. ప్రత్యామ్నాయం లేక చాలా మందికి మీరే దిక్కవుతారు. పని చేసే సామర్థ్యం, నేర్పరితనం ఇవే మిమ్మల్ని నిలబడతాయి పాత విషయాలు, పాత తగవులు, తిరిగి తెరపైకి వస్తాయి. మీకు లేని ఉద్దేశాలు ఆపాదించబడతాయి. మీ వారి ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. మొత్తం మీద ఈ సంవత్సర ప్రథమార్థం కంటే ద్వితీయార్థం బాగుంది. వచ్చిన అవకాశాలు వినియోగించుకోండి. నరదృష్టి అధికంగా ఉంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**వృషభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. వివాదాస్పద విషయాలకు దూరంగా ఉండండి. ఆర్థిక పురోగతి బాగుంటుంది. విద్యా సంబంధ విషయాలలో ఘన విజయం సాధిస్తారు. తృతీయ స్థానంలో ఉన్న గురు గ్రహం కారణంగా సహోదర, సహోదరీ వర్గం, సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారు ఉండగా నిలుస్తారు. ఆరోగ్యపరమైన సమస్యలు తీరిపోతాయి. అయితే కీళ్ళ నొప్పులు బాధించే అవకాశం ఉంది. ప్రతిష్ఠాత్మకమైన విద్య అభ్యసించడానికి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో సీటు లభించడం మొదలైనవి సఫలీకృతం అవుతాయి. అన్యభాషలు నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. గతంలో నేర్చుకున్న అన్యభాషలు, సంస్కృతం, మాతృభాష, మీకు కీలక సమయంలో ఉపయోగపడతాయి. అభిమానించిన ఆత్మీయవర్గం నిష్కారణంగా దూరం అవుతుంది. వాళ్ళ ఆంతర్యాన్ని మీరు గ్రహించలేరు. కొంతమంది విషయంలో ఆత్మీయులతో చట్టపరంగా విడిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వివాహాది శుభకార్యాలలో కుటుంబానికి అండదండగా నిలుస్తారు. స్వయం కృషితో దివారాత్రులు శ్రమించి పోటీ పరీక్షలలో పాసవుతారు. మంచి ఉద్యోగం సంపాదిస్తారు. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. రాజకీయ జీవితంలో కీర్తి ప్రతిష్ఠలు వస్తాయి ప్రేమ వివాహాలు వివాదాస్పదం అవుతాయి. విఫలం అవుతాయి. ఒక వ్యక్తి కోసం అయిన వాళ్ళందరినీ దూరం చేసుకోవడం చెప్పదగిన సూచన కాదు. మీ మనసుని అదుపులో పెట్టుకుని వాస్తవ విషయాన్ని గ్రహించండి. కార్యాలయంలో మీ పనితీరు ప్రశంసించబడుతుంది. మీ శక్తి సామర్థ్యాల వల్ల వచ్చిన ఖ్యాతి వలన కొంతమంది మీతో అసూయగా ప్రవర్తిస్తారు. కొంతమంది పైకి మంచిగా మాట్లాడినా వారి ప్రయోజనాల కోసం వాళ్ళ మనసులో విషం పెట్టుకుని మాట్లాడుతున్నారని గ్రహించండి. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వారు మెరిట్ మార్కులు సాధిస్తారు. కుటుంబాన్ని ఐకమత్యంగా నడిపించడానికి, పెద్దవాళ్ళను నొప్పించకుండా ఉండడానికి మీ శాయశక్తుల కృషి చేస్తారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. ఇప్పటికే స్వగృహం ఉన్నవారు ఇతరత్రా స్థిరాస్తులు కొంటారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆధ్వర్యంలో నడిచే బ్యూటీపార్లర్లు, పాఠశాలలు బాగా నడుస్తాయి. గతించిపోయి వ్యక్తుల జ్ఞాపకాలు తీవ్రంగా బాధిస్తాయి. ఏది ఏమైనా భగవదేచ్ఛకు కట్టుబడి ఉండాల్సిందేనని మరోసారి గుర్తు తెచ్చుకుంటారు. 2014 నవంబరులో శని సప్తమ రాశిలోకి వస్తాడు. అప్పటి నుండి కాలం మరింత అనుకూలంగా ఉంటుంది. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**


## అష్టమూలికా తైలం

లక్ష్మీతామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీమారేడు మొదలగు సుగంధ వృక్షముల గింజల నుండి తైలము తీసి, దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయుటద్వారా ఈ అష్టమూలికా తైలము తయారు చేస్తారు. ఈ తైలముతో దీపారాధన చేసి అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురు గాక.

**అష్టమూలికా తైలముతో- దీపారాధన! భగవంతుని అనుగ్రహమునకు-చక్కని సాధన!!**



# 2015-2016 లో మిథునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 2 | అవ - 2 |

**మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్చా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**మిథునరాశి -** ఈ రాశివారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది. స్థిరచరాస్తులు వృద్ధి చేస్తారు. పట్టుదలతో కృషి చేసి సానుకూల ఫలితాలు సాధిస్తారు. సమాజంలో మీరంటే ఏమిటో నిరూపించుకుంటారు. గతంలో మిమ్మల్ని కించపరిచిన వారే గౌరవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రహస్యంగా స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్న పోటీని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. అసూయాగ్రస్తులైన శత్రు వర్గంతో ఇబ్బందులు ఏర్పడినా వాటిని అధిగమించగలుగుతారు. శతృవర్గమంటే చిన్న శతృవర్గంకాదు. ఉన్నత స్థానంలో ఉన్న అధికారుల అండదండలు కలిగన వారితో పోరాటం చేయవలసి వస్తుంది. మీ మిత్రవర్గం, మీకు సన్నిహితంగా చెప్పుకునే వారు మీరు పోరాటంలో ఓడిపోవాలని కోరుకుంటారు. శల్య సారధ్యం చేస్తారు. దైవానుగ్రహం వల్ల మీరే విజయం సాధించగలుగుతారు. మీ ఉనికికి, మీ స్థానానికి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. ద్వితీయ స్థానంలో సంచరించే గురువు, పంచమ, షష్ఠమ స్థానాలలో సంచరించే శని, చతుర్థ స్థానంలో ఉన్న రాహువు, భాగ్య స్థానంలో ఉన్న కేతువు, రవిచంద్ర గ్రహణాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి.

భాగస్వామ్య వ్యాపారాలు లాభాల బాటలో నడుస్తాయి. భాగస్వాముల నిరాశ వైఖరి మీకు విసుగు కలిగిస్తుంది. వారిని మార్చే ప్రయత్నంలో మీరు విజయం సాధిస్తారు. వారిని కార్యోన్ముఖులను చేయగలుగుతారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. వచ్చిన అవకాశాలను సక్రమముగా సద్వినియోగం చేసుకుంటారు. కుటుంబ పరువు ప్రతిష్ఠలు పెంచగలుగుతారు. దీర్ఘకాలికంగా మీపై ఉన్న బాధ్యతలు తీర్చుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాలు కలిసి వస్తాయి. ప్రభుత్వ పరంగా, ప్రైవేటు సంస్థల పరంగా రావలసిన పెద్ద మొత్తంలోని ధనం మీ చేతికి అందుతుంది. వ్యాపారంలో రొటేషన్‌కు ఇబ్బంది ఉండదు. నౌక, విమాన ప్రయాణాలు చేస్తారు. విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. "నేను ఎవ్వరికీ తక్కువకాను నా స్థాయి నాకు ఉంది" అని నిరూపించుకోవడానికి చాలా శ్రమిస్తారు. సంతానానికి ఇవ్వడం కోసం నూతన గృహం కొనుగోలు చేస్తారు. మీ సొంత ఆలోచనలు అమలు చేసే ముందు పూర్వాపరాలు సన్నిహితులతో, మిత్రులతో చర్చించడం మరువవద్దు. కలిసి వచ్చే కాలాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోండి. ఓర్పు, సంయమనం చాలా ముఖ్యమని గ్రహించండి. వ్యాపారంలో చిన్నచిన్న మార్పులు చేస్తారు. మధ్యవర్తి సంతకాలు చేయవద్దు. ఏ పనికీ హామీ ఉండవద్దు. విద్యారంగంలో నూతన విధానాలు, వినూత్న కోణాలు లాభిస్తాయి. చదివిన చదువుకు సంబంధం లేని ఉద్యోగం కొంతకాలం చేయవలసి వస్తుంది. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. రాజకీయ జీవితం బాగుంటుంది. మీ కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మీ పరపతిని, పలుకుబడిని దుర్వ్యసనాలకు, స్వప్రయోజనాలకు వాడుకుంటారు. మీ అధికారాన్ని ఉపయోగించుకుని వారు పెత్తనం చేస్తారు. తనఖాలో ఉంచిన పత్రాలు విడిపిస్తారు. రాజకీయ సమాలోచనలు, ఆంతరంగిక సమాలోచనలు ఎక్కువవుతాయి. ఆర్థిక, వ్యవహారసంబంధమైన, ఆరోగ్య సంబంధమైన సమస్యలు అధిగమిస్తారు. ఒకనాటి మిత్రులు ఆగర్భశత్రువులవుతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా, వ్యాపారపరంగా ఒడిదుడుకులు ఏర్పడినా వాటిని ఏదో విధంగా అధిగమిస్తారు. సన్నిహితుల ఆంతర్యం తెలుసుకుని జాగ్రత్తపడడానికి ప్రయత్నించండి. అందరూ బలహీనులను భావించవద్దు. సమయం కోసం వేచి ఉన్నారని గ్రహించండి. సంతానం పట్ల కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితి వస్తుంది. ఉద్యోగంలో స్థానం చలనం తప్పదనుకుంటారు. చివరి క్షణంలో ఆ స్థాన చలనం ఆగిపోతుంది. మీ ద్వారా సహాయ సహకారాలు పొంది, మీ పలుకుబడితో ఉన్నత స్థానాలలో ఉన్న అధికారులు, రాజకీయ నాయకులు మీ పట్ల సానుకూలంగా ప్రవర్తిస్తారు. పరోక్షంగా వారిని కూడా భాగస్వాములను చేసి నూతన వ్యాపారం ప్రారంభిస్తారు. ప్రారంభించిన వ్యాపారం చాలా బాగుంటుంది. అధికంగా లాభాలు వస్తాయి. మీ కత్తికి రెండు వైపులా పదును ఉన్నట్టు తోస్తుంది.

న్యాయబద్ధంగా మీకు రావలసిన ఉద్యోగం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించవలసి వస్తుంది. సంస్కార హీనులు, వ్యసనాలకు బానిసలైన చిన్ననాటి మిత్రులను దూరంగా ఉంచుతారు. వారి ప్రవర్తన కారణంగా మీ చేతిలో ఉన్న సహాయం కూడా చేయరు. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. అధికార స్థానంలో ఉన్న స్త్రీల వల్ల మరింత మేలు జరుగుతుంది. న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన మీ కోరికలను వారు ఆమోదిస్తారు. అంతేకాక ప్రతి విషయంలోనూ స్త్రీల సహాయ సహకారం మీకు లభిస్తుంది. గృహప్రవేశాలు, శుభకార్యాలు సంతోష పరుస్తాయి. అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బాల్యంలో సరదాగా నేర్చుకున్న పనులు, విజ్ఞాన సంబంధిత విషయాలు ఇప్పుడు మీకు ఉపయోగపడతాయి. ముఖ్యమైన

విషయాల గురించి వయోవృద్ధులతో చర్చిస్తారు. చట్టపరమైన వివాదాలు, కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. సంతానం క్రమశిక్షణాయుతంగా నడుచుకోవడం మీకు సంతోషం కలిగిస్తుంది. దూరప్రాంత విద్య, ఉద్యోగం, వంటి ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు పెంచుకోవడానికి అనుకూల సంవత్సరమిది. యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. తోటి వారికి న్యాయం జరగాలని మీరు జరిపే పోరాటం ఫలిస్తుంది. సాంకేతిక కారణాల వలన పొరపాటు సమాచారాన్ని విని అదే నిజమని నమ్ముతారు. ఇందువల్ల ప్రయోజనాలకు నష్టం ఏర్పడకపోయినా, అపార్థాలు చోటు చేసుకుంటాయి. ఇతరులు చెప్పేది ఓర్పుగా వింటారు. అందరినీ కలుపుకుపోయే ధోరణికి నాంది పలుకుతారు. విజయానికి ఐకమత్యమే పునాది అని బలంగా నమ్మడమే ఇందుకు కారణం. ఉద్యోగంలో మీకు మేలు చేకూర్చే కొన్ని మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. శుభకార్య ప్రయత్నాలు సానుకూలపడతాయి. ఇ-మెయిల్స్ లేదా ఫోన్ సంభాషణల ద్వారా మీకు ఉపయోగపడే సమాచారం అందుకుంటారు. స్వయం నిర్ణయాలకు ప్రాధాన్యం ఇస్తారు. నిదానమే ప్రధానమన్న సూక్తిని పాటించడం మంచిది. ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్త వారికి చోటు కల్పించండి. వ్యాపారంలో లాభాలు కొంతకాలం రొటేషన్ల రూపంలో ఉంటాయి. మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికమవుతారు. జాగ్రత్త వహించండి. దుబారా ఖర్చులు, అదాయాన్ని మించిన ఖర్చులు ఇబ్బంది పెడతాయి. ఆడంబరాలకు ఇంత వ్యయం చేయాలా? అనే భావన కలుగుతుంది. ఆధ్యాత్మిక వ్యవహారాల వైపు దృష్టి మళ్లించడం మంచిది. అప్పు ఇవ్వడం, అప్పుతీసుకోవడం రెండూ కలిసి రావు. "ఇసుక నుండి తైలం తీయవచ్చు.. కానీ! ఇష్టంలేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం సాధ్యం కాని పని" అని గ్రహిస్తారు. కొందరి విషయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. 'సైట్' పెరిగే అవకాశం ఉంది. మనోనిగ్రహంతో కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెడతారు. వివాదాలకు, తగవులకు దూరంగా ఉండాలని మీరు భావించినా... కాలం అందుకు సహకరించదు. మీమీద వచ్చిన ఆరోపణలు సమర్థవంతంగా త్రిప్పికొట్టగలుగుతారు. మీ సామర్థ్యాన్ని మరోసారి ఋజువు చేసుకుంటారు. మీమీద ఆధారపడిన అనేక మందికి న్యాయం చేస్తారు. ఆదుకుంటారు. శనిగ్రహ ప్రభావం అనుకూలంగా ఉండడం వలన ప్రతి పనిలోనూ సానుకూల ఫలితాలే ఉంటాయి. మీ భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో చిక్కులు వస్తాయి. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి సమస్యలు పరిష్కరించగలుగుతారు. క్రమశిక్షణలేని మీ స్నేహితుల వలన మీకు ఇబ్బందులు వస్తాయి. ఎక్కడ చెప్పవలసిన మాటలు అక్కడ చెప్పిలౌక్యంగా విధులు నిర్వర్తించుకోవడమే సమాజ ప్రవృత్తిగా భావిస్తారు. ఆ విధంగా ప్రవర్తించకపోతే "పాము పడగనీడలోనైనా సురక్షితంగా ఉండవచ్చునేమో కానీ ఈ మోసపూరిత సమాజంలో బ్రతకలేమని" గ్రహిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే లొంగి ఉండడం మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా పని చేయడం మీకు చేతకాదని తేల్చి చెప్పేస్తారు. ఆత్మగౌరవం లేని వ్యక్తుల సహాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు. కృషిని నమ్ముకుంటారు. భగవంతుడిని కూడా కోరికలు అడిగే పద్ధతికి స్వస్తి చెబుతారు. మీ కృషి వ్యర్థం కాదని చాలా సందర్భాలలో ఋజువవుతుంది. కీలకమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి కీర్తిప్రతిష్టలు గడిస్తారు. మీ ప్రాధాన్యత ఎంతమాత్రం తగ్గదు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితులలో చాలా మందికి మీరే దిక్కవుతారు. పని చేసే సామర్థ్యం, నేర్పరితనం, నీతి నిజాయితీలే మిమ్మల్ని నిలబెడతాయి. అయినవారి విషయంలో అతి జోక్యం చేసుకుని సమస్యలు నివారిస్తారు. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యమవుతాయి. కొన్ని అవకాశాలు చేతిలో ఉండి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థికపరమైన ఇబ్బందులు ఇన్‌కంటాక్స్ సమస్యలు తొలగిపోతాయి. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. సంతానానికి సంబంధించిన విద్యా విషయాలు ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. విలాసవంతమైన జీవితానికి ఎంతదూరంగా ఉంటే అంత మంచిది. మీ పరిధిలో లేని పనులు చేసి పెట్టమని వత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్యగా మారుతుంది. చేసిన పొరపాటు తిరిగి చేయరాదని నిర్ణయించుకుంటారు. చెప్పుడు మాటలు నమ్మరు. నిష్కారణంగా తగవులు పెట్టుకుని నోరు జారి పరువు తీసుకుని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణమవుతుంది. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నట్టు అందరికీ అర్థమవుతుంది. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ఊహలకు, వాస్తవానికి ఉన్న తేడా చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్లు మీ మాట వినడం బంధువుల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇది అసూయకు కూడా కారణమవుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేసేటప్పుడు అన్ని విషయాలలో జాగ్రత్త వహించండి. ఉన్నత స్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. కళాసాంస్కృతిక వ్యవహారాలలో, క్రీడలలో ప్రాంతీయ కుళ్ళు రాజకీయాలు మీకు కోపం, నిరాశ కలిగిస్తాయి. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు హరించుకు పోతున్నాయన్న భావన మీకు కలుగుతుంది.

కొందరి మధ్య విభేదాలు పరిష్కరించడం వల్ల వారూవారు ఏకమై మీకు సమస్యలు సృష్టిస్తారు. నమ్మక ద్రోహం సామాజిక జీవితంలో ఒక భాగమని గ్రహించి మిన్నకుంటారు. ఉపయుక్తమైన పత్రాలు, డాక్యుమెంట్స్ ముఖ్యంగా చేజిక్కించుకుంటారు. పత్రికల వల్ల, ఎలక్ట్రానిక్ మీడియా వల్ల లాభపడతారు. సాహస నిర్ణయాలు అనుకూలిస్తాయి. మీరు సాధించిన విజయాల వెనుక మీ జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉంటాయి. పాత స్నేహితులు తిరిగి సన్నిహితమవుతారు. వ్యాపారంలో మీరు మంచి మార్పులు చేస్తారు. రియల్


ఎస్టేట్ సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. ఇంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. మీ పని మీరు నిరాటంకంగా చేసుకుపోవడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. వంశపారంపర్యంగా సంక్రమించవలసిన ఆస్తుల విషయంలో పెద్దవారు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో లోపాలు బయటపడతాయి. మీ సహకారం వల్ల ఒక వివాహం జరుగుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో పెద్దమొత్తంలో ధనం చేతికి అందుతుంది. ఆ ధనాన్ని మీరు అనుకున్న వ్యాపారంలో రహస్యంగా పెట్టుబడి పెడతారు. చిన్నపిల్లలు, వృద్ధులు, స్త్రీలు, అనాథలు వారికి సంబంధించిన సేవా సంస్థలకు చెప్పుకోదగిన సహాయం చేస్తారు. సౌకర్యం కోసం కార్యాలయం మారుస్తారు. మీకు దొంగ లెక్కలు చెప్పే వారు అధికమవుతారు. కనుక ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా, స్వయంగా పరిశీలించుకోవడం మంచిది. వ్యాపారం నిమిత్తం స్థలం కొనుగోలు చేస్తారు. ప్రాధాన్యం లేని ఉద్యోగం చేస్తున్న వారికి ప్రాధాన్యం ఉన్న చోటికి బదిలీ సంభవం. మీ కుటుంబ సభ్యులకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. కొన్ని మంచి ఆలోచనలు ఆలోచనలుగా ఉంటాయి. అవి అమలుకు నోచుకోవు. సంవత్సర ద్వితీయార్థంలో పట్టుదలతో వాటిని కార్యరూపంలో పెడతారు.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**మిథునరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. ఉన్నత విద్యలకు ఎంపికవుతారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. స్వయం కృషితో శ్రమించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. ప్రేమ సంబంధ వ్యవహారాలన్నీ మోసమని గ్రహిస్తారు. క్రీడా సాంస్కృతిక రంగాలలో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఉద్యోగంలో బాధ్యతలు, అధికార దర్పం పెరుగుతాయి. రాజకీయ జీవితం బాగుంటుంది. మీ సృజనాత్మక శక్తికి ప్రతిష్ఠాత్మక అవార్డులు లభిస్తాయి. అనువంశికంగా రావలసిన ఆస్తిలో, పెద్దలు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో కొన్ని లోపాలు బయటపడతాయి. ఈ లోపాల కారణంగా మీరు కానీ, మీ జీవిత భాగస్వామి కానీ నష్టపోయే అవకాశం ఉంది. ఆత్మీయవర్గంతో విడిపోవడం కన్నా కలిసి ఉండడం మంచిదని గ్రహిస్తారు. రాక్షస మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కొంతకాలం సహజీవనం చేయవలసి రావచ్చు. ఆధ్యాత్మిక కేంద్రాలను, మనోహర ప్రదేశాలను సందర్శిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి అధికంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. కుటుంబానికి బరువు కారాదని కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆపద సమయంలో మిమ్మల్ని ఆదుకున్న వారి ఋణం తీర్చుకుంటారు. విడిపోవాలనుకున్న వారితో శాశ్వతంగా విడిపోతారు. చేయవలసిన మేలు, మంచి చేసి మీ నోటి దురుసుతనంతో స్నేహితుల అభిమానాన్ని, రావలసిన ప్రయోజనాలను పోగొట్టుకుంటారు. ఓర్పు, సంయమనం ఎంతగానో మేలు చేస్తాయని గ్రహించండి. అందరూ ద్వేషించే ఒక వ్యక్తిని కాపాడడానికి మీ పలుకుబడి ఉపయోగిస్తారు. ఉద్యోగ అవకాశాలకు సాంకేతిక సమస్యలు ఎదురవుతాయి. వాటిని మీరు అధిగమించగలుగుతారు. ఆదాయ, వ్యయాలకు సంబంధించిన పుస్తకాలు భద్రపరచండి. సంతాన పురోగతి అన్ని విధాలుగా బాగుంటుంది. శుభకార్యాలు ముడిపడతాయి. బ్యూటీ పార్లర్ల నిర్వహణ వల్ల లాభాలు బాగుంటాయి. కుతంత్రాలు మనసులో పెట్టుకుని ఆత్మీయంగా నటిస్తున్న వారి పట్ల మెలకువగా వ్యవహరించండి. వారి అభిమానం మీ పదవి మీద, డబ్బు మీద కానీ మీమీద కాదని గ్రహించండి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ప్రతిష్ఠాత్మక ఉద్యోగం లభిస్తుంది. అపోహలు,ఊహలతో కొంతకాలం వృధాగా గడిచిపోతుంది. ముఖ్యమైన విషయంలో గోప్యంగా ఉంచక, బహిరంగం చేసినందుకు తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది. కీలక స్థానాలలో ఉన్న అధికారులు మీ శ్రమను, సామర్థ్యాన్ని గుర్తిస్తారు. అందువలన దీర్ఘకాలిక ప్రయోజనాలు ఏర్పడతాయి. నిజంగా మిమ్మల్ని అభిమానించే వ్యక్తులను మీరు గుర్తించక పోవడం జరుగుతుంది. యాంకరింగ్ రంగంలో ఉన్న వారికి కాలం అనుకూలంగా ఉంది. చెప్పుడు మాటలు విని పొరపాటు నిర్ణయాలు తీసుకుని కొన్ని విషయాలలో నష్టపోతారు. లీజులు, అగ్రిమెంట్స్, లైసెన్స్‌లు లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో జీవితం మరో కొత్త పంథాలో నడుస్తుంది. కొత్త వ్యక్తులు జీవితంలో ప్రవేశిస్తారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. లక్ష్మీతామర వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహ దోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**



# 2015-2016 లో కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 5 | రాజ - 5 | అవ - 2 |
|---|---|---|---|

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**కర్కాటకరాశి -** కర్కాటకరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. విద్యా, ఆర్థిక సంబంధిత విషయాలలో పురోగతి బాగుంటుంది. మీ జీవితాశయం సాధించుకోవడానికి విశేషంగా కృషి చేస్తారు. స్నేహితులు, సన్నిహితులు ప్రతి విషయంలో అండదండగా ఉంటారు. రాజకీయ జీవితంలో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మొత్తం మీద సజావుగానే సాగుతుంది. మంచి వాళ్ళను ఆదర్శంగా తీసుకుని మీ జీవన గమనంలో కొన్ని మార్పులు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. వారు మెరిట్ మార్కులు సాధిస్తారు. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. కొన్ని మంచి కార్యాలకు సంబంధించి ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాల పరంగా అభివృద్ధి బాగుంటుంది. ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, పై అధికారుల మెప్పు పొందుతారు. యూనియన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాద రహిత వ్యక్తిగా మీకు పేరు వస్తుంది. ఇతరుల విమర్శలు పట్టించుకోరు. ప్రతిస్పందించరు. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చేసుకోవడానికి విశేషంగా కృషి చేస్తారు. సన్నిహితుల పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. వ్యాపారం సక్రమంగా సాగడానికి అవసరమైన బలం, బలగం, రాజకీయ పలుకుబడి ఉపయోగపడతాయి. విలువైన స్థిరాస్తులలో కొంత భాగాన్ని అమ్ముదామని ప్రయత్నించినా కొన్ని కారణాల వలన కొంత కాలం వాయిదా వేస్తారు. న్యాయస్థానాలలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. అందువలన ఎంతో ఊరట కలుగుతుంది. కుటుంబంలో మరొకరి సంపాదన పెరుగుతుంది. కుటుంబానికి సంతానం ఆర్థికంగా అండదండగా ఉంటుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలు, సేవా సంస్థలు, అనాధాశ్రమాలు సానుకూలంగా ఉంటాయి. మంచి పేరు వస్తుంది. అసూయాగ్రస్తులైన కొంతమంది వల్ల కృత్రిమంగా ఇబ్బందులేర్పడతాయి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త పడతారు. ఐకమత్యంతో సమిష్టిగా కృషి చేస్తే ఏకార్యాన్ని అయినా సఫలీకృతం చేయవచ్చునని భావిస్తారు. అందరినీ కలుపుకుని ఒక ముఖ్యమైన కార్యంలో లాభం పొందుతారు. సమిష్టిగా లాభాలు పంచుకుంటారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అధిక శ్రమ, వత్తిడి కలిగి ఉంటారు. ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానాలు చెబుతారు. మీ ప్రమేయం లేకుండానే మిమ్మల్ని అందరూ స్వంత వ్యక్తిగా భావిస్తారు. విదేశాలలోని మీ వారికి గ్రీన్‌కార్డ్ లభించిందన్న శుభవార్త అందుకుంటారు. క్రయ విక్రయాలలో మెలకువలు పాటించండి. కళ్లు అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి. నూతన కార్యక్రమాలు తిరిగి ప్రారంభించడానికి కావలసిన వనరులు సమకూర్చుకుంటారు. వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. వ్యాపారాలు, మీ ప్రణాళికలు అవసరాలు సామాజిక అంశాలు అనుకూల దిశలోనే ఉంటాయి. పెరుగుతున్న ధరలు, అవసరాలు, సామాజిక అంశాలు ఆలోచింప చేస్తాయి. కఠినమైన బాధ్యతలు కూడా విజయవంతంగా నిర్వహిస్తారు. ప్రజా సంబంధాలు అధికంగా కలిగి ఉంటారు. సామాజిక చర్చలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సహోదర, సహోదరీ వర్గం నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇతర భాషలలో కూడా ప్రావీణ్యం సాధించగలిగితే మరిన్ని మంచి ఫలితాలు అందుకోగలమని భావిస్తారు. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలే మేలు చేస్తాయి. వృత్తిపరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతం అవుతుంది. విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. ఉపయుక్తంలేని కొన్ని అంశాలపై చర్చలు జరుపవలసిన అవసరం ఏర్పడుతుంది. కుటుంబ ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది. మీరే కీలక పాత్ర పోషిస్తారు. కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. జీవిత భాగస్వామితో చర్చలు జరిపేటప్పుడు సంయమనం పాటించడం ఎంతైనా మంచిది. మీరు ఏది సాధించాలన్నా కుటుంబంలో ఐకమత్యం అవసరమని గ్రహించండి. అధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించుకుని లబ్ది పొందుతారు. విలువైన కాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. నిరుద్యోగులైన విద్యావంతులు మంచి ఉద్యోగం సాధిస్తారు.

ప్రధానంగా స్నేహబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యం ఇస్తారు. అదే విధంగా సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు. క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన లాభపడతారు. చాలా మందికి మీరు ఆదర్శంగా నిలుస్తారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. కొద్దిపాటి పెట్టుబడితో వ్యాపారంలో ఎక్కువ లాభాలు సాధిస్తారు. పొదుపు పథకాలను ప్రారంభిస్తారు. ధనాన్ని ఆచితూచి ఖర్చుపెడతారు. నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం చేస్తారు. భాగస్వామ్య వ్యాపారంలో తొందరపాటు నిర్ణయాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించండి. ఎంతటి వారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తి చేయగలుగుతారు. లేట్‌నైట్ పార్టీలలో అపశృతులు చోటు చేసుకుంటాయి. మీ వంతు జాగ్రత్తలు మీరు తీసుకోండి. కాలక్షేపం కోసం క్లబ్బుకు వెళ్లడం మంచిది కాదు. పరువు పోయే అవకాశం ఉంది. అభివృద్ధి దిశలోనే ఆలోచనలు సాగుతాయి. ఆత్మాభిమానానికి ప్రాముఖ్యం ఇస్తారు. అనుకోని అతిథులను కలుస్తారు. స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. అతీంద్రియ శక్తులు, మానవాతీత శక్తుల గురించి ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. మిత్రుల అభిప్రాయంతో మీరు విభేదిస్తారు. దైవం పట్ల నిజమైన నమ్మకం కలిగిన వారిని

ఇటువంటి వాటికి భయపడనవసరం లేదని వాదిస్తారు. వివాదాలు, తగవులు చిలికి చిలికి గాలివాన కాకుండా జాగ్రత్త వహించండి. మొండి ధైర్యంతో మీ పని మీరు చేసుకుపోతారు. అయినవారు వద్దని వారించినా భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటారు. శాస్త్ర సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో మీకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందడానికి అవిశ్రాంతంగా శ్రమిస్తారు. నిత్యావసర వస్తువుల ధరలు విసుగు పుట్టిస్తాయి. స్త్రీల సహాయసహకారాలు లభిస్తాయి. శత్రువర్గం హెచ్చరికలు ఏమాత్రం లెక్కచేయరు. ఆర్థిక సంబంధమైన అదనపు ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి. రాజకీయ, సాహిత్య, కళా, సాంస్కృతిక రంగాల వారికి కాలం అనుకూలంగా ఉంది. దీర్ఘకాలిక సమస్యలు ఒక కొలిక్కి వస్తాయి. మీరు చేసిన పోరాటం వల్ల కొంతమంది వృద్ధులకు, వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. కుటుంబ వ్యవహారాలకు అధికంగా ప్రాముఖ్యతనిస్తారు. రొటీన్‌గా సాగుతున్న జీవితంలో కొత్తదనాన్ని కోరుకుంటారు. మీడియాతో పరిచయాలు బాగా సన్నిహితం అవుతాయి. సన్నిహితులు, స్నేహితులు, సేవకాబృందం బాగోగులు పరిశీలించి వారికి మీ వంతు సహాయ సహకారాలు అందిస్తారు. మీ వైఖరిలో మంచి మార్పులను గ్రహస్థితి సూచిస్తోంది. మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి, ఊరట చెందడానికి వినోద కార్యక్రమాల వైపు దృష్టి సారిస్తారు చెల్లించవలసిన చెల్లింపులను సకాలంలో చెల్లిస్తారు. మొండి బాకీలు రాబట్టుకోవడానికి కొత్త మార్గాలు అవలంబిస్తారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దు. బంధువులతో శుభకార్య విషయమై చర్చ సాగిస్తారు. పునర్వివాహ ప్రయత్నాలు సఫలం అవుతాయి. మీ పరిచయస్తులలో ఉన్నత స్థానం సాధించిన వారిని చూసి ఆశ్చర్యపోతారు. మీకు అటువంటి మంచి రోజు వస్తుందని మిమ్మల్ని మీరే ఓదార్చుకుంటారు. నీతి, నిజాయితీ, శక్తి సామర్థ్యాలు, క్రమశిక్షణ, దైవభక్తి అన్నీ వ్యర్థమేనని కులమతాలు, కుళ్ళు రాజకీయాలు అన్నింటినీ శాసిస్తున్నాయన్న భావన వాస్తవ పరిస్థితులు– నిర్వేదానికి, నిరాశకు దారి తీస్తాయి. శ్రమించిన వాడికీ, దొంగకు– ఒకే విధమైన స్థానము, సన్మానము లభించడం మీరు సహించరు. ప్రయోజనాలు, కీర్తి పరిత్యాగం చేస్తారు. అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలని భావిస్తారు. కొన్ని సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం మీ వల్ల కాదని గ్రహిస్తారు. అనుకూలమైన కుజ గ్రహ ప్రభావం వల్ల కాంట్రాక్టులు, భూమి సంబంధిత విషయ వ్యవహారాలు లాభిస్తాయి. సంతాన పురోగతి సంతోషం కలిగిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతుంది. క్రీడారంగంలో మంచి ఖ్యాతి లభిస్తుంది. ఆర్థికంగా అదనపు భారం, ఆకస్మిక భారం తప్పక పోవచ్చు. ఋణాలు చేస్తారు. అయితే ఆ ఋణాలు సద్వినియోగం అవుతాయి. ఆత్మీయ వర్గంతో ఘర్షణలు పడకూడదని ఓర్పు వహిస్తారు. అయినా మీ సహనానికి తూట్లు పడతాయి. ఘర్షణలు అనివార్యం అవుతాయి. ప్రేమ, వివాహాది విషయాల్లో సంయమనం పాటించండి. మేలు జరుగుతుంది. ముందుగా ఏ విషయంలోనూ మీ అభిప్రాయాలు తెలియజేయవద్దు. ఎదుటి వాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ ప్రతిష్ఠ కాపాడుకుంటారు. రాజకీయంగా మీ వల్ల నష్ట పోయిన వ్యక్తులు మీకు అనవసర సమస్యలు సృష్టిస్తారు. లాభం పొందిన వాళ్ళు అండగా నిలబడతారు. వినోదం చూస్తారు. మీకు మీరుగా గ్రహించుకొని నిలబడతారు. వ్యాపారంలో లాభాలు సంతృప్తి కరంగానే ఉంటాయి. భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో ఇబ్బందులు వస్తాయి. ఉద్యోగంలో స్థాన చలనము తప్పకపోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకో గలుగుతారు. కుటుంబంలో, బంధువుల్లో ఏకాభిప్రాయం సాధించి కొన్ని సమస్యలు పరిష్కరిస్తారు. శుభకార్యాలు చేస్తారు. క్రమశిక్షణ లేని అత్యంత సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి. ఇసుకలో నుండి తైలం తీయవచ్చు. ఇష్టం లేని వ్యక్తుల మనసు నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్ల కాని పని అని గ్రహిస్తారు. కఠిన నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. రక్త సంబంధీకులతో వైరుధ్యం పెరిగి తెగదెంపులు జేసుకునే పరిస్థితి సంభవం. మనోనిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు. ఇతరులకు ఉన్న పట్టుదల నాకు లేదా? అనే వ్యధ కలుగుతుంది. మీ పనితీరు మీద మీకే సందేహం కలుగుతుంది. ఈ నేపథ్యంలో మీరు సాధించిన విజయాలు మర్చిపోతారు. మీ 'స్టార్టింగ్ పాయింట్ ' మర్చిపోతారు. మీరు ఎంతో సాధించారని పొరుగువారు మీకు చెబితేనే కానీ తెలియదు. దూరప్రాంతంలోని మీ శ్రేయోభిలాషుల నుండి శుభ సమాచారం తెలియవస్తుంది. దెబ్బతిన్న సంబంధబాంధవ్యాలను మెరుగుపరచుకునే ప్రయత్నాలు చేస్తారు. మెడిటేషన్, వ్యాయామానికి ప్రాధాన్యం ఇస్తారు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. వ్యాపారపరంగా స్వల్పమైన మార్పులు చేయగలిగితే అధిక లాభాలు సాధించవచ్చని శ్రేయోభిలాషులు మీకు సలహా ఇస్తారు. ఆ సలహాలు తు.చ. తప్పకుండా పాటిస్తారు. సానుకూల ఫలితాలు సాధిస్తారు. మీకు ఇష్టంలేని వ్యక్తులతో చర్చలు జరుపవలసి వస్తుంది. మానసిక సంఘర్షణకు లోనవుతారు. చర్చల వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. 'మీరు శత్రువులకు సైతం అపకారం చేయరు'. అనే పేరు వస్తుంది. మీ శత్రువర్గాన్ని దుర్మార్గులుగా సమాజానికి చూపించడంలో మీరు విజయం సాధిస్తారు. మీ పేరు, ప్రసక్తి ఎక్కడా వినపడకుండా ఈ పని చేయగలుగుతారు. ఎంతో కొంత పోరాడి, శ్రమించి సాధించామన్న తృప్తి కలుగుతుంది. కీర్తి పరులైన వారిని జ్ఞప్తికి తెచ్చుకుంటారు. వారు జీవించి ఉండగా మీకు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుంటారు. వారి జ్ఞాపకార్థం కొన్ని మంచి పనులు చేస్తారు. తనఖా వస్తువులు విడిపిస్తారు. కోపతాపాలకు దూరంగా ఉంటారు. అంది వచ్చిన మంచి అవకాశాలు వదులుకోరు. స్వగృహం లేని వారికి స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. సౌందర్య సాధక చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. కొన్ని సందర్భాలలో ధనాన్ని దుబారా చేస్తున్నామేమోనన్న భావన కలుగుతుంది. ఆరోగ్యం కొంత ఇబ్బంది కలిగిస్తుంది. మీ భాగస్వాముల నిర్ణయాల వలన ఎంతో ప్రయోజనం పొందవలసిన వ్యవహారంలో కొద్దిపాటి ప్రయోజనాలు మాత్రమే మీకు దక్కుతాయి. లైసెన్స్‌లు, లీజులు పొడిగించబడతాయి. సన్నిహిత వర్గానికి మిమ్మల్ని నమ్మిన వారికి యదార్థాలు చెప్పినా వారు నమ్మనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. మీ పదవిని అడ్డుపెట్టుకుని కొంత మంది వ్యక్తులు ధనం సంపాదించే ప్రయత్నాలు చేస్తారు. వాటిని గమనించి అటువంటి వారిని దూరంగా ఉంచండి. విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులలో నూతన శకం ప్రారభమవుతుంది. నూతన విషయాలను ఉత్తరోత్తర క్రమంగా నడిచే ఏ ప్రత్యామ్నాయాలను, వ్యక్తులను ఎంచుకోవాలని నిర్ణయించుకుంటారు. టెండర్లు అనుకూలిస్తాయి. కార్యాలయంలో సహోద్యోగులతో, అధికారులతో చాలా నేర్పుగా వ్యవహరిస్తారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. తొందరపడకుండా సంయమనం పాటిస్తూ ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురు చూస్తారు. విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు.

**చుక్కాని పడవను నడిపినట్లు, స్థిర చిత్తము విజయం వైపు నడుపుతుంది.**


ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారులకు అనుకూలం. ప్రయాసతో కానీ పనులు సానుకూల పడవు. భూమికి సంబంధించిన క్రయవిక్రయాలలో మధ్యవర్తి పరిష్కారాలకు తావు ఇవ్వకండి. పనులు సక్రమంగా నిర్వహించడానికి మీరు చేపట్టే చర్యలు కొంత ఆలస్యం మీద సత్ఫలితాలు ఇస్తాయి. సంతానం మీ కనుసన్నల్లో మెలగడం మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. పని వత్తిడి, అధిక ప్రయాస వల్ల నిద్రాహారాలు సమయానుకూలంగా ఉండవు. విలువైన పత్రాలు, సువర్ణాభరణాల పట్ల జాగ్రత్తలు చాలా అవసరం. మందీ మార్బలం పక్కనే ఉన్నా మీరు ఒంటరిగానే పోరాటం చేయవలసి వస్తుంది. ఎక్కడా పక్షపాతానికి తావు ఇవ్వని మీరు, కొంతమంది విషయంలో మాత్రం మీరు సమన్యాయంతో వ్యవహరించక పోవడం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. అరమరికలు లేకుండా స్నేహితులతో మీ మనోభావాలు పంచుకుంటారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు మీ మనస్సును ఆకట్టుకుంటాయి. ఆర్థికపరమైన వ్యవహారాలను విస్తరింపచేసు కోవడానికి కీలక ఒప్పందాలు చేసుకుంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయడం చెప్పదగిన సూచన. వైద్య విధానాలలో, నూతన పద్ధతులు అవలంబిస్తారు. కత్తి యుద్ధం కన్నా వాగ్వివాదాల వల్లే నష్టాలు ఎక్కువ కలుగుతాయని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. అర్థం లేని వివాదాలు కాలహరణానికి కారణమవుతాయి. చిన్నచిన్న వ్యవహారాలకు కూడా పరపతి ఉపయోగించవలసి వస్తుంది. కొన్ని సందర్భాలలో ముఖ్యమైన కార్యక్రమాలను ఎటువంటి కారణం లేకుండా వాయిదా వేస్తారు. మీకు న్యాయబద్ధంగా రావలసిన ధనానికి ముఖ్యంగా ప్రతి చిన్న విషయం గురించి గంటలు, గంటలు ఆలోచిస్తారు. ఇది మంచి లక్షణం కాదు. కుటుంబ పురోగతికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూస్తారు. కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. కాలభైరవాష్టకాన్ని నిత్యం పఠించండం చెప్పదగిన సూచన. ఒకరిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవడానికి అవిశ్రాంతంగా శ్రమిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికపరమైన అంశాలు సంతృప్తికరంగా ఉంటాయి. వ్యాపార విషయాలు సున్నితమైన అంశంతో ముడిపడి ఉంటాయి. దూర ప్రయాణాలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ప్రజా జీవితంలో విశేష ప్రభావం చూపే అంశాలను, రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకొనగలరు. రాని బాకీలు వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల లాభము, నష్టము లేకుండా బయటపడ గలుగుతారు. దైవానుగ్రహం వల్ల ఒకచోట నష్టపోయినా మరో చోట లాభ పడతారు. జీవిత భాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించవలసి ఉంటుంది. విజయవంతం అయ్యే ప్రతి పనికి ఆటంకాలు వస్తాయి. స్పెక్యులేషన్, షేర్లు మొదలయినవి మధ్యస్తంగా లాభిస్తాయి. నిల్వ ఉంచిన ఆహారధాన్యాల వల్ల లాభపడతారు. కీలక సమయాలలో అనారోగ్యం వలన ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తలు వహించండి. సివిల్ కేసులలో తీర్పులు అనుకూలంగా వస్తాయి. చాలా సందర్భాలలో పొదుపు క్రమశిక్షణ మీకు అండగా నిలుస్తాయి. సంతృప్తి పడటం అలవాటు చేసుకోవాలి. మీ మనోధైర్యం మీకే గాక సమాజానికి, బంధువర్గానికి స్నేహితులకు ఉపయోగపడుతుంది. ఏదేని ఒక నెలలో నాలుగు శనివారాలు శనికి తైలాభిషేకం చేయించండి. మేలు జరుగుతుంది. ప్రేమ వివాహాల గురించి మీ అభిప్రాయాలు నదవడిక ఆక్షేపణకు విమర్శలకు దారి తీస్తాయి. దూరప్రాంతం నుంచి వచ్చే ఆర్థిక సాయం వల్ల మీ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలు పురోగమనంలో ఉంటాయి. నరదృష్టి లేకుండా నాగసింధూరం ధరించండి. ప్రతినిత్యం అష్టమూలికా గుగ్గిలంతో దీపారాధన చేయండి. ఈ రాశి వారు ఈ సంవత్సరం శక్తి కంకణం ధరించుట మంచిది. విద్యార్థినీ విద్యార్థులు మేధో దక్షిణా మూర్తి రూపు ధరించుట ఉత్తమం. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**కర్కాటక రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఉత్సాహంలో ముందుకు వెళదామని ఎంత ప్రయత్నించినా వెనక్కిలాగి 'శల్యసారధ్యం' చేసేవారు అధికమవుతారు. కళాసాంస్కృతిక రంగాలలో గుర్తింపు లభిస్తుంది. బ్యూటీ పార్లర్లు నడిపే వారికి శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కొందరి విషయంలో వివాహంపై స్వంత నిర్ణయాలు తీసుకుని చాలా మందికి దూరమవుతారు. ఏదిఏమైనా వివాహ విషయాన్ని మీ సొంత నిర్ణయాలు మీ జీవితానికి మేలు చేయవు. ఇతరుల మనస్సు, ఆంతర్యం తెలుసుకునే విషయంలో విఫలం చెందుతారు. చాలా విషయాలలో విఫలం చెందుతారు. చాలా విషయాలలో కఠినంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. జీవితంలో కొంతమంది వ్యక్తులు దూరమవుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. విరివిగా దాన ధర్మాలు చేస్తారు. దీర్ఘకాలికంగా అనుకుంటున్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారపరంగా వచ్చిన ఒక సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. వృత్తి, ఉద్యోగాల పరంగా కొంత ఓర్పు పాటించడం అవసరం. కార్యాలయంలో కానీ, వ్యాపారప్రదేశంలో గానీ, మీరు కోరుకున్న మార్పులు క్షణాలలో రావు. రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవు. సహనం పాటించాలి. అవివాహితులకు వివాహ ప్రాప్తి, సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి, గ్రీన్ కార్డ్ కోసం ప్రయత్నించే వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. జ్యేష్ఠ కుమార్తె విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. భార్యా,భర్తలకు సంబంధించి (కొందరి విషయంలో) శాశ్వతంగా విడిపోవడం జరుగుతుంది. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. మోకాళ్ళ నొప్పులతో ఇబ్బంది పడతారు. కొన్ని డాక్యుమెంట్స్ బయటపడడం వల్ల మీకు ఆకస్మికంగా ఒక స్థిరాస్తి లభిస్తుంది. విద్యా సంబంధ విషయాలు, విదేశీయాన సంబంధ విషయాలు లాభిస్తాయి. కుటుంబంలో అందరితో కలిసి ఉన్నా మీరు ఒంటరి వారన్న భావన కలుగుతుంది. స్వయం శక్తితో జీవించాలని భావిస్తారు. ప్రభుత్వ సంబంధ పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగం పొందుతారు. ప్రతి పని రెండవ ప్రయత్నంలో సానుకూల పడుతుంది. జ్యూడిషియల్ ఆఫీసర్ పదవికి ఎంపికవుతారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. అనువంశికంగా, నైతికంగా మీకు రావలసిన ఆస్తుల విషయంలో వివాదం ఏర్పడుతుంది. కీళ్ళ నొప్పులు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. చాలా కాలంగా ఎదురు చూస్తున్న శుభకార్యం ముడిపడుతుంది. ప్రతి రోజూ ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయడం, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచనలు.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**



# 2015-2016 లో సింహరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 14 | రాజ - 1 | అవ - 5 |
|---|---|---|---|

**మఘ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**సింహరాశి -** సింహరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో, మానవీయకోణంలో మీరు గడుపుతున్న జీవితం అందరికీ ఆదర్శప్రాయమవుతుంది. దీర్ఘకాలిక కోర్టు వ్యవహారాలు పరిష్కారమవుతాయి. భవిష్యత్‌లో మీ ఎదుగుదల ఇబ్బంది అవుతుందని మీ వైరి వర్గం ఇప్పటి నుంచే బురదజల్లే ప్రయత్నాలు చేస్తుంది. ఉద్యోగంలోను, వృత్తిలోను ప్రమాదకరమైన వ్యవహారాలను విజయవంతంగా ఎదుర్కొంటారు. ఉద్యోగంలో మార్పు, పదోన్నతి, బదిలీ వంటివి సంభవిస్తాయి. కార్యాలయంలో మీ స్థాయి, మీ స్థానం పదిలంగా ఉంటాయి. మీరు పని చేస్తున్న విధానం మీ పై అధికారులకు నచ్చదు. నూతన వ్యాపారాలు, ఉద్యోగాలు మీ అంచనాలకు మించి బాగుంటాయి. విలువైన స్థిరాస్తులు అమ్మాలని నిర్ణయించుకుంటారు. సంతానం కోసం ధనం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. సంతానం పురోగతి మీరు ఆశించినంత సంతృప్తి కలిగించదు. అనేక రకాల ఆలోచనలు, అంతర్గత భావాలు కోపాన్ని అదుపు చేసుకుని మనస్సులో ఒకో విధంగా పైకి ఒక విధంగా ఉంటారు. మనస్సు విప్పి మాట్లాడడం వల్ల సమస్యలు వస్తాయని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. వివాహాది శుభకార్యాలు సానుకూల పడతాయి. వ్యయంలో గురు గ్రహ, చతుర్థ స్థానాలలో శనిగ్రహ సంచారం, ద్వితీయ రాహుగ్రహ సంచారం, అష్టమంలో కేతుగ్రహ సంచారం, గురు శుక్ర మౌఢ్యములు, రవిచంద్ర గ్రహాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సంతానానికి సంబంధించి, వారి అభివృద్ధికి సంబంధించి చేసే కృషికి ఖర్చు పెట్టే ధనానికి, అన్నింటికీ మించి మీ ఆరాటానికి తగిన విధంగా ప్రతిఫలం లభిస్తుంది. ఇందుకు సంబంధించి మీ సేవలు పొందిన వారికి, కృతజ్ఞత ఉన్నా, మీ శ్రమను గుర్తించనట్లు నటించే కుటుంబ సభ్యుల మనస్తత్వం వైరాగ్యానికి దారితీస్తుంది. విదేశాలకు సంబంధించిన విషయ వ్యవహారాలు లాభిస్తాయి. సంవత్సర మధ్యంలో వృత్తిలో మరింత ఉన్నతి స్థానం-మరిన్ని సమస్యలు సంభవం. నైతిక విలువలు లేని వారిని అతికష్టం మీద కొంతకాలం భరిస్తారు.

విద్యాసంస్థలకు సంబంధించిన విషయాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ నిలబెడతారు. పెద్దల సంతోషానికి మీరే కారణం అవుతారు. కొన్ని ముఖ్యమైన బరువు బాధ్యతల్ని కుటుంబ సభ్యులతో ఐకమత్యంగా మోస్తారు. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యం పట్ల మక్కువ చూపిస్తారు. టీచింగ్ వృత్తిలో విద్యాసంస్థల నిర్వహణలోను మీకు మంచి పేరు ప్రఖ్యాతలు, ధనం లభిస్తాయి. తాత్కాలిక స్కీమ్‌ల వల్ల లాభపడతారు. గణిత విద్యకు సంబంధించి విశేషంగా కృషి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఎంతోకాలంగా వేధిస్తున్న ఒక సమస్య పరిష్కారమవుతుంది. ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. సంఘంలో పలుకుబడి కలిగిన వారి ఆశీస్సులు, అండ లభిస్తాయి. వారితో సాన్నిహిత్యం పెరుగుతుంది. గతంలో కొనుగోలు చేసిన ఒక స్థిరాస్తి అమ్ముడుపోకుండా ఇబ్బంది పెడుతుంది. నూతన గృహం, వాహనం ఏర్పడుతుంది. దారిద్ర్యానికి దూరంగా, కుటుంబాన్ని ఉంచాలనే ఉద్దేశ్యంతో దివారాత్రులు కష్టపడి ధనం కూడబెడతారు. మీ జీవితభాగస్వామికి తెలియకుండా కొంత ధనాన్ని ఆత్మీయులకు అందిస్తారు. భీమా, అగ్నిప్రమాద భీమా మొదలైనవాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఏకాగ్రత కోల్పోకుండా జాగ్రత్త వహించవలసిన కాలం. చిన్న చిన్న చేతివృత్తులు, వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న వారికి సంవత్సర ప్రథమార్థం కన్నా, ద్వితీయార్థం చాలా బాగుంది. ఆధ్యాత్మిక సంబంధ వృత్తిలో ఉన్నవారికి పరీక్షాకాలం. క్రీడారంగంలోని వారికి కుళ్ళు రాజకీయాల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. సినిమా రంగంలోని వారికి నిరాశ పూరిత ఫలితాలు చోటు చేసుకుంటాయి. చిత్రకళాకారులకు, ఆర్ట్‌డిజైనింగ్ చేసే వారికి సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విద్యార్థినీ, విద్యార్థులు మానసిక వత్తిడికి లోనైనప్పటికీ మంచి ఫలితాలు సాధించగలుగుతారు. వీరు ప్రతి నిత్యం సరస్వతీ తిలకం ధరించాలి.

ప్రభుత్వ పరంగా మీకు రావలసిన అవార్డులు, వృత్తిలో మీకు లభించవలసిన ప్రమోషన్ల కోసం అంతర్గత పోరాటం తప్పని సరి అవుతుంది. మీకు న్యాయం జరుగుతుంది. అగ్రిమెంటు లీజులు లాభిస్తాయి. ఉద్యోగ సమస్యలకు సంబంధించిన విషయాలలో యూనియన్‌కు సంబంధించిన కార్యక్రమాలలో ఇంతవరకు మీ అవసరం లేదన్నట్టుగా వ్యవహరించిన వర్గం ఇప్పుడు మీ మీద ఆధారపడుతుంది. ఇది మీకు విస్మయం కలిగించే అంశం. కుల, మత వర్గ విచక్షణలు ప్రాధాన్యత సంతరించుకొంటాయి. మీ ఆంతరంగిక వర్గంగా చెలామణి అవుతున్నవారు శత్రువర్గానికి సమాచారం చేరవేస్తారు. జాగ్రత్త వహించండి. మీకు అండదండలుగా ఉండే అధికారులకు స్థాన చలనం కలుగుతుంది. తదుపరి వచ్చేవాళ్ళ వలన అంతకంటే మేలు జరుగుతుంది. ఏక ముఖి రుద్రాక్షధారణ ఈ రాశి వారికి విశేష సత్ఫలితాలను ఇస్తుంది. భూమి సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మీ అంచనాలు సరితూగుతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ప్రకృతి, సుగంధ సంబంధిత, ఔషధ సంబంధిత, మొక్కల పెంపకం మొదలైన ఆధునిక వ్యవసాయ విధానాలు చర్చలలో ప్రధానాంశం కావచ్చు. వ్యవసాయ, జల సంబంధిత

విషయాలు అనుకూలిస్తాయి. సంవత్సరాంతంలో సంతాన విషయమై ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు. మీ సొంత విషయాలలో, సున్నితమైన వ్యాపార సంబంధిత, ప్రజా సంబంధిత విషయాలలో మీ పరోక్షంలో ముఖ్యమైన నిర్ణయాలు మీతో సంప్రదించకుండా మీ వాళ్ళు ప్రకటిస్తారు. మీరు ఇచ్చిన స్వేచ్ఛ, మీరు చూపిన ఆదరణ ఈ విధంగా దుర్వినియోగం అవుతుంది. నష్టాలకు, కష్టాలకు కారణం మీరేనని నిందలు వేసినా ఆశ్చర్యపోవద్దు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తుంది. మీ స్వంత మనుషులు సైతం డబ్బు ఆశించడం పైరవీలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సంవత్సరం మొత్తంమీద ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. విలువైన ఆస్తులు కొనుగోలు చేస్తారు. పాశుపత కంకణం ధరించడం చెప్పదగిన సూచన. ఉమ్మడి ధనంలో మీ వాడకాల కన్నా మీ భాగస్వాముల వాడకాలు అధికం అవుతాయి. పొదుపు జాగ్రత్తలు ఎక్కడ పాటించాలో ఎక్కడ పాటించకూడదో మీకు అర్థం అవుతుంది. భవిష్యత్తు ప్రణాళిక రూపకల్పనలో ఇతరులతో సంప్రదించకుండా దైవం మీద భారం వేసి ఏక పక్ష నిర్ణయం తీసుకుంటారు. సందేహాలకు అతీతంగా కొందరిని గుడ్డిగా నమ్మవలసిన పరిస్థితి వస్తుంది.

మీ శక్తి సామర్థ్యాలు ఉపయోగించుకుని కొందరు పెద్ద మనుషులు ఇవ్వవలసిన ప్రతిఫలం కన్నా తక్కువ ఇచ్చి ఎంతో చేశామని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆ ధనాన్ని మీరు తిరస్కరిస్తారు. ఎవరో చేసిన పనికి మీరు బాధపడవలసి వస్తుంది. మనస్థాపానికి గురవుతారు. మీకు జరిగిన అన్యాయాన్ని ఎవరూ ఖండించరు. ప్రేక్షక పాత్ర వహిస్తారు. వ్యక్తిగతంగా మీ గుడ్‌విల్ పెంచుకోగలుగుతారు. మీరు అనుకున్నది సాధించడానికి ఏటికి ఎదురీదవలసి వస్తుంది. కొంత మేర అనుకూల ఫలితాలు సాధించగలుగుతారు. ఉపశమనం లభిస్తుంది. ఆత్మీయులు వక్రమార్గాన వెడుతుంటే అడ్డుకుని మంచి సలహాలు చెబుతారు. మీ సలహా విని వారు బాగుపడతారు. చెప్పిన మీరు విరోధులవుతారు. ఎంతకీ మారని వ్యక్తులను మార్చడానికి ప్రయత్నించవద్దు. మీ మాటలు వారి చెవికి ఎక్కవు. వారి జీవన గమనంలో మార్పు రాదు. మరీ మాట్లాడితే మా ఈ దుస్థితికి కారణం నువ్వే! అని మిమ్మల్ని నిందించే పరిస్థితి వస్తుంది. గతించి పోయిన జ్ఞాపకాలలో చెప్పుకోదగిన కొన్ని మంచి పనులు చేస్తారు. మాతృ సంబంధ వర్గం నుండి వివాహ సంబంధ అంశాలు ప్రస్తావనకు వస్తాయి. బంధువర్గం ఐక్యంగా పూనుకుని అందరి అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. అన్యభాషల పట్ల ఆకర్షితులవుతారు. భాషాజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. పూల తోటల వ్యాపారం బాగుంటుంది. వ్యవసాయ దారులకు శ్రమకు తగిన ఫలితం అంతంత మాత్రంగా దక్కుతుంది. మీ నాయకత్వ లక్షణాల వల్ల మంచి కీర్తి ప్రతిష్టలు వస్తాయి. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరు మీద వ్యాపారం ప్రారంభిస్తారు. పూజలు, హోమక్రతువులు నిర్వహిస్తారు.వైద్యరంగంలోనివారు, న్యాయరంగంలోని వారు కఠినమైన సవాళ్లు ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు అతి గోప్యంగా వ్యవహరించడం వల్ల మీ ఆంతరంగిక వర్గానికి విసుకు కలుగుతుంది. ఎంతో ఆశపెట్టుకుని చేసిన పనికి తగిన ప్రతిఫలం లభించకపోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. సమయం కోసం వేచి ఉండడం మినహా చేయగలిగింది మరేమీ లేదని గ్రహిస్తారు. అనవసరమైన వ్యక్తుల గురించి చర్చించడం మీకు సంబంధించని విషయాల గురించి బహిరంగ ప్రకటనలు చేయడం మంచిది కాదు. కుటుంబ సమేతంగా విదేశీయానం చేస్తారు. వృత్తి, ఉద్యోగ ఆర్థిక సంబంధ వ్యవహారాలు సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంటాయి.

ఋణాలు ఇచ్చి ఆదుకుని ఆత్మీయ వర్గానికి విరోధమవుతారు. సమాజం రూపురేఖలు గమనించి, సందర్భానికి తగిన నిర్ణయాలు తీసుకుని నష్టపోకుండా మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన అంశాలు, రాజీ యత్నాలు, పంచాయితీలు, మధ్యవర్తిత్వాలు ఇవి మధ్యస్తంగా లాభిస్తాయి. సమాజంలో వివాదాస్పద వ్యక్తులు మీకు సన్నిహితులవుతారు. వీరి వల్ల భవిష్యత్‌లో ఇబ్బంది ఉన్నదని గ్రహిస్తారు. ఎలాగైనా వీరిని వదిలించుకోవాలని నిర్ణయించు కుంటారు. బలహీనులైన అధికారగణం పనికి రాని స్నేహిత వర్గం, బంధువర్గం దూరమవుతుంది. మీకు రావలసిన ధనం కొద్దికాలం ఇతరుల చేతిలో ఉంటుంది. ఆర్థిక పురోగతికి నూతన వ్యాపారం చేయాలని నిర్ణయించుకుంటారు. ఈ విషయాన్ని చివరకు గోప్యంగా ఉంచుతారు. ఆకస్మికంగా విలువైన ఆస్తులను తక్కువ ధరకు కొనుగోలు చేస్తారు. సహోదరీ, సహోదర వర్గానికి అండగా నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వివాదాలు లేని చోట ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టే వ్యక్తులు ప్రధాన సమస్య అవుతారు. మీకే మాత్రం సంబంధ లేని వివాదాలకు మీరే కారణమని ప్రచారమవుతుంది. సంవత్సర మధ్యకాలంలో స్థిరాస్తుల వ్యవహారాలు, వివాహాది శుభకార్యాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. ప్రింటింగ్, ప్రచార సంబంధ విషయాలు, లీజులు, సబ్‌లీజులు అనుకూలిస్తాయి. లాభాలు వస్తాయి. వ్యతిరేక ప్రచారాన్ని పట్టించుకోక పోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. ఇతర భాషలలో ఉన్న పరిజ్ఞానం వల్ల మీరు లాభం పొందుతారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆరోగ్యం వృద్ధి చెందుతుంది. జీర్ణకోశం పనితీరు మెరుగుపడుతుంది. మీకు ఉపయోగపడే పత్రాలు, డాక్యుమెంట్లు అనూహ్యంగా మీ చేతికి అందుతాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు అనుకూలంగా ఉంటాయి. మీ పేరుని, మీ సంస్థ పేరుని ఉపయోగించుకుని లాభపడే వారి నిజస్వరూపం తెలుస్తుంది. ముఖ్యమైన విషయాలలో జీవితభాగస్వామితో విభేదాలు రావచ్చు. సంతానాన్ని అతిగారాబం చేయడం వల్ల ఏర్పడిన పరిస్థితులు మీకు ఆగ్రహం తెప్పిస్తాయి. పునరాలోచన చేసి కఠినంగా వ్యవహరిస్తారు. కుటుంబంలో, బంధువులలో అంతర్గత రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. మార్పురాని వ్యక్తులలో మార్పు తీసుకురావడానికి ఇక ప్రయత్నం చేయరాదని నిర్ణయించుకుంటారు. అంతర్గత రాజకీయాల కారణంగా ఒకరికి తెలియకుండా మరొకరికి సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పన్నులు మామూలుగా చెల్లించవలసిన దానికన్నా అధికంగా చెల్లించవలసి వస్తుంది. చోరభయం పొంచి ఉంది. అన్ని విషయాలలో భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు

తీసుకోండి. ఒరిగిపోయిన (గతించిన) ఒక జీవి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. ఉద్యోగపరంగా కోర్టుకు వెళ్ళ వలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. నరదిష్టి పొంచి ఉంది. నాగసింధూరం ధరించండి. అంతర్గతంగా సమాజాన్ని విషతుల్యం చేస్తున్న శక్తులకు దూరంగా ఉండండి. అయినవాళ్ళు, రక్తసంబంధీకులు, మీకు కావలసిన పెద్దలు మీరు గౌరవించే పెద్దలు కీలక సమయంలో దూరంగా ఉంటారు. మీ సంపాదన పట్ల ఉన్న శ్రద్ధ మీ సమస్యల మీద వారికి ఉండదు. కఠినమైన ఈ నిజాన్ని జీర్ణించుకోండి. ఇతరుల మీద మీరు చేసిన ఆరోపణలకు సంబంధించిన సాక్ష్యాధారాలు లభిస్తాయి. అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్టు భావిస్తారు. రెండు నెలలు ఇంట్లో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడుతుంది. వైరివర్గంతో గానీ, స్త్రీలతో గానీ, రాజకీయ నాయకులతోగానీ వైరానికి ముందుకు దూకవద్దు. సాధ్యమైనంత వరకు చర్చలు వాయిదా వేయడం, తప్పించుకు తిరగడం మంచిది. 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ' అనే సామెతను అనుసరించడం మంచిది. మీ ప్రయాణాలకు సంబంధించిన విషయాలు, వివరాలు మీ రోజువారి జీవితానికి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచండి. లేని పక్షంలో నష్టపోయే ప్రమాదం ఉంది. ఆగిపోయిన నిర్మాణ పనులు, కాంట్రాక్టు వ్యవహారాలు పూర్తి చేస్తారు. మీ పనితీరు మెచ్చుకుంటూ ముఖ్యమైన సర్టిఫికెట్లు, ప్రశంసా పత్రాలు వస్తాయి. ఇతరుల సహాయ సహకారాలతో పునర్వివాహ ప్రయత్నాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. మీకు హోమియోపతి, ఆయుర్వేదం మంచి ఫలితాన్ని ఇస్తాయి. యోగా,ప్రకృతి వైద్యాల వల్ల నష్టం ఏర్పడుతుంది. ఇంట్లోవారి మొండి పట్టుదల వల్ల కొన్ని పనికి మాలిన కార్యక్రమాలు చేసి నష్టపోతారు. అతీంద్రియ శక్తులు, మానవతాతీత శక్తులు పీడిస్తున్నాయని ఇంట్లో వారు భయపడతారు. ఎట్టకేలకు వారిని ఒక దారికి తీసుకు వస్తారు. గతంలో మీకు అనుకూలంగా వచ్చిన కోర్టు తీర్పులు ఈ సారి అమలులోకి వస్తాయి. స్టేజి ఆర్టిస్టులకు, లాయర్లకు, స్టేషనరీ వ్యాపారులకు చార్టెడ్ అకౌంటెంట్లకు, కమిషన్ వ్యాపారులకు, అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. హోమియోపతి, ఆయుర్వేద డాక్టర్లు విశేషంగా సంపాదిస్తారు. కొంతమందితో సిద్ధాంతాలు ప్రాతిపదికపై విభేదాలు వస్తాయి. ఎవరు ఎన్ని చెప్పినా మీ సిద్ధాంతాలకు మీరు కట్టుబడి ఉంటారు. మీ పరపతి కొంతమేరకు దుర్వినియోగమవుతుంది. ఇతర భాషలలో ఉత్తర ప్రత్యుత్తరాలు ముఖ్యాంశం అవుతుంది. తెలివి తక్కువ తనంతో మీ వారు చేసిన పనులకు నైతికంగా, సాంకేతికంగా మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. అనవసర ఖర్చులు తగ్గించుకోవడానికి శ్రమిస్తారు. మీ నిజాయితీ శ్రమ, మంచితనం వృత్తిపట్ల అంకితభావం ఇవన్నీ మీ నోటిదురుసుతనం వల్ల మసకబారే అవకాశం ఉంది. ఆచితూచి మాట్లాడండి. మీ ప్రత్యర్థులకు ఎటువంటి అవకాశం ఇవ్వవద్దు. ఎంతో శ్రమ చేసి ఒక్క మాటతో ఫలితాన్ని పోగొట్టుకోవద్దు. మీ ఓర్పుకు పరీక్షలు ఎదురవుతాయి. సంయమనం పాటించండి. నూతన పదవీ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. స్వార్థమే పరమార్థమైన ఈ సమాజంలో మనుగడ సాధించడం ఎలా? అన్న ప్రశ్న బాధిస్తుంది. పెరుగుతున్న ధరలు, ఖర్చులు మీ సంతృప్తికి కారణమవుతాయి. సన్నిహితులైన ఆత్మీయులతో కూడా విభేదాలు వస్తాయి. దూర ప్రాంతాలలో ఉన్న మిత్రుల సహాయంతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. మీ తెలివి తేటలతో వంద రూపాయలు, వెయ్యిరూపాయలు చేసి బాగుపడి, ఇతరులు కూడా బాగుపడేలా చేస్తారు. నిద్రాహారాలు లెక్కచేయకుండా శ్రమిస్తారు. రావలసిన ధనం వసూలు చేసుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటారు. కుటుంబంలో మరొకరి సంపాదన ప్రారంభమవుతుంది. ఆర్థిక భారం తేలికవుతుంది. గట్టిగా మాట్లాడి సాక్ష్యాధారాలు చూపించి కొన్ని వివాదాస్పద అంశాలు శాశ్వతంగా పరిష్కరించగలుగుతారు. తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. దీర్ఘకాలికంగా వివాహం కాక, ఇక వివాహం కాదు, నాకు వివాహయోగం లేదు. అని నిర్ధారించుకున్న వారికి ఈ సంవత్సరం ద్వితీయార్థంలో వివాహమవుతుంది. దీర్ఘకాలికంగా కార్యాలయంలో వేధింపులకు గురవుతున్న వారు మంచి అవకాశాలు కలిసొచ్చి వేరొక ఉద్యోగంలో చేరతారు. దొంగ స్వామీజీల బోధనలు విని ఆర్థికంగా నష్టపోతారు. సంతాన విషయం పురోగతిలో ఉంటుంది. అయినప్పటికీ కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థాయి కోర్సులు అభ్యసిస్తారు. శారీరక, మానసిక శ్రమకు ఓర్చి అనేక కార్యక్రమాలు విజయపథంలో నడిపిస్తారు. మీ ఓర్పుకు పరీక్షలు ఎదురవుతాయి. సంయమనం పాటించండి. కొద్దిగా ఆలస్యమైనా దీర్ఘకాలిక ప్రయోజనాలు లభిస్తాయి. నూతన పదవీ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నామన్న సంతృప్తి కలుగుతుంది. ఆర్థిక, సామాజిక సంతాన పురోగతి బాగుంటుంది. మొత్తం మీద ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానం చేయండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

అర్హులైన వారికి, వివిధ రంగాలకు చెందిన వారికి సన్మాన సత్కారాలు చేస్తారు. ఉద్యోగంలో కోరుకున్న చోటికి బదిలీ అవుతుంది. ప్రాంతీయ అసమానతల ప్రభావం మీపై కూడా పడుతుంది. ప్రభుత్వపరంగా, ప్రైవేటు పరంగా రావలసిన బిల్లులు చేతికి అందుతాయి. గతంలో మీరు చేసిన ఋణాలు తీర్చి వేస్తారు. నూతన వర్క్ ఆర్డర్లు, ఇతరులకు సంబంధించిన ధనం రహస్య పత్రాలు, డాక్యుమెంట్స్ కొద్ది రోజులు మీ వద్ద దాచి ఉంచాల్సిన పరిస్థితి వస్తుంది. రాజకీయ వ్యూహం ఫలిస్తుంది. చిన్నవాళ్ళైనా, పెద్దవాళ్ళైనా అందరికీ స్వేచ్ఛ ఇవ్వడం పొరపాటుగా మారుతుందని గ్రహిస్తారు. పనిచేయడంలో గానీ చేయించడంలో గానీ ఎక్కడా రాజీపడరు. ఈ లక్షణమే మీ విజయానికి కారణమవుతుంది. కుటుంబం కోసమే కష్టపడుతున్నారనే విషయం మీ మనస్సాక్షికి తప్ప మరొకరికి తెలియదు. ముఖ్యంగా ఆత్మీయులతో, చిన్ననాటి స్నేహితులతో గడిపేటప్పుడు. మీ స్థానాన్ని మర్చిపోయి చిన్న పిల్లలా ప్రవర్తిస్తారు. నిరాడంబరంగా ఉండడానికి ఎక్కువ ప్రయత్నిస్తారు. మీకు నచ్చని అంశాలతో రాజీ పడరు. ఎంత ప్రయోజనమున్నా వదిలేస్తారు. గతంలో చేసిన పొరపాట్లు మరలా చేయకూడదని నిర్ణయించుకుంటారు. నరదృష్టిపొంచి ఉంది. నాగసింధూరం ధరించండి. నల్లవత్తులతో దీపారాధన చేయండి. ముఖ్యమైన వ్యక్తులతో ఉన్న

సత్సంబంధాలను అనుసరించి వారి సహకారంతో కమర్షియల్ ఏరియాలో ఒక స్థలాన్ని తీసుకుంటారు. స్త్రీలతో నిష్కారణమైన విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. మీకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఒక స్త్రీ మీరు మోసం చేశారన్న నిష్కారణమైన ఆరోపణలు చేస్తుంది. తప్పు చేయనంతవరకు ఎవ్వరికీ భయపడకూడదని నిర్ణయించుకుంటారు. దానికి తగినట్లుగానే మీ ప్రవర్తన ఉంటుంది. ధీటుగా సమాధానం చెబుతారు. మానవ సేవయే! మాధవ సేవ అన్న ఆర్యోక్తిని అక్షరాలా అమలు చేస్తారు. మీ కృషి వల్ల సమాజంలో అట్టడుగు వర్గాల వారికి, బాధితులకు సహాయం అందుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించాలి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.** : 8466932223/4/5, 9014126121

**సింహరాశి స్త్రీలకు ప్రత్యేకం** - ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. క్రీడారంగంలో అవార్డులు లభిస్తాయి. జుట్టుకు సంబంధించిన, చర్మరోగాలకు సంబంధించిన విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి, ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. జీతం ఆధారంగా ఉద్యోగ నిర్ణయాలు చేయరు. ప్రదేశం ఆధారంగా ఉద్యోగ నిర్ణయం చేస్తారు. మీ పేరు మీద మీ వాళ్ళు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. దాన్ని పొదుపు చేస్తారు. లాభాలు వచ్చే వాటిలో పెట్టుబడి పెడతారు. మీరు అనవసరమైన విషయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలు వస్తాయి. కొన్ని పుకార్లు మిమ్మల్ని తాత్కాలికంగా ఇబ్బంది పెడతాయి. అలంకార సంబంధ, బ్యూటీపార్లర్లకు సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. ఎవరినీ లెక్కచేయకుండా మీరు చేయవలసిన కార్యక్రమాలు నిర్భీతిగా చేస్తారు. ఎక్కువ మంది సలహాలు తీసుకోరు. జీవిత భాగస్వామి మాటలు వింటే మేలు. మీరు ఎంత సర్దుకుపోయినా వివాదాస్పదంగానే ముద్రపడతారు. మాతృ వర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు కష్టపడి సంపాదించిన ధనం మీద మీకు అధికారం లేకుండా పోతుంది. మీ సెంటిమెంట్ వస్తువులు చేజారిపోతాయి. ఇంట్లో చిల్లర దొంగతనాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. కీలక సమయంలో సహోదర వర్గం సహాయపడుతుంది. అన్యభాషలు నేర్చుకోవాలన్న మీ ప్రయత్నాలు అంతగా ఫలించవు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారు. అవకాశ వాదులు తిరిగి దరి చేరతారు. అతి కష్టం మీద మీరు వారిని వదిలించుకోగలుగుతారు. ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. జీవితాశయం సాధించామన్న సంతృప్తి కలుగుతుంది. మిమ్మల్ని ఆదరించి, అభిమానించిన చిన్ననాటి టీచర్లను ఆదుకుంటారు. వారి అభిమానం పొందుతారు. అందరితో కలిసి ఏ పని చేయరు. ఒంటరిగానే ముందుకు వెళతారు. ముఖ్యమైన డాక్యుమెంట్స్ సరైన సమయంలో కనబడక ఇబ్బందికి లోనవుతారు. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. మనోధైర్యం, మానసిక ఉత్సాహం కలుగుతుంది. సాంకేతిక, విద్యారంగంలోను, వైద్య రంగంలోనూ రాణిస్తారు. నమ్మించి మోసం చేసిన వ్యక్తుల వల్ల మానసిక వేదన కలుగుతుంది. ప్రేమ వివాహాలు ప్రధాన చర్చనీయాంశాలవుతాయి. ఆత్మీయులతో, సన్నిహితులతో వాగ్వివాదాలు సంభవిస్తాయి. మోకాళ్ళ నొప్పులు బాధించే అవకాశం ఉంది. 'సైట్' పెరిగే అవకాశం ఉంది. జుట్టు ఊడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యమైన సందర్భాలలో మీ జీవిత భాగస్వామి లేక మీ ఆత్మీయులు మీ సలహాలు పెడచెవిన పెట్టి, ఇతరుల మాటకు విలువ ఇస్తారు. మీ కుటుంబ జీవితంలో మరో స్త్రీ ప్రవేశించిందన్న అనుమానం కలుగుతుంది. ప్రతి రోజూ ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ దేవిని పూజించండి. ఇంద్రాణి రూపును మెడలో ధరించండి.


**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

: 8466932223/4/5, 9014126121

## సర్పదోష నివారణా చూర్ణము

సర్పదోష నివారణా చూర్ణముతో స్నానము చేస్తే సర్పదోషాలు నివృత్తి అవుతాయి. జాతకంలో ఉన్న సర్పదోషాలే గాక అనువంశికంగా వస్తున్న సర్పదోషాలు పోతాయి. 1. అనంత కాలసర్పదోషం 2.గుళికా కాల సర్పదోషం 3.వాసుకి కాలసర్పదోషం 4.శంఖపాల కాలసర్పదోషం 5.పద్మకాల సర్పదోషం 6. మహాపద్మ కాలసర్పదోషం 7. తక్షక కాలసర్పదోషం 8.కర్కోటక కాల సర్పదోషం 9. శంఖపాల కాలసర్పదోషం 10. ఘటక కాలసర్పదోషం 11. విషధార కాలసర్పదోషం 12. శేషనాగ కాలసర్పదోషం మొదలగు సర్ప దోషాలు పోతాయి. స్నానం చేసే నీళ్ళలో రెండు స్పూన్ల చూర్ణాన్ని వేసుకుని స్నానం చేయాలి. ఈ చూర్ణముతో స్నానము చేయడం వలన చాలా శుభప్రదం

**గమనిక-** ఈ చూర్ణముతో తల స్నానం చేయరాదు.



# 2015-2016 లో కన్యరాశి ఫలితములు

| ఆదాయం - 11 | వ్యయం - 5 | రాజ - 5 | అవ - 5 |
|---|---|---|---|

**ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త 1, 2, 3, 4 పాదములు, చిత్త 1, 2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**కన్యరాశి -** కన్యరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ప్రజా సంబంధాలు జాగ్రత్తగా నడుపుకోవడం కష్టతరమవుతుంది. ఉద్యోగపరంగా కష్టపడినందుకు ఫలితం దక్కుతుంది. ప్రమోషన్ లభిస్తుంది. ప్రమోషన్ ద్వారా లభించిన అధికారంతో మీ సహచరులకు మీరు న్యాయం చేస్తారు. ఆదాయానికి మించి ఖర్చులు సూచిస్తున్నాయి. మిమ్మల్ని మీరు ప్రశాంతంగా ఉంచుకోవడానికిగాను, సాధ్యమైనంతవరకు వివాదాలకు దూరంగా ఉంటారు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్యం విషయమై అధిక శ్రద్ధ అవసరమవుతుంది. వ్రాత పూర్వకంగా ఒప్పందాలు జరగవలసిన చోట పెద్ద మనుషుల మాటలతోనే సరిపెట్టుకోవలసి వస్తుంది నిత్యం నాగసింధూరం ధరించండి. అందివచ్చిన అవకాశాలను చేజార్చుకోకుండా ఉపయోగించుకోగలిగితే మంచి ఫలితాలు సాధిస్తారు. మీపై వచ్చిన నిందారోపణలు రూపుమాపు కోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ఇతర భాషలలో ప్రావీణ్యం సంపాదించడానికి షార్ట్‌టర్మ్ కోర్సులలో చేరతారు. సుదూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. కొన్ని సందర్భాలలో అధికంగా కష్టపడవలసి వచ్చినప్పటికీ సానుకూల ఫలితాలు సాధిస్తారు. 'టీమ్‌వర్క్ అంటే మీరు, మీరు అంటే టీమ్ వర్క్ ' అన్న విధంగా కార్యాలయంలో ప్రతి పనికీ మిమ్మల్ని బాధ్యులను చేస్తారు. వ్యక్తిగత సామర్థ్యం వల్ల కఠినమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. కుటుంబ ఖర్చులు మీ అంచనాలను దాటి ఉంటాయి. కార్యాలయంలో నూతన సిబ్బందిని నియమిస్తారు. రోజువారీ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. మీ కంటూ ఒక సానుభూతి వర్గం ఏర్పడుతుంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న కీలక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. మీ సొంత ఆలోచనల ప్రకారం చేసే వ్యాపారాలు లాభిస్తాయి. అయితే శ్రమించని వాళ్ళకు కూడా లాభాలు ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. ఉన్నత స్థానాలలో ఉన్నవారు గురు స్థానంలో, బోధనా స్థానంలో ఉన్న వారు మీ పట్ల న్యాయంగా ప్రవర్తించరు. ఇది మీరు ఊహించని పరిణామం అవుతుంది. ఓర్పుతో ఎన్నో విధాలుగా నచ్చచెప్పి శుభకార్యాలు పూర్తి చేస్తారు. విభేదాలు పరిష్కరిస్తారు. కొందరి మధ్య విభేదాలు పరిష్కరించడం వల్ల వాళ్ళు వాళ్ళు ఏకమై మీకు సమస్యలు, ఆటంకాలు సృష్టిస్తారు. అయితే కొన్ని ఆధారాలు, అధికారాలు మీ చేతులలో ఉండటం వల్ల మంచి జరుగుతుంది. నమ్మక ద్రోహం సామాజిక జీవితంలో ఒక భాగం అని భావించి మిన్నకుంటారు. ఉపయుక్తమైన సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్ యుక్తిగా చేజిక్కించుకుంటారు. తాత్కాలిక, ఆర్థిక ప్రయోజనాలను తగ్గించుకొని కొన్ని పనులు చేస్తారు. అవి దీర్ఘకాలికంగా ఉపయుక్త మవుతాయని మీ అంచనా. మీ అంచనాలకు తగినట్లే వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుంది. చట్టపరమైన సమస్యలు, కోర్టులు, పోలీస్ స్టేషన్‌లో వివాదాలు మొదలయినవి కొంత చికాకు పరుస్తాయి. పత్రికల వల్ల, ఎలక్ట్రానిక్ మీడియాల వల్ల లాభ పడతారు. సాహస కృత్యాలు సాహస నిర్ణయాలు అనుకూలిస్తాయి. పదిమందిలో ప్రతిష్ఠ పెంచు కోవడానికి చేసే ప్రయత్నాలు స్త్రీల సహాయ సహకారాల వలన ఫలిస్తాయి. మీరు సాధించిన విజయాల వెనుక మీ జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉంటాయి. మీరు ప్రభుత్వానికి అపరాధ రుసుము చెల్లించవలసి రావచ్చు. మీ సంతానం విద్యా విషయాలలో మీ పాత స్నేహితుల వల్ల ప్రయోజనం కలుగుతుంది. మీ స్వంత వర్గాన్ని బలోపేతం చేయడానికి మీ స్నేహితులు, బంధువులు విశేషమైన కృషి చేస్తారు.

ఋణం కోసం మీరు చేసే ప్రయత్నాలు సానుకూల పడతాయి. శత్రువు మిమ్మల్ని తక్కువగా అంచనా వేసి భంగపడతారు. నూతన గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. చాలా సందర్భాలలో ఉన్న దానితో తృప్తి పడతారు. సంతానయోగక్షేమాలపై అధిక శ్రద్ధ కనబరుస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండడమే లాభమని గ్రహిస్తారు. వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. గ్రీన్‌కార్డ్ కోసం చాలా టెన్షన్‌కు లోనవుతారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి. దైవానుగ్రహం వల్ల అన్నింటినీ దాటుకుని గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. నిపుణుల సలహాలు అమలు చేస్తారు. ఏ విషయంలోనూ స్వంత నిర్ణయం చేయరు. భాగస్వామ్య వ్యాపారాలలో మీది ప్రధాన పాత్ర అవుతుంది. సమాజంలో ఉన్నతాధి కారులు, రాజకీయ నాయకులు మీరు చేసిన మేలు గుర్తుపెట్టుకుంటారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రాథమిక వనరులు సమకూర్చుకుంటారు. కుటుంబ పరమైన ఒడిదుడుకులు అధిగమిస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. దొంగ స్వామీజీల వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి. ఆరోగ్య సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. సహోదర, సహోదరీ వర్గంతో భేదాభిప్రాయం వస్తుంది. కొంతకాలం ప్రతికూల పరిస్థితులకు ఎదురీద వలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. దైవానుగ్రహం లేనట్టుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. మిత్రుల సహాయ సహకారాల వల్ల కొంతమేర మానసిక ప్రశాంతత పొందగలుగుతారు. విలువైన వస్తువులు లేదా ఆస్తులను వాయిదా పద్ధతులలో కొనుగోలు చేస్తారు. రాజకీయ, సాంస్కృతిక, కళా రంగాలలోని వారికి అనుకూల కాలం. అనవసరమైన వివాదాలతో కాలయాపన చేసే మీ స్నేహితులను ఒక గాడిలో పెట్టడానికి గట్టి ప్రయత్నాలు

చేస్తారు. చోరభయం పొంచి ఉంది. జాగ్రత్త వహించండి. ముఖ్యమైన వ్యక్తులతో పరిచయాలు అంతగా ఉపయోగపడవు. రాజకీయ నాయకుల వల్ల మీ అధికార స్వేచ్ఛకు, మీ విధులకు ఇబ్బందులు కలుగుతాయి. మీ విధి నిర్వహణలో ఆటంకాలు ఏర్పడతాయి. ఉన్నత స్థానంలో ఉన్నాం అన్న సంతృప్తి మిగలదు. జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయి. జ్యేష్ఠ కుమారుని విషయమై అధిక జాగ్రత్తలు అవసరమవుతాయి. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ కొన్ని చోట్ల తగ్గుతుంది, కొన్ని చోట్ల పెరుగుతుంది. కంటికి సంబంధించిన ఇబ్బందులు ఏర్పడతాయి. జాగ్రత్త వహించండి. ఇతరుల పేరు మీద మీరు చేసే కాంట్రాక్టులు లాభిస్తాయి. సబ్‌కాంట్రాక్టుల్లో మీ వాటా అతికష్టం మీద వస్తుంది. ఆత్మీయులు, స్నేహితవర్గం, బంధువర్గం దగ్గరవుతుంది. అయితే వారి చిరునవ్వుల వెనుక దాగిన విష మనస్తత్వాన్ని గ్రహించలేరు. 'సమాజ పోకడ ఎలా ఉన్నా ఎవరినో ఒకరిని నమ్మక తప్పదు కదా!' అని సరిపెట్టుకుంటారు. కొన్ని విధానాలు మార్చుకుని నూతన పంథాలో పాత విషయాలు అందరూ మర్చిపోయేలా చేస్తారు. కొన్ని విషయాలు మరుగున పడితే గానీ, కొత్త పథకాలు, వ్యూహాలు లాభించవని గ్రహిస్తారు. నూతన పరిచయాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఆడంబరం ప్రదర్శిస్తారు. దీర్ఘకాలికంగా మిమ్మల్ని ఆశ్రయించి ఉన్న కొందరు దూరంగా తప్పుకుంటారు. ఇది ఎందుకు జరిగిందో కారణం మీకు అర్థం కాదు. మీ సహోద్యోగులు అడ్డదారిలో మీకు రావలసిన ప్రయోజనాలు, సౌకర్యాలు పొందుతారు. ఇది మీ మనోవేదనకు కారణమవుతుంది. గతంలో పెట్టుబడి పెట్టిన ధనం చేతికి రావడం అనుమానాస్పదం అవుతుంది. అప్పుగా ఇచ్చిన పెద్ద మొత్తం చిక్కుల్లో పడుతుంది. ప్రకృతి బీభత్సాల వల్ల కాని, కరువు కాటకాల వల్లకాని, సామాజిక, పరిస్థితుల వల్ల కాని ప్రత్యక్షంగా లేక పరోక్షంగా నష్టపోతారు. ఆకర్షణీయమైన లక్కీ స్కీమ్‌లలో చేరవద్దు. దైవాంశ సంభూతులమని ప్రచారం చేసుకునే వారికి దూరంగా ఉండండి. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల చిక్కులు ఏర్పడతాయి. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ చేయకండి. గృహంలో కొన్ని మార్పులు, చేర్పులు చేస్తారు. మీ ద్వారా సమస్త సలహాలు, సహకారం తీసుకుని సమాజంలో మీ స్థాయికి చేరిన వారు సందర్భం వచ్చినప్పుడు మీకు ఉపయోగపడే సలహాలు గానీ, సమాచారంగానీ రవ్వంత కూడా తెలియకుండా గోప్యంగా వ్యవహరిస్తారు. వారికి నష్టం లేకున్నా, మీకు మేలు జరగరాదన్నదే వారి ఉద్దేశ్యం. నమ్మక ద్రోహులకు సమయం చూసి మీరే వాత పెడతారు. ఏలిననాటి శని ప్రబలంగా నడుస్తోంది. ఎనిమిది శనివారాలు శనికి తైలాభిషేకం చేయించి, రెండు కేజీల నల్లనువ్వులు దానంగా ఇవ్వండి. 2014 నవంబర్ నుండి ఏలిననాటి శని వెళ్ళిపోతుంది. శని పోతూ పోతూ మేలు చేసే అవకాశం ఉంది. వివాహాది శుభకార్యాలను ఘనంగా చేస్తారు. మీమీద ఉన్న బాధ్యతలు తీర్చుకుంటారు. విదేశీయాన సంబంధ విషయాలు కలిసి వస్తాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఇ.ఎన్.టి. సమస్యలు, పాదాల నొప్పులు, కీళ్ళ నొప్పులు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. మీరు నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వ్యక్తులు వారి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించలేరు. దీనికి సంబంధించిన బాధ్యత మీరే మోయవలసి వస్తుంది.

ఏకాదశల్లో సంచరిస్తున్న గురు గ్రహ ప్రభావం, తృతీయ, చతుర్థ స్థానాల్లో సంచరిస్తున్న శని గ్రహ ప్రభావం, సప్తమంలో సంచరించు కేతు గ్రహ ప్రభావం లగ్నంలో సంచరించు రాహుగ్రహ ప్రభావం, గురు శుక్రమౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. మీ కార్యక్రమాలు అదృష్టం తోడై విజయవంతమై మీరు అనుకున్న స్థాయిలో ప్రయోజనాలు పొందగలరని భావించి దీనికై కృషి చేస్తారు. ఇతరులు, సన్నిహితులు నిరాశపరిచినా మొండి వైఖరిని వీడరు. నూతన భాగస్వాములు రాజకీయ పలుకుబడి కలిగిన వారితో కలిసి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. శ్రమించిన వాళ్ళకు కూడా లాభాలలో భాగం ఇవ్వాల్సి వస్తుంది. అన్నీ పోను మీ శ్రమకు తగిన ఫలితమే దక్కుతుంది. ప్రయాణాలు, దూర ప్రాంత అవకాశాలు కలసి వస్తాయి. కలసి వచ్చిన అవకాశాలకు కొంత సమయం మీరు అడుగుతారు. నిర్మాణపరమైన పనులలో జాప్యం జరుగుతుంది. ఇందువల్ల ఇతరత్రా సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలి. గతంలో జరిగిన మోసాలు, లెక్కలలో మోసాలను మీకు చెప్పకుండా స్వంత ఖర్చులకు మీ భాగస్వాముల ఆర్థిక దుబారా మీకు వైరాగ్యాన్ని కలిగిస్తాయి. గోప్యంగా కొనుగోలుచేసిన స్థిరాస్థులే అండగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలు మీ ఇష్టం మీదనే జరుగుతాయి. అందుకు సంబంధించిన, బరువు బాధ్యతలు కష్టనష్టాలు కూడా మీవేనని మీ ఆత్మీయవర్గం నిర్దేశిస్తారు.

మీరు ఆశించిన శ్రేయోభిలాషులు మటుమాయం అవుతారు. కొనుగోలు చేయడానికి ఈ యాంత్రిక ప్రపంచంలో ప్రేమానురాగాలు ఉండవని గ్రహించి మనోవ్యాకులత పొందుతారు. అందరి మాటల చర్యలు, కృత్రిమంగా ఉండడం మీకు మింగుడుపడని అంశము. మారుతున్న సమాజంతో పాటు ఏనాడో మీ ఆత్మీయ కుటుంబ వర్గం కూడా మారిపోయారని ఆలస్యంగా గ్రహిస్తారు. బంగారం, వెండి వంటి విలువైన వస్తువుల భద్రతకు ప్రాముఖ్యతనిస్తారు. చెక్‌బుక్స్, డాక్యుమెంట్స్ చేజారే అవకాశం ఉంది. జ్యేష్ఠ సంతానం విషయంలో కొన్ని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇలాంటి పరిస్థితి వస్తుంది. ప్రేమ వివాహాలపై మీకున్న అభిప్రాయాన్ని దాచలేరు. అంతర్గత సమస్యల్ని పరిష్కరించుకొని తెలివిగా ఇతర సమస్యలపై దృష్టి సారిస్తారు. కీలక సమయంలో పెద్దల ఉత్తర్వులు మీకు వ్యతిరేకంగా వస్తాయి. కొద్దికాలంలోనే ఆ ఇబ్బందులను అధిగమిస్తారు. నూతన వ్యాపారులు, ఊహలు, వ్యూహాలు ఫలించి దిశగా కృషి చేస్తారు. మహోన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులకు ఉన్నత మనస్తత్వం ఉండాలనుకున్న నిబంధన ఏదీ లేదని గ్రహించండి. మీరు ఇతరులను దాటిపోతారని, ఆదిలోనే మీ ఎదుగుదలకు

ఎదురుదెబ్బలు తగులుతాయి. మీమీద ఎవ్వరికీ ద్వేషం ఉండదు. సమస్య వస్తే నిలబడే ఆత్మ ధైర్యమూ ఉండదు. శక్తి సామర్థ్యాలే కొందరి పాలిట గుదిబండలవుతాయి.

స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. విలువైన ఆస్తులు కొనుగోలు చేస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. ఎంతమంది సహాయం ఉన్నప్పటికీ మీ కష్టం మీకు తప్పదు జీవితంలో సహాయం కుదరదు. ఖర్చులు అధికమవుతాయి. వారసత్వ విషయాలు పూర్వీకుల ఆస్తికి సంబంధించిన అంశాలు అనేక మలుపులు తిరుగుతాయి. ప్రతిసారి నిజాయితీకి సంబంధించిన అంశాలు అనేక మలుపులు తిరుగుతాయి. అవసరం లేదని మీరు భీష్మించుకుంటారు. దానితో ఇతరుల సతాయింపు ఆగిపోతుంది. ఋణంగా ఇచ్చిన ధనం ఎట్టకేలకు వసూలవుతుంది. మీ మనస్తత్వం, పనితీరు చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తుంది. మనసు సున్నితంగా ఉంటే సమస్యల బరువు మోయలేమని భావిస్తారు. కుటుంబ రాజకీయాలు ఒకరంటే ఒకరికి గిట్టని పరిస్థితి వల్ల మీకు చికాకు ఏర్పడుతుంది. ఆధ్యాత్మిక వాతావరణం, గురువుల బోధనల వంటివి, జ్యోతిష్యశాస్త్రం వంటివి మానసిక ధైర్యం కలుగజేస్తాయి. అనూహ్యంగా స్థిరాస్తుల ధరలు పెరుగుతాయి. మీ ఆస్తుల సంపూర్ణ వివరాలు మీ సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్త పడతారు. రహస్య ప్రయాణాలు, రహస్య చర్చలు లాభిస్తాయి. వ్యక్తిగతంగా మీకు ఇష్టం లేకపోయినా అయిన వారికి భాగస్వామ్యంలో వాటాలు, లాభాలు ఇచ్చి మీ రహస్యాలను కాపాడుకుంటారు. మీ ఉపన్యాసాలు, ప్రసంగాలు, అందరిలో ప్రశంసలు పొందుతారు. మీ ద్వారా ప్రయోజనం ఉంది. వాగ్దానం చేసిన వ్యక్తులు, వాగ్దానాన్ని మర్చిపోయి మీకు శాశ్వత శత్రువులవుతారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని మీరు వేచి ఉంటారు. తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఆశ్చర్యపోతారు. వంచనా, నమ్మక ద్రోహం అంటే ఏమిటో తెలిసి వస్తుంది. ఉద్యోగపరంగా మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. ఎటువంటి వత్తిడులకు లోను కారు. మంచి పనులు చేయడానికి కూడా ఆటంక పరిచే శత్రువర్గం ఉండడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. 'నిస్వార్థంగా వ్యవహరించడం కూడా నేరమా' అని బాధపడతారు. కాలం కలిసి రానప్పుడు పరిస్థితులు ఇలాగ మారతాయని సరిపెట్టుకుంటారు. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు కొన్ని కారణాల వలన తిరిగి వస్తారు. వారికి ఆశ్రయం చూపించవలసిన బాధ్యత మీపై పడుతుంది. కొంతమంది వ్యక్తుల ప్రవర్తన మీకు నచ్చని కారణంగా వ్యాపార వ్యవహారాలలో వారిని దూరంగా ఉంచుతారు. దీనివల్ల ఆర్థికంగా నష్టం ఏర్పడుతుంది. అయినా మీరు లెక్క చేయరు. ఆర్థిక ప్రయోజనాలను, వ్యక్తుల ప్రవర్తనను వేరువేరుగా చూస్తారు. ఇదే మీ సిద్ధాంతమవుతుంది. ప్రస్తుత సమాజంలో ప్రతి విషయం ధనంతోనే ముడిపడి ఉన్నదని ఆలస్యంగా గ్రహిస్తారు. వ్యక్తిగతంగా మీకు ఇష్టం లేకపోయినా వారికి లంచాలు ఇచ్చి మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మీరు ఊహించిన ఆస్తుల విలువ పెరగదు. ఊహించని చోట ఆస్తుల విలువ పెరుగుతుంది. అమ్మకాలకు సంబంధించి ఒప్పందాలు ఖరారు కానందుకు సంతోషిస్తారు. అనుభవం నేర్పిన పాఠాలే మీకు గురువులు, నిరాదరణ, అవమానం, పరోక్షంగా మీ ఉన్నతికి కారణం అవుతాయి. ప్రతీకారం, ద్వేషం బహిరంగ పరచకుండా అందరికంటే ఎక్కువ అభివృద్ధి సాధించాలని శ్రమిస్తారు. అనంతకాల చక్రంలో ఏర్పడిన సంఘటనలకు చలించక దృఢంగా నిలబడతారు. కుటుంబ స్థితి అభివృద్ధి చెందుతుంది. సరైన సలహాదారులు, నమ్మకస్తులైన సేవకాజనం లోపించడం తీరని లోటుగా మారుతుంది. మనం ఊహించే విషయాలు వేరు, దైవ సంకల్పం వేరు. భీష్ముని పరాక్రమమనే సముద్రం ఉప్పొంగితే, భీష్మ పరాక్రమం అనే హిమాలయ పర్వతం మీద సురక్షితంగా ఉంటామని కౌరవులు, భావించారు. అంతటి భీష్మ పరాక్రమమను హిమాలయ పర్వతం చిరు చేపలు చెరువులో మునిగినట్టు ఆశ్చర్యకరమైన దైవ ఘటనగా మిగిలింది. మీరు అనూహ్య స్థాయిలో గొప్పగా భావించిన వ్యక్తులు ఆశించిన సహాయం అందించకపోవడం మీ మనస్థాపానికి కారణం అవుతుంది. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాల్లో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. వ్యక్తిగత వృత్తి, ఉద్యోగాల పరంగా మీ రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది. ఇది మీ నిర్లక్ష్యం వల్లనే జరుగుతుంది. మీ వైరి వర్గానికి కొమ్ముకాస్తున్న వారు అదృష్టవశాత్తు బలహీనులు కావడం వల్ల మీకు ఎటువంటి అపకారం కలగదు. ఖర్చులు వృథాకావు. పెట్టుబడిగా భావించండి. ఏకపక్ష నిర్ణయాలు, ఏకపక్ష వాదనలు ఆధారంగా నిర్ణయాలు చేయవద్దు. అన్నివైపుల నుండి వాస్తవాలు ఆలోచించండి. ఏమి చేయాలో మార్గం మీకే బోధపడుతుంది. ఆత్మీయ వర్గానికి దూరంగా కొంతకాలం ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మధ్యవర్తి పరిష్కారాల వల్ల నష్టపోకుండా నిలబడతారు. మీరు ఒక చోట బలహీన పడినా మరోచోట బలపడతారు. మీ శక్తి పేరు ప్రతిష్టలు, నైతిక ధర్మం చాలా విషయాలలో అండగా నిలుస్తాయి. లాభాలు రాని చోట పేరు వస్తుంది. అది ధనం కన్నా ఎక్కువగా ఉపకరిస్తుంది. శుక్రమౌఢ్యమి కాలంలో జాగ్రత్త వహించండి. మీ సంబంధం లేకపోయినా మీ భాగస్వాముల తెలివితక్కువతనం, అసూయాద్వేషాలు, భేదాభిప్రాయాలు వైరి వర్గానికి లాభం చేకూరుస్తాయి. నష్టం జరగకముందే ఏది మంచిదో, ఏది చెడ్డదో నిర్ణయించుకోవాలి. నాకు అన్నీ తెలుసు అన్న నిర్ణయాన్ని పక్కన పెట్టండి. ప్రేమ వివాహాలు వివాదాస్పదం అవుతాయి. మీరు ఆశలు పెట్టుకుని, ప్రోత్సహించిన వారు మంచి స్థితిలో స్థిరపడతారు. మీ చొరవ వల్ల, సహకారం వల్ల ఒక పునర్వివాహం జరుగుతుంది. అంతగా ప్రాధాన్యం లేని డాక్యుమెంట్స్‌కు మీ చొరవ వల్ల ప్రాధాన్యం ఏర్పడుతుంది. సంవత్సర ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**కన్యరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. అలంకారానికి, హుందాగా కనపడడానికి ప్రాధాన్యం ఇస్తారు. సంప్రదాయబద్ధమైన దుస్తుల పట్ల మనసు లాగుతుంది. విద్య, విదేశీయాన సంబంధిత అంశాలు అనుకూలంగా ఉన్నాయి. సమాజంలో మంచి స్థితి సాధించడానికి, పేరు, ప్రతిష్ఠలు నిలబెట్టుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసిస్తారు. మీ చిరకాల వాంఛ వైద్య విద్యను అభ్యసించడం నెరవేరుతుంది. ఆత్మీయుడని నమ్మిన వ్యక్తి మోసం చేస్తారు. సమాజమంతా మోసంతోనే ఉన్నదని భావిస్తారు. అటువంటి మోసాలు చేయాలని నిర్ణయించుకుంటారు. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న వారికి ఉద్యోగం లభిస్తుంది. గృహం కొనుగోలు చేస్తారు. అయిన వారికి అంతో, ఇంతో సహాయం చేస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ఆత్మీయులకు విలువైన వస్తువులు కొనిస్తారు. సెంటిమెంట్ వస్తువుల భద్రత విషయంలో చాలా జాగ్రత్త వహించండి. పూర్వీకుల ఆస్తులు న్యాయబద్ధంగా కలిసి వస్తాయి. ఒరిగిపోయిన (గతించిన) ఒక జీవి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. వారి జ్ఞాపకాలు మిమ్మల్ని బాధిస్తాయి. వారి జ్ఞాపకార్థం కొన్ని మంచి పనులు చేస్తారు. సంతాన పురోగతి సంతృప్తికరంగా ఉంటుంది. పిల్లలకు మీరు చేసే హితబోధలకు విరుద్ధంగా ఇతరులు వారికి లేనిపోనివి నూరిపోయడం మీ అసమ్మతికి కారణమవుతుంది. ప్రేమ వివాహాల పట్ల మీకున్న భ్రాంతి తొలగిపోతుంది. ఒకప్పుడు మిమ్మల్ని అభిమానించిన వ్యక్తులు కీలక సమయంలో నిర్ణయం చెప్పకుండా ముఖం చాటు వేస్తారు. కొన్ని విషయాలలో ఒంటరి పోరాటం చేయవలసి వస్తుంది. ఫలితాలు ఎలా ఉన్నా కృషిలో మాత్రం లోపం ఉండరాదని మీరు నిర్ణయించుకుంటారు. తల్లిదండ్రుల్ని, పెద్దల మాటల్ని గౌరవించే మీరు వారి ఇష్టానికి వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సాంస్కృతిక, కళారంగాలలో రాణిస్తారు. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. నామినేటెడ్ పదవి లభిస్తుంది. రాజకీయ జీవితం బాగుంటుంది. ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటారు. మీ మనోధైర్యమే మిమ్మల్ని చాలా విషయాలలో రక్షిస్తుంది. యోగ, మెడిటేషన్ వంటివి అంత మంచి ఫలితాలు ఇవ్వవు. మార్షల్ ఆర్ట్స్, డ్రైవింగ్ నేర్చుకుంటారు. మాతృభాషలో పరిజ్ఞానం కోసం తంటాలు పడతారు. సంతానం విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు. వారిని ఒక మంచిదారిలో పెట్టడానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. అవివాహితులకు వివాహ ప్రాప్తి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ప్రతిరోజు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. కార్యాలయంలో రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. పాత ఋణాలు తీర్చి వేస్తారు. కొత్త ఋణాలు చేస్తారు. భూముల మీద పెట్టుబడులు పెడతారు. మారుతున్న దేశకాలమాన పరిస్థితులు మీపై ప్రభావం చూపుతాయి. కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించి జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడే సూచనలు గోచరిస్తున్నాయి. తప్పని పరిస్థితులలో కొంతమంది ఆత్మీయులతో చట్టపరంగా, శాశ్వతంగా విడిపోవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. సహోదర, సహోదరీ వర్గానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారు. మీపై వచ్చిన నిందను మాపుకోలేరు. ఈ రాశివారు నిత్యం నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

: 8466932223/4/5, 9014126121

**సరస్వతీ తిలకము**



: 8466932223/4/5, 9014126121

జ్ఞాన వృద్ధికి, విద్యారంగములో విజయప్రాప్తికి, జ్ఞాపకశక్తి వృద్ధికి, సరస్వతీ కటాక్షమునకు ధరించే కుంకుమ ఈ సరస్వతీ తిలకము ! విద్యార్థినీ విద్యార్థులే కాక పెద్దవారు కూడా ధరించదగినది. అష్టద్రవ్యములు, సరస్వతీ తైలము, ఆవు నెయ్యి మొదలైన వాటితో మూలా నక్షత్రము శుక్రవారము నాడు సరస్వతీ హోమము 7 రోజులు చేసి ఆ హోమ భస్మమును కుంకుమ రాళ్ళతో, సరస్వతీ ఆకు పొడి, పసరు, దిష్టిచెట్టు చూర్ణముతో మిశ్రమము చేయుట జరుగుతుంది.

# 2015-2016 లో తులారాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 8 | రాజ - 7 | అవ - 5 |
|---|---|---|---|

**చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**తులారాశి -** తులారాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. రాజకీయ పదవుల కోసం ప్రయత్నించే వారికి స్వంత వ్యక్తులే పోటీ దారులవుతారు. సక్రమంగా ఆలోచనలు చేసి ఆచితూచి మాట్లాడే మీ వైఖరి మేలు కలిగిస్తుంది. గతంలో మీకు సహాయం చేసిన వ్యక్తులకు అవకాశం వచ్చినా అపకారం చేయరు. అందుకు ప్రతిగా వాళ్ళ సహాయ సహకారాలు మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. స్టేషనరీ, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, లోహపు హెర్బల్ వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారాలు న్యాయంగా చేసే వారికి ఎలాంటి లాభాలూ రావు. పండ్లు, పూల తోటలకు సంబంధించిన వ్యాపారాలు బాగుంటాయి. చలన చిత్ర సంబంధంగా ఒక అవకాశం వస్తుంది. కొన్ని కారణాల చేత అవకాశం వద్దని నిర్ణయించు కుంటారు. శుభకార్యాలకు సంబంధించిన విషయ వ్యవహారాలు ఆకస్మికంగా ముడిపడతాయి. బరువు, బాధ్యతలు దించుకున్నామన్న సంతోషం మిగులుతుంది. మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. ఈ రాశిలో జన్మించినవారికి నూటికి 90శాతం వివాహం జరిగే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా ఉన్న విద్వేషాలను రూపుమాపుకోవడం మంచిది. ఎన్నాళ్ళు పోరాటం చేసినా కొన్ని విషయాలలో ఫలితం దక్కదు. ఆదాయం ఉంటుంది. చేతిలో మాత్రం ధనం నిలవదు. తగాదాలకు, వివాదాలకు దూరంగా ఉండండి. ప్రయోజనం లేని విషయాలను పట్టుకుని సాగదీయవద్దు. ఇతరులకు సలహాలు ఇవ్వడం వల్ల విరోధులవుతారు. వారికి లేని శ్రద్ధ మీకు అనవసరం. మీ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోండి. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోండి. సంవత్సర ద్వితీయార్థంలో స్వంత ఇంటి కల నెరవేరుతుంది. కాల్‌లెటర్స్ ద్వారా ఉద్యోగాలు వస్తాయి. కానీ ఉద్యోగపరంగా తృప్తి ఉండదు. కొంతకాలం ఉద్యోగం మానివేసి వ్యాపారం చేస్తారు. వ్యాపారం మానేసి తిరిగి ఉద్యోగం చేయాలని నిర్ణయించు కుంటారు. వృత్తి, ఉద్యోగాల పరంగా విశేషమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. మీడియా పరంగా కొంత ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. ప్రతి విషయంలోనూ ఎంత జాగ్రత్త వహించినా ఏదో ఒక అవరోధం ఏర్పడుతుంది. అవి సవరించుకోలేనంత తప్పులు మాత్రం జరగవు. పొదుపు పథకాలు పాటిస్తారు. ఆదాయం తక్కువగా ఉంటుంది. ఆత్మీయుల ప్రవర్తన, పెద్దల ప్రవర్తన ఎంత సర్దుకుపోదామన్నా సర్దుకుపోలేని విధంగా ఉంటుంది. బాధ్యతా రహితంగా వ్యవహరించే వ్యక్తులలో మార్పు రాదు. వారు బరువులు కూడా మీరే మోయవలసి వస్తుంది. ప్రతి విషయంలోనూ ఆత్మీయులు, స్నేహితులు అండదండగా ఉంటారు. కీళ్ళ నొప్పులు, ఇ.ఎన్.టి, పంటి నొప్పులు బాధిస్తాయి. విలువైన వస్తువులు, డాక్యుమెంట్స్, సర్టిఫికెట్ల విషయంలో జాగ్రత్త వహించండి. ముఖ్యమైన అధికారులతో, రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడతాయి. ఇతరులకు సంబంధించిన తగవులలో తలదూర్చవద్దు. తీర్పులు చెప్పవద్దు. అందరూ బాగానే ఉంటారు. మీరు ఒక్కరే విరోధులవుతారు. అందుకే ఇటువంటి పనికి మాలిన కార్యక్రమాలు వద్దు. స్త్రీల సహాయ నిరాకరణలో మార్పు రాదు. వారితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు సమసిపోక, కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయలేరు. పనికిమాలిన ఐకమత్యం వల్ల మీరు ఒంటరివారవుతారు. జాగ్రత్త వహించండి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే వంగి ఉండడం ఇతరులు చేసిన ప్రతి దానికీ తల ఊపడం మీకు చేతకాదని తేల్చిపారేస్తారు. 'దైవానుగ్రహం ఉంటే, ధర్మం నావైపే ఉంటే నాకే విచారం లేదు. పనికి రాని వారి సహాయం అక్కరలేదని తెగతెంపులు చేసుకుంటారు. బెదిరింపులకు లొంగరు. కొంతమంది పెద్దలతో, సమాజంలో పరపతి కలిగిన వారితో విభేదాలు ఏర్పడతాయి. నిర్మొహమాటమైన మీ మాటలు, చేతలు, మిమ్మల్ని రక్షిస్తాయి. మీడియావల్ల మానసిక వేదనకు గురవుతారు. నిజమైన ప్రేమానురాగాలు కలిగిన వ్యక్తులను దూరం చేసుకున్నందుకు బాధపడతారు. వారికి ఇన్నాళ్ళు సహాయపడనందుకు ప్రతిగా వారికి తగిన న్యాయం చేస్తారు. ఇందువల్ల మీ వర్గం బలోపేతం అవుతుంది. ప్రతిష్టాత్మక విందులు, సదస్సులు నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. భగవంతుడిని కోరికలు అడిగే పద్ధతికి కూడా స్వస్తి చెబుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సారం కోరికలను చంపుకోవడమే అన్న కొత్త సూత్రం అవలంబిస్తారు. మీరు అడిగే ప్రశ్నలకు మీ భాగస్వాముల వద్ద సమాధానం ఉండదు. మోసానికి సాక్ష్యం, మోసమేనని అర్థమవుతుంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు. మరమ్మత్తులు చేయిస్తారు. కొంతమందికి ఉద్వాసన చెబుతారు. ఆఖరిక్షణంలో ఉద్యోగంలో బదిలీవేటు తప్పుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో సామాజిక పరిస్థితులు కలిసి వచ్చి కొంతఆర్థిక లబ్ది పొందుతారు. మీ స్నేహితులు చేసే ఋణాలకు మధ్యవర్తి సంతకం చేయవలసి వస్తుంది. గతంలో కొనుగోలు చేసిన పొలాలు అమ్మాలని మీపై వత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అమ్మకూడదని నిర్ణయించుకుంటారు. చెప్పుడు మాటలు మీ కుటుంబ సభ్యులపై తీవ్ర ప్రభావం చూపడం మీకు సమస్యగా మారుతుంది. శృంగార సంబంధాలకు సంబంధించిన పుకార్లు, షికార్లు చేస్తాయి. గతంలో కంటే భిన్నంగా ఉన్న మీ ప్రవర్తన, ఆలోచనా విధానం మంచి ఫలితం ఇస్తుంది. ప్రతిరోజూ నాగసింధూరం ధరించండి. కార్యాలయంలో ఆధిపత్య పోరు అధిగమవుతుంది. కొంతమంది ప్రవర్తన ఇష్టం లేకపోయినా భరించవలసి వస్తుంది. సమయం కోసం నిరీక్షిస్తారు. ఒక గ్రూప్‌ను విడదీసి కొంతమంది వ్యక్తులను మీ వైపు మలచుకుంటారు. మీరు అభిమానించిన వ్యక్తులు ఇబ్బందులలో పడడం

మానసిక వేదనకు కారణమవుతుంది. వారికి రహస్యంగా సహాయం చేస్తారు స్వయంకృతాపరాధాలు, పొరపాటు నిర్ణయాలు సంభవించకుండా జాగ్రత్త వహించండి.

జీవితంలో నెరవేరవనుకున్న కొన్ని ముఖ్యకార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు. ఆత్మీయులు, సన్నిహిత వర్గం, బంధువర్గం అధికమవుతారు. దగ్గరవుతారు. చిరునవ్వుల వెనుక దాగిన విషమనస్తత్వాలను గ్రహించలేరు. మీ పరపతి మీకు తెలియకుండానే దుర్వినియోగం అవుతుంది. మితిమీరిన ఆత్మ విశ్వాసం వల్ల నష్టపోతారు. వాస్తవ పరిస్థితులను బేరీజు వేయడంలో, నిర్ణయాలు తీసుకొనడంలో వెనుకటి చురుకుదనం లోపిస్తుంది. సంతాన పురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాలనిస్తుంది. విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. చాలాకాలం తర్వాత బంధాలు తెగిన వ్యక్తులతో తిరిగి సంబంధాలు ఏర్పడుతాయి. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వస్తుంది. నూతన వ్యాపారాలలో పెట్టుబడికి సరియైన సమయం కొరకు వేచియుంటారు. జీవిత భాగస్వామి పేరు మీద చేసే వ్యాపారం లాభిస్తుంది. నూతన కోణాలను జీవితంలో ఆవిష్కరించాలని ప్రయత్నిస్తారు. ఉన్నచోట నుండి కదలని వ్యక్తుల వల్ల అది సాధ్యం కాదు. వాళ్ళు మీతో కలిసిరారు. ఒంటరిగా చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. ఇతరుల తోడు లేకుండా ఏ పనీ చేయలేని మనస్తత్వం నష్టం,విమర్శలు తెచ్చిపెడుతుంది. న్యాయ నిపుణుల సలహాలు అవసరమవుతాయి. క్రిమినల్ కేసులకు సంబంధించి పరోక్షంగా ఇబ్బందులు ఎదురవుతాయి. మీ వర్గం, అనుచరులు చేసిన తెలివి తక్కువ పనులకు ఇలాంటి తంటాలు వస్తాయి. రాజకీయ రంగంలో మీకు ముఖ్యమైన వారు మీ ద్వారా సహాయం పొందిన వారు, కీలక సమయంలో తప్పుకుంటారు. ఇది దీర్ఘకాలిక విరోధాలకు దారితీస్తుంది. ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభాలు గడించడానికి మంచి అవకాశం వస్తుంది. అనుకున్న స్థాయిలో ధనం పెట్టుబడిగా మదుపు చేయలేక కొద్ది లాభాలతోనే సరిపెట్టు కుంటారు. సంతానం విద్య పరంగా, ఉద్యోగ పరంగా మంచి స్థితి సాధించడం జరుగుతుంది. చిన్న చిన్న విభేదాలను పట్టించుకోనట్లుగా నటించి శుభకార్యాలకు ఉన్న అడ్డంకులను తొలగిస్తారు. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులతో పోటీ పడాల్సివస్తుంది. విభేదాలు-బహిరంగ నినాదాలు సంభవం. మీ అభివృద్ధి చూసి ఓర్వలేని మీ మిత్ర వర్గం చేసిన నిర్వాకం తెలుసుకొని ఆశ్చర్యపోతారు. మీరు ఊహించిన వైపుగాక, మరో వైపు నుండి అదే స్వంత మనుషుల నుండి సమస్యలు రావడం జరుగుతుంది. మంచితనం నటించి ఈ రకమైన ఉపద్రవాల నుండి తాత్కాలికంగా బయటపడతారు. వ్యక్తిగత సామర్థ్యం పెంచుకోవాలని ఇతర భాషలు నేర్చు కుంటారు. క్రమశిక్షణతో కూడిన కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. ఇతరులపై అతిగా ఆధారపడకూడదని నిర్ణయించుకుంటారు. సమాజంలో ఎంతో కొంత మీ స్థాయి, కుటుంబ స్థాయి పెరుగుతుంది. ప్రజా సంబంధాలు ఉన్నత స్థాయి వ్యక్తులతో సంబంధాలు స్థిరపడతాయి.

గతించిన ఆత్మీయుల జ్ఞాపకాలు బాధిస్తాయి. ఆంతరంగిక వర్గంతో విభేదాలు, వృత్తి, ఉద్యోగాలలో సంకట స్థితి. ఏదో ఒక వర్గానికి కాపు గాయవలసిన స్థితి నుండి తప్పుకుంటారు. రెండు పడవలలో ప్రయాణించడం శ్రేయస్కరం కాదని తెలిసినా, ఇరువర్గాలతో సఖ్యతగా ఉంటారు. విలువైన వస్తువులు ఒంటరిగా కొనుగోలు చేయవద్దు. తొందరపడి అడ్వాన్సులు ఇవ్వవద్దు. విందులు, వినోదాలు అందరూ కలిసే పెళ్ళిళ్ళ సంబరాలలో తగిన స్థానం లభించక పోవచ్చు దీనిని అవమానంగా భావించి, బాధపడి కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ అంతశక్తివంతులుగా మీ వారసులను తీర్చిదిద్దుతారు. కొన్ని సందర్భాలలో పాత మిత్రులే ప్రధాన శత్రువులవుతారు. ప్రతి విషయంలోనూ శక్తివంతులైన వారితోనే పోటీ ఏర్పడుతుంది. కలసి వచ్చే ప్రతి విషయానికీ ఏదో ఒక రూపంలో పోటీ ఏర్పడుతుంది. మీ అంతర్గత విషయాలు, అంతర్గత రహస్యాలు తెలిసిన వారితో మెలగటం కష్టతరమవుతుంది. వివాదం లేని చోట కొత్త వివాదాలు, ఆధిపత్య పోరు అనివార్యంగా గోచరిస్తున్నాయి. సాంకేతికపరమైన సమస్యలను విజయవంతంగా ఎదుర్కొంటారు. మీరు ఇచ్చే వివరణ సక్రమంగా గోడకట్టినట్టు ఉంటుంది. మీమీద ఆరోపణలు చేసిన వారి నిజస్వరూపం బయటపడుతుంది. ఆర్థిక ఇబ్బందుల వల్ల మీకు ఇష్టం లేని, అంతగా ప్రాధాన్యం లేని పనులు చేస్తారు. ప్రతి విషయంలోనూ అతి జాగ్రత్త, అభద్రతా భావంతో వ్యవహరిస్తారు. ఇతరులకు మీరిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోలేరు. బంధుమిత్రులలో మీ పట్ల నమ్మకం తగ్గుతుంది. మీ సమస్యలను అధిగమించి ఇతరుల సమస్యలు తీర్చే స్థితిలో మీరుండరు. ఈ వాస్తవం ఎవరూ నమ్మరు. ప్రయోజనాల ప్రాతిపదికన శ్రమిస్తారు. మీకు మీరుగా గిరి గీసుకుని క్రమశిక్షణతో మీ కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. మీరు చాలా మందికి అర్థం కాని మనిషిగా మిగులుతారు. అబద్ధాలు, నమ్మక ద్రోహం విసుగు కలిగిస్తాయి. యాంత్రికంగా మీ పని చేసుకుపోతారు. బాధలు, భావాలు నైతిక బాధ్యతలు వృత్తి ఉద్యోగాలలో ఒడిదుడుకులు, సమన్యాయం అమలు కాకపోవడం ఇలా ఎన్నోవిషయాలు మనసులో దాచుకుని పైకి నిండుగా ప్రవహిస్తున్న గంగా ప్రవాహం వలె కనిపిస్తారు. బాధ్యతలు వైరాగ్యం ఒకే నాణానికి ఇరువైపుల వంటివని భావిస్తారు. “అర్జునుడిని రక్షించడానికి దేవేంద్రుడు కర్ణుని సహజ కవచ కుండలాలు అపహరించినట్టు” మీ వారిని రక్షించడానికి మీరు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. పుత్రసంతానం వల్ల కుటుంబానికి ప్రఖ్యాతి లభిస్తుంది. మీ వల్ల చాలా మందికి న్యాయం జరుగుతుంది. శాశ్వతమైన మంచి పనులు చేస్తారు. వారసులను పైకి తీసుకురావాలనే ఆలోచన కార్యరూపం దాలుస్తుంది. చిన్నచిన్న విషయాలకు తగాదాలు పెట్టుకుని సమాజంలో పరువు పోగొట్టుకునే మీ స్నేహిత వర్గం వల్ల నష్టం ఇబ్బందులు ఎదురవుతాయి. వారిని అదుపు చేయడంలో మీరు విఫలం అవుతారు. పొరపాటు సమాచారం నమ్మి ద్రోణాచార్యుని వలె తప్పుకుంటారు. స్థాయి తక్కువ మనుషులను ప్రోత్సహించారన్న అపఖ్యాతి మూటకట్టుకుంటారు. ఆత్మీయ వర్గంతో బంధుత్వాన్ని కలుపుకోడానికి ప్రయత్నాలు చేస్తారు. మీ నిర్ణయాలు కాస్త ఆలస్యంగా అమలవుతాయి. మీ పరిధిలో లేని పనులు చేయమని వత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్యగా మారుతుంది. తొందరపడకుండా సంయమనం పాటిస్తూ, ప్రతి విషయంలోనూ సమయం కోసం ఎదురుచూడండి. అప్పుడే మీకు విజయం లభిస్తుంది. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు మధ్యవర్తి ద్వారా సానుకూల పరచుకోగలరు. కొన్ని నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. విధి నిర్వహణలో సంతృప్తికరమైన ఫలితాలు సాధిస్తారు. ఆధునిక కాలానికి తగినట్టుగా మిమ్మల్ని మీరు మార్చుకోవడానికి మీ జీవనశైలిపై దృష్టి సారిస్తారు. ఇతరుల నుండి మీకు రావలసిన సమాచారాన్ని నేర్పుగా

**పరాక్రమవంతుని కన్నా అదృష్టవంతుడు గొప్పవాడు.**

తెచ్చుకుంటారు. వృత్తి రీత్యా మీకు తెలియని కొన్ని రహస్యాలు గమనిస్తారు. వైద్య విధానాలలో నూతన పద్ధతులు అవలంబిస్తారు. మీ ఓర్పు, సహనం మీకు మేలు చేస్తాయి. రాని బాకీలు, స్థిరాస్తి వ్యవహారాలు, అమ్మకాలు అనుకూల వాతావరణంలోనే ఉంటాయి. పరుగెత్తి పాలు త్రాగడం కన్నా! నిలబడి నీళ్ళు త్రాగడం మిన్న అన్న సూక్తిని గుర్తు తెచ్చుకుంటారు. ఖర్చులు అదుపు చేయడంలో విఫలమవుతారు. కొన్ని సందర్భాలలో మీకన్నా మీ సహోద్యోగులు అధికంగా లాభపడడం మీ ఆలోచనకు కారణమవుతుంది. వ్యవహారాలలో స్పష్టత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. అందరినీ ఒకే మార్గంలో నడిపించడానికి సన్నాహాలు సాగిస్తారు. అందరూ ఒకే మార్గంలో ఉంటేనే విజయాలు సాధించగలమని అందరికీ నచ్చచెబుతారు. ఈ వ్యూహం వల్ల మంచి అవకాశాలు ఎక్కువగా మీ వర్గమే దక్కించుకుంటుంది. ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. మీ మనసుకు తోచింది చేస్తారు. విలువైన వస్తువుల తనఖాలు విడిపిస్తారు. ఉద్యోగులు కార్యాలయంలో అధికారుల మెప్పు సాధించగలుగుతారు. కార్యాలయంలో సోమరిపోతులైన వారికి మీ ఉత్తర్వులు నచ్చవు. వృద్ధులు, పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తారు. ఆదర్శవంతమైన మార్గంలో సక్రమంగా నడుస్తున్న మీపై బంధువర్గం నుండి విమర్శలు వస్తాయి. ఇది ఎంతో బాధ కలిగించే అంశంగా మారుతుంది. మానవత్వం లేని వ్యక్తుల వద్ద ఎంత మొత్తుకున్నా ప్రయోజనం శూన్యమని ఆలస్యంగా గ్రహిస్తారు. దూరప్రాంతంలో ఉన్న మీ వారిని కొంతకాలం ఆర్థికంగా ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరిగినా వాటిని కొంతకాలం అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వారి జోక్యం అధికమవుతుంది. పోటీ పరీక్షలు బాగా కలిసి వస్తాయి. అంతరాత్మ ప్రభోదానికి వ్యతిరేకంగా కొంతకాలం ఇష్టం లేని వ్యక్తులతో కలిసి పని చేయవలసి వస్తుంది. అక్కడ కూడా మీ ప్రతిభ, శక్తి సామర్థ్యాలు గుర్తింపునకు నోచుకుంటాయి. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి, ఆర్థికంగా మీ స్థాయిని పెంచుకోవడానికి, ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అవసరమైన ధనం కోసం కొన్ని సిద్ధాంతాలను పక్కన పెట్టవలసి వస్తుంది. ఉద్యోగ సంబంధమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. గతంలో మీరిచ్చిన చేబదుళ్లు వసూలు కాక పోగా, వాటి స్థానంలో తగవులు, చేదు అనుభవాలు ఎదురవుతాయి. విరక్తి కలిగిన ఆ ధనాన్ని మీరే వదులుకుంటారు. పుకార్లు, గాలి కబుర్లు ఆధారంగా మీ ఇంట్లో వారి వత్తిడి మేరకు కొన్ని నిర్ణయాలు తీసుకుని నష్టపోవలసి వస్తుంది. ఇతరులు పేరు మీద మీరు చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. పశువుల పెంపకం, డెయిరీ, ఔషధ సంబంధమైన కొన్ని వ్యాపారాలు, మద్యం వ్యాపారం ఈ రాశి వారికి లాభాలు తెచ్చి పెడతాయి. లక్కీ డ్రాలు, ఫైనాన్స్ స్కీమ్‌లకు దూరంగా ఉండండి. వివాహాది శుభకార్యాలు ఘనంగా చేశామన్న సంతృప్తి కలుగుతుంది. ఇష్టమైన విద్యను అభ్యసించినందుకు మానసిక సంతోషం కలుగుతుంది. ప్రతి రోజు సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి. అష్టమూలికా తైలంతో నిత్యం దీపారాధన చేయండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**తులారాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. ఆర్థిక, విద్య, వ్యాపార రంగాలు బాగున్నాయి. రాజకీయ జీవితం బాగుంటుంది. ప్రతిష్ఠాత్మక ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. జీవితంలో ఒక ముఖ్యమైన వ్యక్తితో ఉన్న అనుబంధం శాశ్వతంగా, చట్టపరంగా దూరమవుతుంది. ఎన్ని ఉన్నా ఏదో ఒక లోటు మిమ్మల్ని బాధిస్తుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి కాలం అనుకూలంగా ఉంది. సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. బంధువులతో ఏర్పడిన విభేదాలు, అసూయా ద్వేషాలు ఇబ్బంది కలిగిస్తాయి. నూతన వస్త్రాలు, అభరణాలు తరచుగా కొనుగోలు చేస్తారు. రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ లాభిస్తాయి. బ్యూటీ పార్లర్, అలంకార వస్తు సామాగ్రి విక్రయాలు, పూజా సామాగ్రి అమ్మకం అనుకూలిస్తాయి. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ ప్రయత్నాలు ఫలిస్తాయి. చిక్కు సమస్యలు ఏర్పడినా, ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో వాటిని ఎదుర్కొంటారు. కళా సాంస్కృతిక రంగాలలో మీ ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ప్రభుత్వ సంబంధ అవార్డులు లభిస్తాయి. సంతానానికి సంబంధించిన కొన్ని విషయాలలో కఠినంగా వ్యవహరించండి. ద్విచక్ర వాహనాలు కొని పెట్టవద్దు. మీపై నిరాధారమైన ఆరోహణలు, నిందలు వస్తాయి. వీటి వల్ల ఇబ్బంది లేకపోయినా తాత్కాలికంగా మీ ప్రాధాన్యతలు తగ్గించుకుంటారు. అనుకున్న వ్యక్తితో వివాహం జరుగుతుంది. కలలో కూడా ఊహించని ప్రతిష్ఠాత్మక విశ్వ విద్యాలయంలో సీటు లభిస్తుంది. సాంకేతిక, వైద్య విద్యలలో రాణిస్తారు. కీలక సమయంలో కుటుంబాన్ని ఆదుకుంటారు. మీ కుటుంబంలో ఇతరుల జోక్యాన్ని మీరు అరికడతారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులవుతారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దొంగ స్వామీజీల వల్ల నష్టపోయే అవకాశముంది. జాగ్రత్త వహించండి. మీ పేరు మీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు బాగుంటాయి. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇ.ఎన్.టి సమస్యలు, కీళ్ళ నొప్పులు బాధించవచ్చు. పురుషులతో సమానమైన హక్కు కోసం పోరాడతారు. పురుషాధిక్యతను అంగీకరించరు. ఆధ్యాత్మిక, సేవా కేంద్రాలకు విరాళాలిస్తారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. మంచి మనోబలం, మనో నిబ్బరం కలిగి ఉంటారు. చిన్నచిన్న విషయాలకు క్రుంగిపోరు. విద్యాపరంగా సహోదర, సహోదరీ వర్గాన్ని ప్రోత్సహిస్తారు. మీ పేరు మీద ఉన్న భూమిని అమ్మడానికి మీరు ససేమిరా అంగీకరించరు. పూల మొక్కల పెంపకం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. మీ సహాయ సహకారాలతో వివాహాది శుభకార్యాలు నెరవేర్చగలుగుతారు. ప్రతి రోజు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ దేవిని పూజించండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఇంద్రాణి రూపును మెడలో ధరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**

# 2015-2016 లో వృశ్చికరాశి ఫలితములు

| ఆదాయం - 14 | వ్యయం - 14 | రాజ - 3 | అవ - 1 |
|---|---|---|---|

**విశాఖ 4వ పాదము, అనూరాధ, 1, 2, 3, 4 పాదములు, జ్యేష్ఠ 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఆర్థికంగా ఎదుటి వారికి సహాయం చేయడం కూడా సమస్యలకు కారణం అవుతుంది. మనోహరమైన సుందర ప్రదేశాలు సందర్శించాలన్న మీ కోరిక నెరవేరుతుంది. పనికి మాలిన వారిని గొప్పవారిగా నమ్మడం మీకు ఇబ్బందిగా మారుతుంది. ఆహార, లోహపు వ్యాపారులకు, రెడీమేడ్ దుస్తుల వ్యాపారులకు, వైద్యులకు, చార్టెడ్ అకౌంటెంట్లకు, ఫైనాన్స్ వ్యాపారులకు, హోటల్ వ్యాపారులకు, మత్స్య వ్యాపారులకు, పాల వ్యాపారులకు, పబ్లికేషన్స్ వారికి, మందుల షాపుల వారికి, పాదరక్షల వ్యాపారులకు అనుకూలమైన కాలం. ఆయుర్వేద వైద్యానికి, మహర్దశ. ఆయుర్వేద వైద్యుల పరిస్థితి బాగుంటుంది. హోమియోపతి వైద్యులకు కాలం అనుకూలంగా ఉంది. ప్రతి చిన్న విషయానికి ఆటుపోట్లు ఎదురైనా చివరికి విజయవంతమైన ఫలితాలే వస్తాయి. మీ విజయాన్ని, సామర్థ్యాన్ని చూసి మనస్ఫూర్తిగా సంతోషించే వారు తక్కువ. మీరు సాధించిన ఉన్నత స్థితి చూసి సంతోషించే ఒక్క ఆత్మీయుడు కూడా లేకపోవడం మీ మనోవేదనకు కారణమవుతుంది. భగవంతుని సంకల్పాన్ని మానవుడు ఎప్పటికీ ఊహించలేడని, ఎదుర్కోలేడనే వైరాగ్యం కలుగుతుంది. ద్విచక్ర వాహనం కొనవద్దు. నడుపవద్దు.

పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల చిక్కులు తప్పక పోవచ్చు. ఇన్సూరెన్స్ విషయంలో అశ్రద్ధ ఎంతమాత్రం పనికి రాదు. పేర్లు, అడ్రసులు పొరపాటు వల్ల మీకు అందవలసిన సమాచారం ఆలస్యం అవుతుంది. అవసరం లేక పోయినా గృహంలో కొన్ని మార్పులు చేస్తారు. మీ ద్వారా సమస్త సలహాలు తీసుకొని సమాజంలో మీ స్థాయికి చేరిన వాళ్ళు, మీకు ఉపయోగపడే సలహాలు గాని, సమాచారం గాని రవ్వంత తెలియజేయరు. వాళ్ళకు నష్టం లేకున్నా మీకు మంచి జరగకూడదన్నదే వాళ్ళ సిద్ధాంతం. నమ్మక ద్రోహులకు మంచి గుణపాఠమే చెబుతారు. మధ్యవర్తిత్వాలకు, రాజీ ప్రయత్నాలకు ముఖ్యంగా మీకు సంబంధం లేని వాటికి దూరంగా ఉండండి. మూర్ఖులు, మారని మనుషుల గురించి ఆలోచన చేసి, పాకులాడి మీ సమయాన్ని వృథా చేసుకోవద్దు. శుభకార్యాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి. చివరి నిముషంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందరి అభిప్రాయాలు తీసుకొని చేయండి. నైతిక బాధ్యతలు తీరతాయి. విరోధాలు మిగులుతాయి. మోసపూరిత మనస్తత్వం కలిగిన వారి మాటలు, నమ్మి నష్టపోతారు. విందులు, వినోదాలలో అపశృతులు ప్రతిష్టను దెబ్బతీస్తాయి. ప్రయోజనాల కొరకు ఇష్టంలేని, స్థాయిలేని వ్యక్తులతో కలిసి పని చేయవలసి వస్తుంది. ప్రేమ వివాహాల విషయంలో తొందర పడి సలహాలు ఇవ్వొద్దు. పూర్వీకుల స్థిరాస్తుల విషయంలో కొన్ని కొత్త సంగతులు వెలుగు చూస్తాయి. క్రీడా, సాంస్కృతిక, కళా రంగాలకు చెందిన విషయ వ్యవహారాలు మీకుటుంబానికి అనుకూలిస్తాయి. ఆకర్షణీయమైన స్కీమ్స్‌లో చేరవద్దు. అన్ని విధాలుగా మంచి స్థానంలో ఉన్న వాళ్ళు ఏమీ లేదని ప్రతీసారి మీ అభివృద్ధిని చూసి ఏడుస్తుంటారు. అలాంటి వాళ్ల వల్ల ముప్పు పొంచి ఉంది, వాళ్ళను దూరంగా ఉంచండి. ముఖ్యకార్యక్రమాలు పూర్తి అయ్యాక వాటి వివరాలు తెలియజేయండి. ముందుగా ఎవ్వరికీ మీ వ్యూహం చెప్పవద్దు. ప్రభుత్వ పరంగా రావలసిన బిల్లులు, ప్రయోజనాలు, ఆలస్యం అవుతాయి. సంబంధం లేని విషయాల కారణంగా మీ ఆర్థిక ప్రయోజనాలు కొంత కాలం నిలిచిపోతాయి. విద్యా సంబంధమైన విషయాల్లో కొన్ని మార్పులు అదనపు అర్హతలు అవసరమవుతాయి. పాత రికార్డులతో పని బడుతుంది. కొన్ని సందర్భాలలో అర్హతలు ఎక్కువ కావడం వల్ల అవకాశాలు జారిపోవడం జరుగుతుంది. కొన్ని అవకాశాలకు మీ అర్హతలు తక్కువ అవుతాయి. ఇది కొద్ది కాలం మాత్రమే ఇబ్బంది పెడుతుంది. మీ మనసు సంతృప్తి కలిగే పని-ఉద్యోగం ఎట్టకేలకు లభిస్తాయి. ఒక స్త్రీ మనస్తత్వ ఆంతర్యం మీకు అర్థం కాక ఆలోచనకు దారి తీస్తుంది. సమాజ భీతిలేని వ్యక్తుల వల్ల మీరు ఇబ్బంది పడతారు. నడ మంత్రపు సిరి మనుషుల్లో ఇంత మార్పు తెస్తుందా అని ఆశ్చర్యపోతారు. అసహ్యించు కుంటారు. కొంతమంది వ్యక్తులకు కళ్ళు తెరిపించడానికైనా ఆర్థిక స్థాయి సాధించి తీరాలని గట్టిగా తీర్మానించుకుంటారు.

రాజకీయ జీవితం బాగుంటుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకుంటారు. రాజకీయ పైరవీలు కలిసి వస్తాయి. నూతన బాధ్యతలు కొన్ని మీపై పడతాయి. మీ సమర్థతకు అగ్నిపరీక్షలు ఎదురవుతాయి. సమస్యలను చూసి పారిపోవడానికి, వదిలించుకోవడానికి మీకు స్వేచ్ఛ ఉండదు. అస్త్ర సన్యాసం చేసే అవకాశం ఉండదు. సమస్యలకు ఎదురొడ్డి పోరాడవలసిందే. సమాజంలో ప్రతిష్టను పెంచే ఒక ముఖ్యమైన బాధ్యత, ఉద్యోగం లభిస్తుంది. సంసార జీవితంలో ఒడిదుడుకులు ఇబ్బంది పెడతాయి. ఎంత చెప్పిన వినని మూర్ఖులను బాగు చేసే ప్రయత్నాలు చేసి విసిగిపోతారు. బలీయమైన విధివ్రాతను మార్చలేమని గ్రహిస్తారు. సువర్ణ ఆభరణాలు, గృహం ఏర్పరచుకోగలుగుతారు. గతంలో బ్యాంక్ నుండి తీసుకున్న ఋణాలను చాలా వరకు తీర్చి వేస్తారు. ఆర్థిక క్రమశిక్షణ కఠినంగా అమలు చేయాలని, ఖర్చులను అదుపు చేయాలని గట్టిగా ప్రయత్నిస్తారు. అనుకోని ఖర్చులు వచ్చి

పడతాయి. సంతాన పురోగతికి అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. ఆర్థిక భారాన్ని మోయడానికి వివిధ మార్గాలు అన్వేషిస్తారు. స్థలాల లీజుల వల్ల కొంత లాభం పొందుతారు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులలో ధనం కన్నా మంచి పేరు వస్తుంది. మీ వ్యాపార సంస్థలకు గుడ్‌విల్ పెరుగుతుంది. ఇన్సూరెన్స్ చేయడం వంటి కొన్ని ముఖ్యమైన పనులు నిర్లక్ష్యం చేయకండి. ప్రభుత్వ సంబంధమైన లీజులు, రెన్యువల్స్ లాభిస్తాయి. లంచాలు ఇచ్చి కొన్ని ముఖ్యమైన పనులు పక్కన బెట్టుకుంటారు. చాలా సందర్భాలలో మీ మనస్సాక్షికి విరుద్ధంగా ప్రవర్తిస్తారు. ప్రయోజనాలు వదులుకోవడానికి ఇష్టం లేక ఈ విధంగా చేస్తారు. స్వతంత్ర అభిప్రాయాలు, నిర్ణయాలు, నియమాలు సిద్ధాంతాలు ఏమాత్రం పనికి రావని భావిస్తారు. మీలో వచ్చిన ఈ మార్పుకి మీకే ఆశ్చర్యం కలుగుతుంది. కాలం త్వరగా దొర్లిపోతున్నట్టు తోస్తుంది. జన్మరాశి, ద్వితీయరాశులలో సంచరించే శని గ్రహ ప్రభావం, తొమ్మిది పది స్థానాలలో సంచరించు గురు గ్రహ ప్రభావం, పంచమంలో సంచరించు కేతు గ్రహ ప్రభావం, ఏకాదశంలో సంచరించు రాహు గ్రహ ప్రభావం, గురు శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి.

జీవనాధారమైన వ్యాపార ఉద్యోగాలకు కొంతకాలం ఇబ్బంది కలుగుతుంది. వచ్చిన సమస్యలన్నీ పరిష్కరించుకుంటారు. మీకు అపకారం చేస్తున్న దుర్మార్గులైన అధికారులు స్థానచలనం (బదిలీ) చెందుతారు. ప్రశాంత వాతావరణం ఏర్పడుతున్న సమయంలో కుటుంబ రాజకీయాలు ప్రశాంత జీవితానికి ఆటంకంగా మారతాయి. ఆరోగ్యం కోసం, మందుల కోసం ఎక్కువ ఖర్చు చేస్తారు. స్థిరాస్తులను కాపాడుకోవడానికి అధికంగా శ్రమిస్తారు. మీరు కలలు కంటున్న స్వగృహయోగ్యత సఫలమవుతుంది. మధ్యవర్తి సంతకాలు చేయడానికి నిరాకరిస్తారు. గత అనుభవాలే ఇందుకు కారణం. వివాహాది శుభకార్యాలలో పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ఇది అనుకూల సంవత్సరం. మీమీద ఉన్న బాధ్యతలు నెరవేర్చుకోగలుగుతారు. దైవానుగ్రహం ఉంది. విడిపోయిన బంధాలు కలపడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. కొంతమంది విడిపోవడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. మహోన్నతమైన ఆశయాలు కలిగి సంఘంలో పేరు ప్రఖ్యాతలు కలిగిన పెద్ద మనుషులు మీ విషయంలో అధైర్యంగా ప్రవర్తించడం మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. మనుషులు ఇలా కూడా ప్రవర్తిస్తారా? అని ఆశ్చర్యపోతారు. పైపై మెరుగులు చూసి మనుషులను అంచనా వేయడం తప్పని గ్రహిస్తారు. డిపార్ట్‌మెంటల్ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులవుతారు. కార్యాలయంలో ప్రతిష్ఠ నిలబెట్టుకుంటారు. రాజకీయంగా సంప్రాప్తించిన పదవిలో పెద్దగా ప్రయోజనాలు కలుగలేదని ఆశాభంగం కలుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని నిర్ణయించు కుంటారు. క్రమబద్ధమైన పూజా విధానం వలన ప్రశాంతత, కార్యసాధన కలుగుతుందని నమ్మకం కలుగుతుంది. ఇంట్లో జరిగే పొరపాట్లు బయటకి తెలియకుండా, ముఖ్యంగా సంతానం వల్ల వచ్చే ఇబ్బందులు రహస్యంగా ఉంచుతారు. మీడియావల్ల, ప్రచార సాధనాల వల్ల ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ నష్టపోతారు. కళారంగంలో రాజకీయాల వల్ల విదేశీ అవకాశాలను తిరస్కరిస్తారు. వాహనం కొనుగోలు విషయమై ఇంట్లో భిన్నమైన చర్చలు సాగుతాయి. అనుభవంతో చెప్పిన మాటలు పిసినారి తనంగా భావించబడతాయి. మానసిక, శారీరక, వత్తిడి అధిగమించడానికి విందు, వినోద కార్యక్రమాలలో అప్పుడప్పుడు పాల్గొంటారు. కనపడకుండా పోయిన ముఖ్యమైన కాగితాలు తిరిగి చేతికి వస్తాయి. మనసులో బాధలు, కుటుంబంలో సమస్యలు ఉన్నా పైకి గంభీరంగానే కనిపిస్తారు. మీ ఆంతరంగిక జీవన విధానం ఆ భగవంతునికి తప్ప మరొకరికి తెలియదు. రాత్రిపూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. గతంలో పెట్టిన పెట్టుబడులు కొంత ఆందోళనకు దారి తీస్తాయి. వ్యాపారం మార్చాలనే ఆలోచనలు కలుగుతాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. నూతన ఆరోగ్య సూత్రాలు పాటించి మేలు పొందుతారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. వైరల్ జ్వరాల వల్ల ఇబ్బందులు కలుగుతాయి. స్వంత రహస్యాలు చేరవేస్తున్న దుష్టశక్తుల్ని పట్టుకుంటారు. తగిన గుణపాఠం చెబుతారు. ఎవరిని నమ్మి మనస్సులోని విషయాలు చెప్పాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరుల ఆస్తులకు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పత్రాలు మీరు కొంతకాలం దాచి పెట్టవలసి వస్తుంది. అందుకు ఆదుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఇలాంటి వ్యవహారాలు మీకు ఇష్టం లేకపోయినా ఒప్పుకుంటారు. వ్యవహార సంబంధమైన విషయాల్లో కఠినంగా ప్రవర్తించలేరు. సామాజిక సేవా సంస్థలలో మీరు గౌరవనీయమైన పదవి నిర్వహిస్తారు.

వ్యవసాయ సంబంధమైన విషయాలు నిరాశకు గురి చేస్తాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. స్థాన చలనం షాపులు, ప్రదేశాలు మార్చడం కొందరి విషయంలో సంభవం. సంప్రదాయబద్ధమైన శుభకార్యాలు పూర్తి చేస్తారు. బ్యాంక్‌ల నుండి డబ్బు డ్రా చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండండి. వ్రతాలకు, పూజలకు, ఆధ్యాత్మిక పర్వదినాలకు, పుట్టిన రోజులకు, పెళ్ళిరోజులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. ఖర్చులకు వెనుకాడరు. ఫైనాన్స్ వ్యాపారులకు కాలం అనుకూలంగా లేదు. మీరు చేపట్టిన కొన్ని కార్యక్రమాలు సఫలం కాకపోవడంతో వైరాగ్యం ఆవరిస్తుంది. ధైర్యంగా ఉండండి. మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కోగలుగుతారు. కర్ణుడు ప్రయోగించిన నాగాస్త్రం విఫలమైనా అర్జునుడి కిరీటాన్ని నాశనం చేసింది. కర్ణుడు ధైర్యం కోల్పోలేదు. కర్మసిద్ధాంతాన్ని అనుసరించాడు. ఇహంలో సాధించలేనిది పరంలో సాధించాడు. ఏదో ఒక విషయంలో అపజయం ఎదురైనా నిరాశ చెందవద్దు. మొండిగా పోరాడితే అనుకూల ఫలితాలు అవే వస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది.

మనోల్లాసం కలుగుతుంది. సన్నిహితుల మధ్య, బంధువుల మధ్య ఏర్పడిన వివాదాల్లో మీరే మధ్యవర్తిత్వం చేయవలసి వస్తుంది. ఇది మీకు చాలా ఇబ్బందికరమైన విషయంగా మారుతుంది. ఆత్మీయుల మధ్య తీర్పులు చెప్పడానికి తెప్పించుకునే మార్గాలు వెతుకుతారు. తప్పు ఎవరిదో తెలిసినా నిజం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. విద్యా సంబంధ విషయాల్లో సంతాన పురోగతి బాగుందన్న వార్తలు మీకు కొండంత ధైర్యాన్నిస్తుంది. చిరకాల ప్రత్యర్థులైన వ్యక్తులు తిరిగి అధికార స్థానంలోనికి రావడం మీకు ఇబ్బందికరంగా మారుతుంది. ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. అన్నీ కట్టుదిట్టం చేస్తారు. నమ్మక ద్రోహులకు తగిన గుణపాఠం చెబుతారు. దివారాత్రులు శ్రమించి ప్రిపేరయిన పోటీ పరీక్షలు వాయిదా పడడం నిరాశకు గురి చేస్తుంది. రిక్రూట్‌మెంట్ కుంభకోణాల వల్ల ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ నష్టపోతారు. పూలతోటలు, పండ్ల తోటల యజమానులకు అనుకూల కాలం. ఔషధ మొక్కలు పెంచే వారికి (మామిడి మినహా) కూడా కాలం అనుకూలంగా ఉంది. ఏదో ఒక సామాజిక వర్గానికి మీరు అనుకూలమని నిందలు వస్తాయి. మీకు లేని ఉద్దేశాలు ఆపాదించబడతాయి. ఇలాంటి ఆరోపణలు లెక్కచేయకుండా అంతరాత్మ ప్రబద్ధం ప్రకారం మీ పని మీరు చేసుకువెడతారు. నిందలు, పుకార్లు మీమీద ప్రభావం చూపించలేవు. నీళ్ళ వ్యాపారం చేసే వారికి, విద్యాసంస్థల వారికి ప్రభుత్వ అనుమతి పత్రాలు లభించక వేచి ఉంటారు. మీరు అభిమానించే మిత్రులకు, మీకు అండగా ఉండే వారికి మంచి రోజులు వస్తాయి. పదవులు లభిస్తాయి. ఇది మీకు ఊరట కలిగించే అంశంగా మారుతుంది. సామాజిక సహజీవనంలో ఉన్న ఎత్తుపల్లాలను, లోపాలను గ్రహిస్తారు. ఊహాలోకాలలో విహరించే కన్నా వాస్తవ జీవితంలో ఉపయోగపడే పనులు చేయాలని గట్టిగా నిర్ణయించుకుంటారు. ఉద్యోగపరంగా మీకు రావలసిన ప్రమోషన్, సౌకర్యాలు పోరాడి సాధించుకుంటారు. విలాసవంతమైన జీవితం కన్నా ప్రశాంతమైన సాధారణ జీవితం మేలని భావిస్తారు. ఆడంబరాలకు దూరంగా ఉంటారు. విందులు, వినోదాల్లో పరిచయమైన వ్యక్తులు నష్టం కలిగిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో మీలో ఈ మార్పులు వస్తాయి. గృహ మరమ్మత్తుల కోసం అధికంగా ధనం వెచ్చిస్తారు. దీర్ఘకాలిక రోగాలు తగ్గుముఖం పడతాయి. నూతన ఆరోగ్య సూత్రాలు, యోగా వంటివి చెప్పుకోదగిన ఫలితాలు ఇవ్వవు. ప్రచారంలో ఉన్న ఆరోగ్య పరికరాలు కొని మోసపోతారు. వస్త్ర వ్యాపారులకు రొటేషన్ తక్కువగా ఉన్నా, లాభాలు బాగుంటాయి. నైట్ డ్యూటీ జాబ్స్ చేసే వారికి ప్రతికూల కాలం. ఉద్యోగస్తులు కార్యాలయంలో ఎంత పని చేసినా సూటిపోటీ మాటలతో హింసించే అధికారుల వల్ల విసిగిపోతారు. ఫర్నిచర్ వ్యాపారులకు గిరాకీ బాగున్నప్పటికీ వర్కర్స్ దొరకకపోవడం వల్ల ఇబ్బందులు పడతారు. మీరు అభిమానించే పెద్దల పేరు మీద కొన్ని కార్యక్రమాలు చేస్తారు. జీవించి ఉండగా వారు మీకు చేసిన సహాయాన్ని గుర్తుకు తెచ్చుకుంటారు. అమాయకులైన కొందరిని దుర్మార్గులు మోసం చేస్తుంటే, మీరు న్యాయ సహాయం చేస్తారు. వారికి అండగా నిలబడతారు. యూనియన్‌లో మీ పేరు ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. పోటీ వర్గం పోరాటం ఒక నాటకమని నిరూపిస్తారు. మీలో అంతర్గతంగా ఉన్న పోరాట పటిమ, పట్టుదల, ప్రతీకారేచ్ఛ ఎలా ఉంటాయో సమాజానికి తెలిసి వస్తుంది. మిమ్ములను తక్కువగా అంచనా వేసిన వాళ్ళు డీలా పడతారు. అనంతమైన కాలచక్రంలో ఎంతోమంది అసామాన్యులై వెలుగొందుతున్నారు. ప్రఖ్యాతి వహిస్తున్నారు. అదే స్థాయి మనం ఎందుకు సాధించకూడదు. అన్న కోరిక మీలో బలపడుతుంది. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటారు. కఠినమైన సవాళ్ళు ఎదుర్కోవడానికి మానసికంగా స్థిరపడతారు. మీలో వచ్చిన ఈ మార్పు చాలామంది సంతోషానికి కారణమవుతుంది. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు పడతారు. ప్రతి చిన్న సమస్యని రాజకీయ పలుకుబడితో గానీ, అధికారంతో గానీ పరిష్కరించవలసిన దిక్కుమాలిన కాలం దాపురిస్తుంది. భవిష్యత్తుని గాలికి వదిలి వేసి గత వైభవాలను నెమరు వేసుకునే మీ ఆత్మీయవర్గం వైఖరి మీకు ఆగ్రహం కలిగిస్తుంది. గతం గురించి చెప్పినవారు, వర్తమానంలో ఏమీ చేయలేరని మీ భావన. కాలేజీలలో, స్కూళ్ళలో జరిగే సంఘటనలు మీకు మనస్తాపం కలిగిస్తాయి. నిరుద్యోగులు తరచూ ఉద్యోగాలు మారవలసిన పరిస్థితి ఉంటుంది. తాత్కాలికంగా లభించే పార్ట్‌టైమ్ జాబ్‌లు అంత సంతృప్తి కలిగించవు. విసుగువిరామం లేకుండా పోటీ పరీక్షలలో విజయం కోసం కృషి చేస్తారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం ధరించాలి. ప్రేమ వివాహాలు జీవితంలో వివాదాస్పదం అవుతాయి. సంసారం సౌఖ్యవంతంగా ఉండదు. మోసకారి మాటలు విని నష్టపోతారు. నిర్మాణంలో ఉన్న లోపాలను, నాసిరకం కట్టడాలను సరైన సమయంలో పసిగట్టి చర్యలు తీసుకుంటారు. సంఘంలో అంతగా పేరు ప్రతిష్టలు లేని వారితో కలిసి నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపారంలో వారు భాగస్వాములని తెలియకుండా జాగ్రత్త వహిస్తారు. కొన్ని సందర్భాలలో భార్యాభర్తల మధ్య విభేదాలు వస్తాయి. సర్దుకుపోవడమే చాలా మంచిది. ఇప్పటికే కోర్టులో ఉన్న వివాదాలు మీకు అనుకూల తీర్పుతో వస్తాయి. ఏ పరిస్థితులు ఎలా ఉన్నా, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా దైవానుగ్రహంతో చాలా సమస్యలు జయించి విషయాలు చక్కబెడతారు. శుభకార్యాలు విశేషించి పునర్వివాహ ప్రయత్నాలు సఫలీకృతం కావడం మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం సర్వదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**వృశ్చికరాశి స్త్రీలకు ప్రత్యేకం -** వృశ్చికరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. కళా సాంస్కృతిక రంగాలలో మంచి గుర్తింపు లభిస్తుంది. మీ చిన్ననాటి జ్ఞాపకాలు, చేదు అనుభవాలు మీ బిడ్డలకు చెబుతారు. మారుతున్న సమాజంలో విష సంస్కృతికి ఆకర్షితులు కావద్దని గట్టిగా చెబుతారు. అవివాహితులకు వివాహకాలం. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి తాత్కాలిక ఉద్యోగాలు చేసే వారికి ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. పిల్లలకు ద్విచక్ర వాహనం ఎంత మాత్రం కొని పెట్టరాదని నిర్ణయించుకుంటారు. భార్యాభర్తల మధ్య విభేదాలున్నా ఆర్థిక విషయాలలో మాత్రం ఏకాభిప్రాయం ఉంటుంది. చాలామందికి మీ సంపాదన మీదే తప్ప మీమీద మమకారం లేదని గ్రహించండి. ఉన్నత స్థానంలోని వ్యక్తులు మీతో కూడి వస్తారు. అలంకార సంబంధమైన వ్యాపారాలు బాగుంటాయి. వ్యాపార విస్తరణకు విశేషంగా కృషి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఆత్మీయులైన కొంతమంది వ్యక్తులతో విడిపోవడం అనివార్యంగా తోస్తుంది. మరో జీవితం ప్రారంభించాలన్న కోరిక కలుగుతుంది. ఓ వ్యక్తిని హింసించే అధికారం ఎవరు ఎవరికి ఇచ్చారన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగులుతుంది. పరాయమ్మకన్న బిడ్డను స్వంతబిడ్డల వలే ఆదరించిన స్త్రీ మూర్తుల గురించి వినడమే తప్ప చూడలేకపోవడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. సహోదర, సహోదరీ వర్గానికి ఆర్థికంగా సహాయపడతారు. ఆర్థికపరమైన ఒడిదుడుకులు పెద్దగా ప్రభావం చూపించవు. ఋణాలు చేయడం, తీర్చడం వంటివి జరుగుతుంటాయి. కార్యాలయంలో చిల్లరమల్లర రాజకీయాలు మీకు చికాకు కలిగిస్తాయి. వయసుతోపాటు సంస్కారం రాదని గ్రహిస్తారు. ఇతరుల మీద ఆధారపడి జీవించకుండా స్వతంత్రంగా ఉండాలన్నది మీ భావన. ఇందుకు సంబంధించి మీరు చేసే కృషి ఫలిస్తుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో గట్టి పోటీ ఎదుర్కోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. లాభాలు, ప్రయోజనాలు సాధారణంగా ఉంటాయి. విద్యా సంబంధ విషయాలు బాగున్నాయి. ఉన్నత విద్యను అభ్యసించగలుగుతారు. విదేశీయాన యోగ్యత కూడా ఉన్నది. మెరిట్ మార్కులు వస్తాయి కానీ సంతృప్తి ఉండదు. జీవితంలో ఒక ముఖ్యమైన విషయానికి సంబంధించి ఒక స్వతంత్ర నిర్ణయం తీసుకుంటారు. అందువలన కుటుంబ సభ్యులకు మనస్తాపం కలుగుతుంది. ఇతరులు నమ్మి మీకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. సంవత్సర ద్వితీయార్థంలో విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. స్వగృహం నిర్మించుకోవాలనుకునే మీ కోరిక నెరవేరుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. కోర్టు తీర్పులు అనుకూలంగా ఉంటాయి. సంతానం వల్ల చిక్కులు, చికాకులు ఏర్పడతాయి. ఎంతకీ మారనటువంటి మొండి వ్యక్తులతో విసిగిపోతారు. తెంచుకుందామన్నా తెంచుకోలేని బంధంగా మారుతుంది. పోనీ సర్దుకుపోదామనుకుంటే పరిస్థితులు అనుకూలించవు. చాలా విషయాలలో దైవానుగ్రహమే ముఖ్యమని భావిస్తారు. దైవంమీదే భారం వేస్తారు. ప్రేమ వివాహాలు విఫలమవుతాయి. ప్రతి రోజు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఈ రాశివారు ఈ సంవత్సరం శక్తిరూపును మెడలో ధరించడం చెప్పదగిన సూచన. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణ చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారుచేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

# 2015-2016 లో ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం - 2 | వ్యయం - 8 | రాజ - 6 | అవ - 1 |
|---|---|---|---|

మూల 1, 2, 3, 4 పా॥లు, పూర్వాషాఢ 1, 2, 3, 4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదాల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, ధా, భా, ద, భే" అను అక్షరములను తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.

## 2015-2016 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి -** ధనుస్సురాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. విదేశీయాన ఖర్చులకు, విద్యా సంబంధ విషయానికి, పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ మొత్తంలో ధనం ఖర్చు చేస్తారు. మీరు చేస్తున్నది మంచికో, చెడుకో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. సంతానం కుటుంబ సభ్యుల కోరిక కాదనలేక ఆర్థికభారం మోస్తారు. ఆరోగ్య వృద్ధికి కూడా ధనం ఖర్చవుతుంది. వీటన్నింటినీ భరించడానికి కావలసిన ధనం ఎప్పటికప్పుడు సర్దుబాటు కావడం విశేషం. కొన్ని అఖండమైన విజయాలు మీ స్వంతం చేసుకుంటారు. మధుర క్షణాలు మరువలేరు. సమాజంలో పరువు ప్రతిష్ఠ పెరుగుతుంది. మీ ఉన్నతి చూసి సంతోషించడానికి ముఖ్యమైన వ్యక్తి లేకపోవడం మీ మానసిక వైరాగ్యానికి దారి తీస్తుంది. సామాజికంగా, రాజకీయంగా వచ్చే మార్పులు మీ మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. వ్యవసాయానికి అనుకున్న ప్రతిఫలం లభించదు. అమ్మకుండా ఉంచిన ఆస్తులు కొండంత అండగా ఇప్పుడు నిలుస్తాయి. బంజరు భూములు బంగారు భూములవుతాయి. గతంలో తీసుకున్న కఠిన నిర్ణయాలు, పడిన కష్టాలు ఇప్పుడు లాభిస్తాయి. మాట పట్టింపు, మొండి వైఖరివల్ల కొన్నింటికి దూరంగా ఉంటారు. పరిస్థితుల ప్రభావం వల్ల జీవన మార్గం సక్రమంగానే దొర్లుతుంది. అనువంశికంగా రావలసిన ఆస్తులు ఎట్టకేలకు సానుకూలపడతాయి. దీర్ఘకాలికంగా వివాదంలో ఉన్న ఆస్థి గొడవలు ఒక కొలిక్కి వస్తాయి. రూపాయి ఖర్చయ్యే చోట వందరూపాయలు ఖర్చవుతాయి. సంతానం భవిష్యత్తు కోసం ధనాన్ని ఖర్చు చేస్తారు. వారి పేరు మీద స్థిరాస్తులు కొంటారు. సామాజిక పరిస్థితుల మీద విరక్తి పుడుతుంది. ఈ సమాజంలో మనుగడ సాధించగలమా? అన్న మానసిక వేదన కలుగుతుంది. విద్య వైజ్ఞానిక రంగాలలో అనుకున్నది సాధిస్తారు. పిహెచ్.డి. వంటివి పూర్తి చేస్తారు. సివిల్ సర్వీసులు, ఇతర పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కార్యాలయ సంబంధమైన సమస్యను అధిగమించడానికి ఈ ప్రమోషన్ ఉపయోగపడుతుంది. విదేశీయాన యత్నాలు లాభిస్తాయి. విదేశాలలో కెరీర్, అక్కడి వాతావరణం మీకు అంతగా నచ్చవు. ఎక్కువ కాలం ఉండాలనిపించదు. శక్తికి మించిన పనులు, చేతకాని పనులు చేసి ధనాన్ని నష్టపరుస్తారు. వివాహాది శుభకార్య విషయంలో గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. బాధ్యతలు ఎలాగైనా నెరవేర్చాలని నిశ్చయించుకుంటారు. యూనియన్ పోరాటాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. న్యాయం కోసం చేసే పోరాటంలో ముందుంటారు. న్యాయస్థానాల వరకు పోరాటం పోవచ్చు. రాజకీయ జీవితం బాగుంటుంది. సినిమాలు, డిస్ట్రిబ్యూటర్లకు గత సంవత్సరం కన్నా అనుకూల కాలం. క్రీడలు, రాజకీయాలపై మీ అంచనాలు నిజమవుతాయి. అయితే జూదాలకు, పందేలకు దూరంగా ఉండడం మంచిది. టెండర్ల విషయంలో కొంత అయోమయం ఏర్పడుతుంది. మీ వ్యక్తిగత, ఆఫీసు రహస్యాలను మీ శత్రువర్గానికి చేరవేస్తున్న నమ్మకద్రోహులను గమనించి తగు చర్య తీసుకుంటారు. అతీంద్రియ శక్తులు, మానవాతీత శక్తులు ఉన్నాయని కొందరు నయవంచకులు మిమ్మల్ని నమ్మించాలని ప్రయత్నిస్తారు. ఇందులో వారి స్వార్థం ఉంది. వాస్తవాలను గమనించి ఇలాంటి దొంగ దైవాంశ సంభూతులను దూరంగా ఉంచుతారు. రాజకీయ స్నేహాలు ధనం మీదే నడుస్తాయి. బ్యాంక్ ఋణాలు సింగిల్ సెటిల్‌మెంట్ అవుతాయి. ఇది ఎంతో ఊరట కలిగిస్తుంది. ఇతరుల శుభకార్య ఖర్చులలో కీలకపాత్ర వహించడం పొరపాటుగా మారుతుంది. మంచికి పోయి చెడు కొని తెచ్చుకున్నట్టు అవుతుంది. మాట నిలకడ, మనసులో మంచితనం లేని వ్యక్తులకు సాయం చేస్తే చిక్కులు వస్తాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు. కుళ్ళు రాజకీయాలు, కుల రాజకీయాలు, ప్రాంతీయ విభేదాల వల్ల ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఇబ్బంది పడతారు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న అధికారులను న్యాయస్థానం ద్వారా ఎదుర్కొంటారు. సమిష్టి న్యాయంలో భాగంగా మీకు కూడా న్యాయం జరుగుతుంది. కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు వస్తాయి. సైట్ పెరుగుతుంది. కీళ్ళ బాధ పెరుగుతుంది. 'నెగెటివ్ థింకింగ్' మాని ప్రతి విషయాన్ని సానుకూల దృక్పథంతో ఆలోచిస్తారు. మీలో చోటు చేసుకున్న ఈ మార్పు సంవత్సర ద్వితీయార్థంలో ఎంతగానో ఉపకరిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వలన ప్రయోజనం లేదని, వాటిని మరో రూపంలో పెట్టాలని యోచన చేస్తారు. నిపుణుల సలహాలు తీసుకుంటారు. ఫైనాన్స్, స్కీమ్స్‌కు, లక్కీడ్రాలకు దూరంగా ఉండండి. బంగారం, వెండి భద్రతా విషయంలో జాగ్రత్త చాలా అవసరం. క్రెడిట్ కార్డులు, ఎ.టి.ఎం. కార్డుల విషయంలో అప్రమత్తంగా ఉండండి. నిర్మాణ రంగానికి సంబంధించి ఋణాలు చేయక తప్పని స్థితి ఏర్పడుతుంది. టెలివిజన్ రంగంలో ముఖ్యంగా సాంకేతిక సిబ్బందికి చాలా అనుకూలం. విద్య వైజ్ఞానిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో మీకు ప్రతిష్ఠాత్మక సర్టిఫికెట్లు, సన్మానాలు, ప్రఖ్యాతి లభిస్తాయి. రిక్రూట్‌మెంట్

స్కామ్ జరగడం వల్ల కొంత నిరాశ ఎదురవుతుంది. చేతి వృత్తి పని వారికి అనుకూల కాలం. ఎన్నో వివాహ సంబంధాలు చూసి విసిగిపోతారు. మీ ప్రమేయం లేకుండా ఆకస్మికంగా వివాహం కుదురుతుంది. మానసిక సంతోషం కలుగుతుంది. విదేశాలలో ఉండి నిరుద్యోగం అనుభవిస్తున్న వారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. తిరుగు ప్రయాణం ఆగిపోతుంది. టైలర్లకు, కోళ్ళఫారాలు నడిపే వారికి బాగుంది. తిండి పెట్టి ఆదరించి కష్టకాలంలో ధైర్యం చెప్పి విద్య నేర్పిన మీ మంచితనం ఎందుకు కొరగాకుండా పోతుంది. మీ ద్వారా జీవితాన్ని నిలబెట్టుకున్న వారే మీ గురించి వ్యతిరేకంగా ప్రచారం చేస్తారు. వృత్తి రహస్యాలు, వ్యక్తిగత బలహీనతలు ఎక్కడా బయటపెట్టరాదన్న సూత్రాన్ని తెలుసుకుంటారు. జాగ్రత్త పడతారు. అన్ని రకాల వాయిద్య కారులకు మంచి రోజులు పేరు, ధనం రెండూ సంపాదిస్తారు. కవులకు, రచయితలకు మంచి కీర్తి ప్రతిష్టలు వస్తాయి. సన్మానాలు జరుగుతాయి. విషవలయంగా మారిన సామాజిక పరిస్థితులు, శాంతి భద్రతల సమస్యలు, మీ వృత్తి, ఉద్యోగ, విద్యా విషయాలకు ఆటంకంగా మారతాయి. వాహన సౌఖ్యం లేక మధ్యమధ్యలో ఇబ్బంది పడతారు. కొరియర్ సర్వీసుల వల్ల నష్టపోతారు. ముఖ్యమైన డాక్యుమెంట్స్ పోస్టల్ ద్వారానే పంపించండి. వైరి వర్గానికి సంబంధించిన ముఖ్య సమాచారం మీకు అందుతుంది. వారిని ఇబ్బంది పెట్టడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుంది. అయితే మీరు హుందాగా ప్రవర్తిస్తారు. ఇలాంటి వాటితో శత్రువర్గాన్ని దెబ్బ తీయరాదన్న మానవీయ కోణంలోనే మీ ఆలోచనలు ఉంటాయి. ప్రతి చిన్న విషయానికి మీమీదే ఆధారపడుతున్న బంధువర్గాన్ని దూరంగా ఉంచుతారు. మీ సహనం నశిస్తుంది. కోపం వస్తుంది. నిర్మొహమాటంగా ప్రవర్తిస్తారు. శాశ్వత అన్నదాన పథకాలకు విరాళం ఇస్తారు. మీరు చేసిన పరిశోధనలు ఫలిస్తాయి. అధికారుల వేధింపులు భరించలేక ఎదురు తిరుగుతారు. దానితో పరిస్థితులు చక్కబడతాయి. ఈ విషయంలో మీడియా సహకారం లభిస్తుంది. వ్యాపారంలో మీ భాగస్వాములు తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వలన కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎందుకూ పనికిరాని భజన పరులు, సామర్థ్యం లేని వాళ్ళు దొడ్డిదారిలో పరపతి ఉపయోగించి అర్హత లేని అందలం ఎక్కుతారు. ప్రయోజనాలు పొందుతారు. ఇది మీకు అత్యంత కష్టం కలిగించే అంశంగా మారుతుంది. సంభ్రమాశ్చర్యాలకు లోనవుతారు. నీతి, నిజాయితీ, శక్తి సామర్థ్యాలు, నియమబద్ధమైన జీవితం, నిత్యపూజలు అన్ని వ్యర్థమని భావిస్తారు. దొడ్డిదారి రాజకీయాలు, లంచాలు, కుల, మతాలు, ప్రాంతీయ వివక్ష ఇవన్నీ అభివృద్ధికి సోపానాలని స్పష్టంగా తెలుసుకుంటారు. దొంగలు, అసమర్థులతో కలిసి ఉన్నత శిఖరాలు అధిరోహించే కన్నా చెప్పులు లేని కాళ్ళతో నడిచి వెళ్ళడం ఉత్తమమని భావిస్తారు. అంతరాత్మ సాక్షిగా మీరు నమ్ముకున్న సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వరు.

ప్రయోజనాల ప్రాతిపదికగా శ్రమిస్తారు. వినోదం, కాలక్షేపం, సరదాల కొరకు సమయాన్ని కేటాయించరు. మీకు మీరుగా గిరి గీసుకొని క్రమశిక్షణతో మీ కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. భవిష్యత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే శ్రమిస్తారు. మీరు చాలా మందికి అర్థం కాని మనిషి అవుతారు. చాలా విషయాలకు మీ నుండి ఇతరులకు అవసరమైన వివరణ లభించదు. మనుషుల మీద నమ్మకం పోతుంది. అబద్ధాలు, నమ్మక ద్రోహం, విసుగు కలిగిస్తాయి. మౌనంగా మీ పని చేసుకుపోతారు. బాధలు, భావాలు, నైతిక బాధ్యతలు, వృత్తి ఉద్యోగాలలో ఒడిదుడుకులు సమన్వాయం అమలుకాకపోవడం ఇలా ఎన్నో విషయాలు అంతరంగంలో దాచుకొని పైకి నిండుగా, నిదానంగా ప్రవహిస్తున్న గంగాప్రవాహం వలె కనిపిస్తారు. బాధ్యతలు, వైరాగ్యం అవినాభావసంబంధం కలిగి ఉన్నాయని గ్రహిస్తారు. మీ అభివృద్ధికి బాటలు వేసిన వాళ్ళను విస్మరించారన్న విమర్శలు అధికమగుతాయి. సమాజం కొరకు కొన్ని కార్యక్రమాలు, ధనం ఖర్చు చేయడం వంటివి చేస్తారు. గృహంలో ఐకమత్యతకు వీటివల్ల ఇబ్బంది కలుగుతుంది. అవసరానికి ఉపయోగపడే ఆర్థిక మంత్రిగా చూస్తున్నారన్న భావన కలుగుతుంది. నిజమైన ప్రేమాభిమానాలు, అనుబంధాలు ఉన్నాయా లేవా అనే అనుమానం కలుగుతుంది. ప్రతి విషయానికీ అతిగా స్పందించటం వల్ల ఈ రకమైన మానసిక ఆందోళన కలుగుతుంది. మీరు అనుకున్న పనులు సమయానికి కాస్త అటుఇటుగా పూర్తి అవుతాయి. భగవంతుడు అన్నీ ఇచ్చినా మిగతావి మనం చేసుకోవలసిన ముఖ్యకార్యాలు ఉన్నాయన్న భావంతో అవిశ్రాంతంగా కృషిచేస్తారు. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు లాభిస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుకున్నంత కలుసుబాటు ఉండకపోవచ్చు. వ్యాపార వాతావరణంలో ఇమడలేరు. స్త్రీలకు సంబంధించిన విషయాల్లో ఏదో ఒక వివాదం లేక ఆర్థిక భారం పడుతుంది. గోప్యంగా ధనం ఖర్చు చేసిన మీ వాళ్ళను న్యాయపరమైన, చట్టపరమైన చిక్కుల నుండి రక్షించాల్సి వస్తుంది. పరువు ప్రతిష్ఠలతో చెలగాట మాడే ఆత్మీయ వర్గాన్ని స్నేహితులను దూరంగా ఉంచుతారు. కాలానుగుణంగా అందివచ్చిన ఆర్థిక పత్రాలు (పొదుపు సొమ్ము) అక్కరకు వస్తుంది. మరింత అభివృద్ధి చేసే అవకాశం చేదాటి పోతుంది. కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ తగ్గడం లేక కొత్త వివాదం రావడం సంభవం. దీన్ని తేలికగానే అధిగమిస్తారు. ఆర్థికంగా బలపడతారు.

వివాహం చేసుకున్న కొద్దిరోజులకే విడిపోవాలని నిర్ణయించుకున్న దంపతులను చూసి నైరాశ్యం కలుగుతుంది. వారిని కలిపే ప్రయత్నాలు ఫలించవు. ఈ రకమైన దృష్టి సమాజంలో ఉన్మాదంగా మారడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ప్రేమవివాహాల పట్ల మీ అభిప్రాయాలు మార్చుకుంటారు. ప్రోత్సహించకూడదని నిర్ణయించుకుంటారు. సమాజంలో ఉన్నత స్థాయిలో అధికార స్థానంలో ఉన్న వారికి సంవత్సర ద్వితీయార్థంలో మీరు అత్యంత సన్నిహితులవుతారు.

మీకు వ్యతిరేకంగా ఇతరులు చేసే కుతంత్రాలు మీకే అనుకూలంగా మారతాయి. మీపై ఉన్న నిందలు తొలగిపోతాయి. లౌక్యం లేకపోవడం, అభిప్రాయాల్ని స్పష్టంగా చెప్పడం ఇలాంటి కారణాల వల్ల సమస్యలను ఒంటరిగా ఎదుర్కొనవలసి వస్తుంది. మనస్సులోని ఆలోచన, వ్యూహం ఇతరులకు తెలియనివ్వరు. మీ వ్యూహాన్ని అమలు చేసే ముందు ఆత్మీయులకు తెలియచేస్తారు. వారు సలహా పాటించరు. మీ ఆలోచన అమలు చేస్తారు. ఆధ్యాత్మిక కేంద్రాలలో మీకు ప్రాధాన్యం లభిస్తుంది. ముఖ్య బాధ్యతలు నిర్వహించవలసిన యోగం కలుగుతుంది. ప్రచండమైన సింహగర్జనకు అడవిలో జంతువులు పారిపోయినట్టుగా మిమ్ములను చూసి మీ శత్రువర్గం గజగజలాడడం ఖాయం. ప్రతి విషయంలోనూ విజయం నాదేనన్న అహంభావం, మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బంది పడే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. సర్వసంగ పరిత్యాగులైన నిజమైన స్వామీజీలు మీకు సన్నిహితం అవుతారు. వారి బోధనలు మీకు మంచి మార్గం చూపుతాయి. మనశ్శాంతి కలిగిస్తాయి. దీవెనలు, మన కోరికలు, ఆశలు జరిగేది మాత్రం దైవ సంకల్పమే. ఒకానొక కీలక సమయంలో మీ స్వంత మనుషులను ఆదుకునే అవకాశం మీకు వస్తుంది. అయినా మీ అధికారానికి స్వేచ్ఛ లేదని భావిస్తారు. సహాయ పడలేరు. కఠిన ధర్మము అనే సంకెళ్ళతో బంధించిన చేతులకు స్వేచ్ఛ ఉండదని తెలియబరుస్తారు. సమాజానికి మంచి సంకేతాలు పంపించి ఇలాంటి వ్యక్తిత్వమే అవసరమని భావిస్తారు. "బ్రెడ్ ఈజ్ థిక్కర్ దాన్ వాటర్" అనే ఇంగ్లీషు సామెత మీ విషయంలో వర్తించదు. వాయిదా పద్ధతిలో ఒక స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. డబుల్ రిజిస్ట్రేషన్ పట్ల జాగ్రత్త వహిస్తారు. గత అనుభవాలే దీనికి కారణం. కొన్ని మంచి పనులకు మీరే ప్రత్యక్ష సాక్షి కావడం మనోధైర్యానికి, సంతోషానికి కారణం అవుతుంది. ముఖ్యమైన, రహస్యమైన ప్రయాణాలు మేలు చేస్తాయి. కార్యసాధనకు దగ్గరగా రోజులు ఉన్నట్టు గమనిస్తారు. పునర్వివాహాల విషయంలో మీరు చేస్తున్న కృషికి ఆటంకాలు ఏర్పడతాయి. మొదటి వివాహం చేసుకున్న వారికన్నా ఎక్కువగా మీ వాళ్ళ గొంతెమ్మ కోరికలు ఉండడం మీకు ఆశ్చర్యం, కోపం తెప్పిస్తాయి. జీవితంతో సర్దుకుపోలేని వ్యక్తుల విషయంలో మనం ఏమీ చేయలేమని, వారి మూర్ఖత్వానికే వారి జీవితం వదిలి వేస్తారు. విదేశాలలో ఉద్యోగం చేసే వారికి ఏజెంట్స్ ద్వారా ఇబ్బందులు ఏర్పడతాయి. జీతం ఇవ్వరు. చేయవలసిన పనులు చేయరు. వారిని వదిలించుకోవాలా? లేక వారిలో మార్పు వస్తుందని ఎదురు చూడాలా? అనే సమస్య ఎదురవుతుంది. ఇలాంటి చిక్కులు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోండి. ముఖ్యమైన సభలు, సమావేశాలు, బహిరంగ సభలు విజయవంతంగా నిర్వహిస్తారు. బల నిరూపణ చేసుకుంటారు. సమర్థవంతంగా కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తిగా ప్రఖ్యాతి వస్తుంది. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు లాభిస్తాయి. సుగంధ ద్రవ్య వ్యాపారాలకు అధిక లాభాలు సంభవం. లీజులు, అగ్రిమెంట్స్ కుదుర్చుకునేటప్పుడు జాగ్రత్త వహించండి. వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వల్ల ఇబ్బందులు వస్తాయి. కోడిగుడ్డుకు ఈకలు వెతికే అధికారుల వల్ల చికాకులు ఎదుర్కొంటారు. యాదృచ్ఛికంగా కలిగే పరిచయాలు, సంఘటనలు మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రతి విషయానికి భయపడడం, ఆందోళన పడడం మానుకుంటారు. మీకు సహకరించని వ్యక్తులను, వర్గాన్ని పట్టించుకోకుండా ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యక్తులు అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహిస్తారు. మీ మంచితనాన్ని, చేతకాని తనంగా భావించే వారికి గుణపాఠం చెబుతారు. యోగాభ్యాసం, ప్రకృతి వైద్యం, మూలికా వైద్యం మీకు మంచి ఫలితాన్నిస్తాయి. వైద్య సంబంధ రంగానికి చెందిన ఫ్యాక్టరీలకు లాభాలు బాగుంటాయి. నిష్పక్షపాతంగా మీరు జారీ చేసిన ఉత్తర్వులు ఒక వర్గానికే మేలు చేసేవిగా ఉన్నాయని, సమన్యాయం లోపించిందని విమర్శలు, నిందలు ఎదురవుతాయి. అంతేకాదు మీరు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కొందరు కోర్టును ఆశ్రయిస్తారు. ఒక మహాసంగ్రామానికి సిద్ధం కావలసి వస్తుంది. నైతిక విలువలు లేని వారిని కొంతకాలం భరించవలసి ఉంటుంది. సహోదర వర్గం అండదండలు లభిస్తాయి. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తులలో కొంతభాగాన్ని అమ్మాలని కుటుంబ సభ్యుల నుండి వత్తిడి వస్తుంది. అన్ని విషయాలు విని ఊరుకుంటారు. మీ అభిప్రాయం చెప్పరు. అర్థం లేని వివాదాలకు తావివ్వకుండా సమస్యలను ప్రక్కదోవ పట్టిస్తారు. మందకొడిగా సాగుతున్న వ్యవహారాలు గుర్తించి, చురుకుదనం తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తారు. ప్రచారంలో ఉన్న పుకార్లను రూపుమాపడానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఋణ సంబంధ వ్యవహారాలు వివాదాస్పదం కాకుండా నేర్పుగా సర్దుబాటు చేసుకోగలుగుతారు. సమాజంలో ఉన్నత స్థాయి వర్గం మీ సలహాలు తీసుకోవడం మీకు ఆశ్చర్యం కలుగుతుంది. ఆస్తుల సంరక్షణకు ఎక్కువగా శ్రమించడం అవసరమవుతుంది. సందర్భానుసారంగా విందులు, వినోదాలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొంటారు. సన్నిహిత వర్గం అడగకపోయినా సలహాలు, సూచనలు ఇచ్చి వారిని మంచి దారిలో పెడతారు. రాజకీయ జీవితం బాగుంటుంది. కీలక విషయాలలో స్వంత ఆలోచనలే శ్రేయస్కరమని నిర్ణయించు కుంటారు. వాహనం, స్వయంగా నడిపే సమయంలో అధిక జాగ్రత్తలు అవసరం. మీ వ్యక్తిత్వం మధ్యాహ్న మార్కండుని (సూర్యుని) వలే వెలిగిపోతుంది. నవగ్రహదోష నివారణార్థం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.** 8466932223/4/5, 9014126121

**ధనుస్సు రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. జీవితాన్ని ఉత్సాహంగా ప్రారంభించగలుగుతారు. మీపై ఇతరుల పెత్తనం లేకుండా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. నూతన కోర్సులు పూర్తి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. కాకతాళీయంగా మీరు అభ్యసించిన కోర్సు ఇప్పుడు మీకు అక్కరకు వస్తుంది. దూరదృష్టితో మీరు చేసే ప్రతి పనీ కలిసి వస్తుంది. మీ చెడును కోరుకునే వారు మీకు అత్యంత సమీపంలోనే ఉన్నారని గ్రహించండి. అనుకూల గ్రహ ప్రభావం వల్ల స్వగృహ యోగం కలుగుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకున్న మార్పులు చోటు చేసుకుంటాయి. జ్యేష్ఠ సంతానం విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు సత్ఫలితాలనిస్తాయి. కుటుంబంలో ఒకరికి ఉన్నత విద్య స్థితి ఏర్పడుతుంది. కీలకమైన విషయాల్లో పెద్దల సలహాలు కోరతారు. మీకు జరుగుతున్న అన్యాయాన్ని, ఆక్రోశాన్ని వెళ్ళబోసుకుంటారు. బంధువుల మధ్య, స్నేహితుల మధ్య సయోధ్య కుదర్చడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీరు కోరుకున్న ఉద్యోగం లభించడం మీ మానసిక ఆనందానికి కారణం అవుతుంది. వ్యాపారపరమైన విషయాలు, వ్యాపార రొటేషన్లు బాగుంటాయి. లీజులు, లైసెన్సుల రెన్యువల్స్ మీకు అనుకూలంగా ఉంటాయి. జాలి, దయ లేని శాడిస్ట్ అధికారుల వల్ల కొద్దికాలం ఇబ్బంది పడతారు. వంశపారంపర్యంగా రావాల్సిన ఆస్తిలో మీ వాటా మీకు దక్కుతుంది. సంతానం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. మొండివారిని సరైన దారిలో పెట్టవలసిన కష్టతరమైన బాధ్యత మీపై పడుతుంది. ఆవేశంలో మీరు మాట్లాడిన మాటలకు నష్టపోవడం, చింతించవలసి రావడం జరుగుతుంది. ప్రతికూల గ్రహస్థితి కారణంగా జీవితభాగస్వామితో లేక తత్సమానమైన వ్యక్తితో విభేదాలు రావడం, విడిపోవడం జరుగవచ్చు. పునర్వివాహం చేసుకునే ఉద్దేశ్యం ఉన్నవారికి ఆ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో విశేషంగా రాణిస్తారు. రాజకీయ సంబంధమైన జీవితం బాగుంటుంది. మీ శక్తి సామర్థ్యాలకు, ప్రైవేటు సంస్థల పరంగా, ప్రభుత్వ సంస్థల పరంగా గౌరవప్రదమైన పురస్కారాలు లాభిస్తాయి. పోటీ పరీక్షలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. ఎలాగైనా విజయం సాధించాలన్న మీ మొండితనం విజయవంతమైన ఫలితాలనిస్తుంది. ప్రేమ వివాహాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. దీనిపై మీ అభిప్రాయం దాటవేయడానికి సమయం ఉండదు. తల్లిదండ్రులతో పెనవేసుకున్న అనుబంధాలు ఏమవుతాయోనన్న సందిగ్ధ పరిస్థితి ఏర్పడుతుంది. ఏ నిర్ణయం తీసుకోలేని స్థితి కలుగుతుంది. కార్యాలయంలో అనుకూల వాతావరణం ప్రమోషన్ లభిస్తుంది. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. వైవాహిక జీవితంలో కొద్దిపాటి ఒడిదుడుకులు ఏర్పడవచ్చు. మీ పిల్లలపై ఇతరులు చూపే మమకారం కృత్రిమంగా తోస్తుంది. మీ పిల్లలపై ఇతరుల పెత్తనం మీకు నచ్చని అంశంగా మారుతుంది. ఒకప్పుడు మీరు అత్యంత గౌరవించిన వ్యక్తులే బద్ధ శత్రువులవుతారు. మీ దైనందిన జీవితానికి భిన్నంగా నూతన రంగాలలో ప్రవేశించవలసి వస్తుంది. అయితే అందులో రాణింపు, గౌరవం లభిస్తాయి. పిల్లలను మందలించేటప్పుడు పరుషమైన పదజాలాన్ని ఉపయోగించవద్దు. సున్నిత మనస్కులు ఎక్కువగా ఉన్న ఈ సమాజంలో ఒక చిన్నమాట ఎంతదూరమైనా పోవచ్చునని గ్రహించండి. పిల్లలకు ద్విచక్రవాహనం కొని పెట్టవద్దు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ పూజ చేయండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

8466932223/4/5, 9014126121

**జ్ఞాన చూర్ణము**

జ్ఞానము పెంపొందించుకోవడానికి అందరూ ఉపయోగించదగ్గది. ఇది ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో సరస్వతి ఆకు చూర్ణము, సరస్వతీ హోమం చేసిన భస్మము, మారేడు పొడి కలిగి ఉంటుంది. తినడానికి అనువుగా ఉండడానికి ఇందులో పటికబెల్లం కలపడమైనది. ఈ జ్ఞాన చూర్ణము చక్కని జ్ఞాపకశక్తిని ఇస్తుంది. చదువుకున్న చదువు గుర్తుండడానికి ఇది తిరుగులేని చిట్కా.

# 2015-2016 లో మకరరాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 2 | రాజ - 2 | అవ - 4 |
|---|---|---|---|

**ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం 1, 2, 3, 4 పాదములు, ధనిష్ఠ 1, 2 పాదముల యందు పుట్టినవారు "జో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**మకరరాశి** - మకరరాశివారికి ఈ సంవత్సరం బాగుంది. ముఖ్యమైన కొన్ని పనులు విజయవంతం అవుతాయి. ఆర్థిక, ఆరోగ్య స్థితి బాగున్నా ఆరోగ్యపరంగా కొన్ని జాగ్రత్తలు అవసరం అవుతాయి. గృహ నిర్మాణ సంబంధమైన వ్యాపారాలు కొంత నత్తనడక నడిచినా లాభాలకు ఇబ్బంది ఉండదు. చిరకాల ప్రత్యర్థులపై మీరు సంధించిన లేఖాస్త్రం బ్రహ్మాస్త్రం అవుతుంది. మీ సంతానం లేక ఆత్మీయ బంధువర్గంలో ఒకరు ప్రతిష్ఠాత్మక ఉద్యోగం సంపాదిస్తారు. న్యాయబద్ధంగా మీకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను కోర్టు ద్వారానే సంపాదించుకోగలుగుతారు. మీ కీర్తి ప్రతిష్టలు ఇతరులు సొమ్ము చేసుకునే ప్రయత్నాన్ని గట్టిగా అడ్డుకుంటారు. చాలాకాలంగా చేయాలనుకున్న ఈ పనిని పూర్తి చేస్తారు. పెద్దల ఆరోగ్యం మీ మనోవేదనకు కారణం అవుతుంది. అయితే చెప్పుకోదగిన అపశృతులు ఉండకపోవచ్చు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో మీ అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా ఆర్థిక ప్రయోజనాల కోసం కొన్ని కార్యక్రమాలు చేస్తారు. ఆఫీసుకు సంబంధించి బ్రాంచి ఏర్పాటు చేస్తారు. పెట్టుబడికి వెనుదీయరు. కొత్త వారిని నియమిస్తారు. అన్ని విధాలా బాగానే చూసుకున్నా కొంతమంది వ్యక్తులు నిత్యం సణుగుతూనే ఉంటారు. వారి వల్ల ప్రయోజనం ఉండదు. అయినా భరించక తప్పదు. కుటుంబ సభ్యులకు బంగారు ఆభరణాలు కొనివ్వాలనే మీ కోరిక నెరవేరుతుంది. దొంగస్వామీజీల పట్ల అప్రమత్తంగా ఉంటారు. వీరి వల్ల హిందూ ధర్మానికి కళంకాలు వస్తాయని మీ నమ్మకం. వ్యాపారపరమైన ఆధ్యాత్మిక కేంద్రాల పట్ల, దొంగస్వామీజీల పట్ల మీకున్న అభిప్రాయాన్ని అందరికీ చెబుతారు. మీడియాకు కూడా వివరాలు అందజేస్తారు. విదేశీ సంబంధ, బాంధవ్యాలు పెరుగుతాయి. వెబ్‌సైట్స్ వల్ల లాభపడతారు. మితిమీరిన ఆధునిక సాంకేతిక పరికరాలు కొనుగోలు చేయరు. అటువంటి వాటికి దూరంగా ఉండాలని భావిస్తారు. తనఖాలో ఉన్న డాక్యుమెంట్స్ విడిపిస్తారు. నిర్మాణాత్మక నిర్ణయాలు చేయడానికి అందుకు తగిన వ్యక్తులను కలుస్తారు. జనాకర్షణ కోసం దైవ ప్రార్థనలు, మంత్రానుష్టానము చేస్తారు. మీరు ఎంతో రహస్యంగా ఉంచినా మీ వ్యక్తిగత విషయాలు బయటకు పొక్కుతాయి. ఇది మీకు తీవ్ర మనస్థాపం కలిగిస్తుంది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మీ ఫైళ్లపై ఉన్నతాధికారులు సంతకాలు చేస్తారు. సంతాన విద్యా విషయాలు, వ్యక్తిగత విషయాలు అన్నీ సాధ్యమైనంత వరకు మీరే దగ్గరుండి చూసుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఫలితాలు చాలా బాగుంటాయి. కాలమే అన్ని ప్రశ్నలకు సమస్యలకు సమాధానం చెప్పగల శక్తివంతమైనదని, ఆకాలం భగవంతుని సంకల్పం ప్రకారం నడుస్తుందని నమ్మకం కలిగి ఉంటారు. మానసిక దైవారాధన పెరుగుతుంది. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తున్న ఒక కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. గాలిలో దీపం పెట్టి దేవునిపై భారం వేయరు. కష్టం, అంకితభావం ఈ రెండూ దైవమని నమ్ముతారు. జీవితాశయాన్ని సాధిస్తారు. సమాజంలో అఖండఖ్యాతి లభిస్తుంది. ఈ సంతోష సంబరాలను మీరు ఆస్వాదించలేరు. "నా ఉన్నతిని చూసి గర్వపడే నాటి ఆత్మీయుడు, సన్నిహితుడు నాకు శాశ్వతంగా దూరమైనప్పుడు ఈ విజయోత్సవాలు, విందులు, వినోదాలు దేనికి? ఎవరు చూసి సంతోషించడానికి? అనే వేదన మనస్సులో చెలరేగుతుంది. "నా స్థితిని చూసి కృత్రిమంగా ఆత్మీయతలు చూపే వారు నా హితులా? కాదు అధికారం చుట్టూ తిరిగే ఈ భజన పరులు ఎన్నటికీ నా వారు కాదు! నా వాడు పోయాడు. నాకు శాశ్వత దుఃఖాన్ని మిగిల్చాడు." ఇలాంటి ఆలోచనలు తీవ్రమైన మనోవేదనకు కారణం అవుతాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేయమని కొందరు పెద్ద మొత్తంలో ధనం మీ చేతికి ఇస్తారు. స్వామి కార్యం, స్వకార్యం రెండూ పూర్తి చేస్తారు. సంఘంలో ఆడంబరంగా కనిపించడానికి ప్రాధాన్యం ఇస్తారు. సంతానం క్రీడా, సాంస్కృతిక రంగాలలో రాణిస్తుంది. సున్నిత అంశాలను విచక్షణతో పరిష్కరిస్తారు. మధ్యవర్తి రాయబారాలకు ఇష్టపడరు. కొన్ని సమస్యలకు సంబంధించి సుదీర్ఘమైన ఆలోచనలు తప్పవు. ఉపయోగం లేని అంశాలతో కాలక్షేపం చేస్తున్న మీ సన్నిహిత ఆత్మీయ వర్గాన్ని సరైన మార్గంలో పెట్టలేరు. కుటుంబంలో కలహాలు అభివృద్ధి పురోగతికి అడ్డుగా నిలుస్తాయి. పాత విషయాలు, లోపాలు, తిరిగి తెరపైకి వస్తాయి. లేని ఉద్దేశ్యాలు ఆపాదించబడతాయి. మీరు ద్వేషించిన వ్యక్తులే మీకు ఆత్మీయులని ఆరోపణ వస్తుంది. ఆర్థికపరమైన అంశాలు అనుకూలం. మీ ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. మీ వాళ్ళకు ప్రభుత్వ పరమైన స్కాలర్ షిప్స్, ప్రభుత్వ పరమైన స్కీమ్స్ ద్వారా లబ్ది చేకూరుతుంది. ప్రేమ సంబంధిత వైవాహిక సంబంధిత విషయాల్లో మీ అంచనాలు తలక్రిందులు అవుతాయి. అయిన వాళ్ళ విషయంలో అతి జోక్యం స్వతంత్రం మీ కృషికి ఫలితాలనిస్తాయి. వ్యాపారంలో లాభాలు బాగుంటాయి. వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. ఆర్థిక పరమైన మినహాయింపులు కూడా ప్రభుత్వ పరంగా వస్తాయి. అందరినీ కలుపుకొని సమిష్ఠి ప్రయోజనాల కొరకు మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. ఇందువల్ల ప్రఖ్యాతి, పేరు లభిస్తాయి. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరీకి గురి అయ్యే అవకాశం

వుంది. విద్యకు సంబంధించిన ఖర్చుచాలా ఎక్కువ అవుతుంది. ఇందుకు సంబంధించి ఋణాల కొరకు ప్రయత్నిస్తే ఫలితం దక్కుతుంది. అడక్కుండానే అప్పులు పుడతాయి. గతంలో మీ ప్రతిష్టను దెబ్బతీసిన వాళ్ళను ఇబ్బంది పెట్టడానికి అనుకోకుండా అవకాశం వస్తుంది. విజ్ఞతతో వ్యవహరించి మంచి పేరు తెచ్చుకుంటారు. మారుతున్న రాజకీయ సమీకరణలు, సంక్షోభాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీకులాభిస్తాయి. మీకు సంప్రాప్తించిన మంచి అవకాశంతో మీ వర్గానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం, శాశ్వతమైన పనులు చేస్తారు. వారసులను పైకి తీసుకు రావాలన్న ఆలోచన కార్యరూపం దాలుస్తుంది. చిన్న, చిన్న విషయాలకు కలహాలు పెట్టుకొని సమాజంలో పరువు పోగొట్టుకునే మీ వర్గం వల్ల ఇబ్బందులు, నష్టం ఎదురవుతాయి. వాళ్ళను అదుపు చేయడంలో మీరు వైఫల్యం చెందుతారు. స్థాయికి తగిన వ్యక్తులను ప్రోత్సహించారన్న అపప్రథ వస్తుంది. ఆత్మీయ వర్గంతో బంధుత్వానికి ప్రయత్నాలు చేస్తారు. నిర్ణయాలు అటువైపు నుండి వాయిదా పడతాయి. మీ పరిధిలో లేని పనులను చేయమని వత్తిడి పెరుగుతుంది. విధి నిర్వహణలో ఇది సమస్య అవుతుంది. చేసిన పొరపాట్లు మళ్ళీ చేయరాదని నిర్ణయించుకుంటారు. ఇతరుల నివేదికలు, మాటల ద్వారా విషయాలను జరిగిన సంఘటనలుగా భావించవద్దు. ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా నిజాలు నిర్ధారణ చేసుకోండి, మేలు జరుగుతుంది. అపార్థాలు, శతృత్వాలు తగ్గుతాయి. ప్రత్యర్థి వర్గం బలహీనతలను సందర్భానుసారంగా ఉపయోగించుకుంటారు. ప్రింటింగ్,వ్యాపార ప్రకటనలు లాభిస్తాయి. మీ విషయంలో అన్యాయమైన కొన్ని నిర్ణయాలు వెలువడుతాయి. దురలవాట్లు ఉన్నటువంటి వారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి ఇబ్బందులు పడతారు. సప్తమంలో సంచరించు గురు గ్రహ సంచారం, దశమ, ఏకాదశాల్లో సంచరించు శని గ్రహ ప్రభావం, భాగ్యంలో సంచరించు రాహు గ్రహ ప్రభావం, తృతీయంలో సంచరించు కేతు గ్రహ ప్రభావం, గురు,శుక్రమౌఢ్యములు, రవిచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. గతంలో జరిగిన పొరపాట్లు సరిదిద్దుకుంటారు. ముఖ్యులతో పరిచయాలు పెరుగుతాయి. సమాజంలో ఉన్నత వర్గాన్ని శాసించే స్థాయికి ఎదుగుతారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఎక్కడైతే కొన్న ఆస్తుల విలువ తగ్గుతుందో, దానిని పట్టుకుని వేలాడకుండా వదిలి వేస్తారు. నష్టాల ఖాతాలోకి నెట్టి వేస్తారు. గతం గురించి తలచుకుని బాధపడే కన్నా భవిష్యత్‌లో సంపాదించుకునే మార్గాలు వెతుక్కోవడం మంచిదని భావిస్తారు. కుటుంబ వ్యవహారాలు మిశ్రమంగా ఉంటాయి. పుత్ర సంతానం వల్ల కొంత మానసిక చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో నూతన బాధ్యతలు మీ నైపుణ్యం వల్ల చక్కగా నెరవేర్చి ప్రఖ్యాతి సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకమైన కాలం. శక్తి సామర్ధ్యాలు,మంచితనం, నిజాయితీ ప్రస్తుత సమాజంలో చెల్లని అంశాలు కాస్త ఆలస్యంగా గుర్తిస్తారు. ఆయుర్వేద, హోమియోపతి వైద్యాల పట్ల మక్కువ పెంచుకుంటారు. వృద్ధులను, తల్లిదండ్రులను గౌరవంగా చూస్తారు. వారికి కావలసిన సౌకర్యాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా సహాయం చేస్తారు. రాజకీయ పదవులు, గౌరవనీయ పదవులు, బిరుదులు లభిస్తాయి. దీర్ఘకాలిక కోర్టు వ్యవహారాలలో తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. అనువంశిక ఆస్తుల పంపకంలో కొద్దిపాటి అన్యాయం జరుగుతుంది. కొన్ని శుభకార్యాల బాధ్యత మీదే అవుతుంది. సహకరించే వారు లేక పోగా, వెనక్కిలాగేవారు అధికమవుతారు. ప్రభుత్వ సంబంధ లీజులు, కాంట్రాక్టులు, కేటాయింపులు మీకు అనుకూలంగా ఉత్తర్వులు వస్తాయి, లాభిస్తాయి. ఇతరుల నుండి మీరు ఆశించిన ఆర్థిక సహాయం మూడు వంతులు చేతికి అందుతుంది. సాధించిన దానికన్నా, సాధించవలసింది ఎంతో ఉన్నదని గ్రహిస్తారు. సాధించిన కీర్తి ప్రతిష్టలు కాపాడుకోవడానికి మరింత శ్రమించవలసి వస్తుంది. ఎక్కడా విశ్రాంతికి తావు లేకుండా శ్రమిస్తారు. నమ్మకస్తులైన సహచరవర్గం మీ ఆశయాలు సాధించడానికి మీతో సహకరిస్తారు. మీకు సహకరిస్తున్న ఆప్తులు వెళ్ళిపోతారేమోనన్న దిగులు మనస్సులో ఉంటుంది. మీరిచ్చే ధనానికి, వారు చేసే శ్రమకు చాలా వ్యత్యాసం ఉంటుంది. బ్యాంకుపరంగా వ్యక్తిగత లోన్లు, విద్యాసంబంధ ఋణాలు, గృహ ఋణాలు మంజూరవుతాయి. ఆదాయపు పన్ను కట్టవలసినదానికన్నా ఎక్కువ కట్టవలసి వస్తుంది. మేలైన, బలకరమైన ఆహారం తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. డాక్టర్ల సలహాలు విసుగుపుట్టిస్తాయి. వర్గ వైషమ్యాలు పెంచి పోషిస్తున్న వ్యక్తులకు సరైన సమయంలో గుణపాఠం చెబుతారు. కొన్ని విషయాలపై ఎడతెరిపిలేని చర్యలు చోటు చేసుకుంటాయి. కొంతకాలం ఇవి జీవన గమనంలో భాగమవుతాయి. మూర్ఖులను మార్చలేమని గ్రహిస్తారు. కండరాలు, కీళ్ళనొప్పులు బాధిస్తాయి. సందర్భోచిత నిర్ణయాలు తీసుకుని అందరి మెప్పు పొందుతారు. మేధావిగా పేరు వస్తుంది. పైకి శాంతంగా కనిపించినా, కరువుగా కనిపించకపోయినా మనస్సులో ఉన్న పగ ప్రతీకారాన్ని ఎంతోకాలం పెంచి పోషిస్తారు. అంతర్గతమైన అసహనం, పడినటువంటి పాట్లు, జరిగిన అవమానాలు మరిచిపోలేరు. విదేశాల నుండి మీరు కోరుకున్న శుభసమాచారం అందుకుంటారు. కార్యానుకూలతకు కృషితో లౌక్యం కూడా అవసరమని గ్రహిస్తారు. కనీస లౌక్యం లేకుండా ప్రవర్తించిన మీ తీరుకు మీరే పశ్చాత్తాప పడతారు. లౌక్యం అనే విద్యను ఏవిధంగానైనా సాధించాలన్న పట్టుదల మీలో కలుగుతుంది. దైనందిన జీవితం రొటీన్‌గా ఉండకూడదని, మార్పులు చేయాలని నిర్ణయించుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో సంతానం వల్ల సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. మీ పెంపకం చాలామందికి ఆదర్శమవుతుంది. ఉదర సంబంధ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దు. పురాతన గ్రంథాలను పరిశోధించాలన్న జిజ్ఞాస పెరుగుతుంది. గొప్పలు చెప్పుకునే కొందరు స్వార్థపరులు స్థిరాస్తుల విషయంలో మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నించి భంగపడతారు. పరోపకారం చేసే వారిని మీరు ప్రోత్సహిస్తారు. ఇందువల్ల అనుకోని కొందరు ముఖ్యమైన వ్యక్తులు దగ్గరవుతారు. పిల్లలు మీపై ప్రేమాభిమానాలు పెంచుకుంటారు. మిమ్మల్ని రమ్మని బాగా చూసుకుంటామని వర్తమానాలు, సందేశాలు పంపుతుంటారు. అయినా ఉన్నచోట వదిలి వెళ్ళ బుద్ధికాదు. ఆప్యాయతలకు, అభిమానాలకు, ప్రేమకు దూరంగా ఉంటున్నామా? అన్న భావన తలచి వేస్తుంది. మీ శ్రమకు వచ్చిన ఫలితాలు

ఇతరులు దొడ్డిదారిలో దోచుకుంటారు. నకిలీల వల్ల, పైరసీల వల్ల నష్టపోతారు. అనవసరమైన ప్రాధాన్యతలేని విషయాలు ముందు వేసుకున్న సెంటిమెంట్స్ గురించి చాదస్తంగా ప్రవర్తించి మీ భాగస్వాముల వల్ల పనులు నత్తనడక నడుస్తాయి. స్నేహానికి మీరే చిరునామా, మారుపేరు అన్న కీర్తి గడిస్తారు. సువర్ణ ఆభరణాలు కానుకలుగా వస్తాయి. పొదుపు ప్రయత్నాలు ఫలిస్తాయి. డబ్బుల విషయంలో గతంలో మీ ప్రవర్తనకు, ఇప్పటి ప్రవర్తనకు తేడా వస్తుంది. వివాహ విషయంలో మీ వాళ్ళు స్వంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. పోటీ పరీక్షలకు సంబంధించి కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతాయి. పరీక్షలు వాయిదా పడడం, లేక రద్దుకావడం జరుగుతుంది. తాత్కాలికంగా నిరాశ పడినా అంతిమ ఫలితాలు మీకు అనుకూలంగా ఉంటాయి.

ప్రేమ వివాహాలు, స్త్రీలతో వివాదాస్పద అంశాల సర్దుబాటు మీకు అనుకూలంగా ఉండదు. పొరపాటు నిర్ణయాలు తీసుకొని నష్టపోయామన్న వాళ్ళను దారికి తీసుకు రాలేరు. జల సంబంధిత, నూనె సంబంధింత గ్రానెట్స్‌కు సంబంధించిన విషయాలు, లీజుల పొడిగింపు వంటి విషయాలు, ప్రభుత్వ పరంగా స్థాయిని ధృవీకరించే విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించాల్సి వస్తుంది. పన్నులు వసూలుచేసే అధికారులతో వాగ్వివాదాలు, న్యాయ స్థానాలను ఆశ్రయించే స్థితి సంభవం. మీరు చేస్తున్న సేవింగ్స్ భద్రతను గురించి పునరాలోచిస్తారు. ముఖ్యమైన సభలకు ఆహ్వానాలు అందుతాయి. మీ ఉపన్యాసాలు, అనుభవం అందరిలో శ్లాఘించబడతాయి. మీకు అనుకూలంగా మౌళిక ఆదేశాలు వస్తాయి. (నోటిమాట) వాటిని అమలు చేయవలసిన వాళ్ళు నిర్లక్ష్యం చేస్తారు. వాగ్దానాలు మరిచిపోయిన వ్యక్తులు మీకు శాశ్వత శత్రువులుగా మారతారు. సమయం కొరకు మీరు వేచియున్నారని ఎదుటివాళ్ళు కూడా గ్రహిస్తారు. వ్యాపార పరంగా నమ్మకంతో మీరు ఇచ్చిన అప్పు సంకటంగా మారుతుంది. తెలుసుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఆశ్చర్యపోతారు. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు కొన్ని కారణాంతరాల వల్ల తిరిగి వస్తారు. వ్యక్తుల ప్రవర్తన మీకు నచ్చని కారణంగా వ్యాపార, వ్యవహారాలలో వాళ్ళను దూరంగా ఉంచి లాభపడతారు. ఆర్థిక ప్రయోజనాలను, వ్యక్తుల ప్రవర్తనను, వేరువేరుగా చూడలేరు. ఇది మీ బలహీనతగా ఋజువగుతుంది. సమాజంలో ప్రతి విషయానికీ ధనం ముడిపడి ఉందని కాస్త ఆలస్యంగా గ్రహిస్తారు. వ్యక్తిగతంగా మీకు నచ్చకపోయినా, అయిన వాళ్లకు రహస్యంగా మీ పేరు తెలియకుండా లంచాలు ఇచ్చి మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. మీరు ఊహించిన ఆస్తుల విలువ పెరగదు. ఊహించని చోట ఆస్తుల విలువ పెరుగుతుంది. అమ్మకాలు, ఒప్పందాలు ఖరారు కానందుకు సంతోషిస్తారు. అనుభవం నేర్పిన పాఠాలే మీ గురువులు నిరాదరణ అవమానము మీ ఉన్నతికి సోపానాలు. ప్రతీకారం, ద్వేషం, బహిరంగపరచక సర్దుకు పోవడమే వివేకం. అనంత కాల చక్రంలో ఏర్పడిన సంఘటనలకు చలించక నిలబడతారు. కుటుంబ స్థితిని వృద్ధి చేస్తారు. సరియైన సలహాదారులు, నమ్మకస్తులైన సేవకాజనం లోపించడం ఒక్కటే తీరని సమస్యగా ఉంటుంది. మనస్సులో కల్మషం ఉంచుకుని, దొంగ స్నేహాలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎంత జాగ్రత్తగా ఉన్నా వారివల్ల కొంత నష్టం జరుగుతుంది. కొందరు ఆత్మీయులు దూరమవుతారు. మీ శిష్యులు, మీరు పెంచి పోషించిన వారు మీకు పోటీ వ్యాపారాలు, కార్యాలయాలు పెడతారు. మిమ్మల్ని డామినేట్ చేస్తామని, మీ వద్ద పనిచేసినప్పుడు మంచిగా చూసుకోలేదని, స్వార్థ పరులని ప్రచారం చేస్తారు. వాస్తవానికిది మీకు పెను సవాలుగా నిలిచే అంశం. భగవంతుని మీద భారం వేస్తారు. మీ శక్తి సామర్థ్యాలు మరింత ఉద్దీప్తం (ఎక్కువ) చేస్తారు. సర్వశక్తులు ధారపోసి, మంచి స్థాయిని, స్థానాన్ని కాపాడుకుంటారు. వారి గురించి ఒక్క మాట కూడా వ్యతిరేకంగా మాట్లాడరు. హుందాగా వ్యవహరిస్తారు. ఆకస్మిక విదేశీయానం గ్రహస్థితి సూచిస్తోంది. ఆధునిక జీవితం విసుగు కలుగుతుంది. ప్రకృతి సౌందర్యాన్ని, పల్లెటూరి వాతావరణం ఆస్వాదిస్తారు. బాల్య స్నేహితులతో సత్సంబంధ బాంధవ్యాలు కొనసాగిస్తారు. కుటుంబ జీవనంలో మంచి మార్పులు తెస్తారు. ఒక వ్యక్తి మద్యపానానికి బానిస కావడం మీకు కొరుకుడు పడని అంశం అవుతుంది. జనరల్ నాలెడ్జ్ అభివృద్ధి చేసుకోవడానికి, ఇతర భాషలు నేర్చుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ఇతరులు అభిమానంతో ఇచ్చిన వస్తువులు తీసుకోరాదని, గతంలో మీరు తీసుకున్న నిర్ణయాలు మార్చుకుంటారు. వీలైనంత అందంగా కనిపించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. తాత్కాలికంగా పరిచయమైన స్త్రీతో స్నేహం ఏర్పడుతుంది. ఇదొక రకమైన అనుభూతిగా మారుతుంది. కష్టాలు చెప్పుకునే వేదికగా మారుతుంది. సమాజం విమర్శలకు పుట్టినిల్లు. మీ స్నేహాన్ని అర్థం చేసుకోలేక సహజ ధోరణిలో విమర్శలు వస్తాయి. విమర్శలకు మీ నుండి మౌనమే సమాధానం అవుతుంది. కాలంతో పాటు కొన్ని విషయాలు మర్చిపోవాలి. లేకుంటే సమాజమే మనల్ని మరిచి పోతుంది. మరచిపోవడం సాధ్యమైన విషయం కాదు. మరుపు దేవుడిచ్చిన వరమని అందరికీ ఆ భాగ్యం ఉండదని భావిస్తారు. నిద్రలేని రాత్రులు జీవితంలో చోటు చేసుకుంటాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు, సేవా సంస్థలకు, అనాధ శరణాలయాలకు విదేశీ సంస్థల సహాయం లభిస్తుంది. సంస్థల పురోగతి వల్ల సమాజంలో కీర్తి ప్రతిష్టలు వస్తాయి. అనుభవం కాకముందే ఏది మంచి విషయం? ఏది చెడుది అనేది నిర్ణయించుకోవాలి. అనుభవం మీద అన్నీ తెలుస్తాయి. అన్న సిద్ధాంతం పాటించకండి. కొందరు మీ కుటుంబం మీద నిందలు వేస్తారు. దీనివల్ల కొందరితో దీర్ఘకాలిక శతృత్వం ఏర్పడుతుంది. విద్యా సంబంధ విషయాలలో, వృత్తిలో కొన్ని మార్పులు చేయవలసి వస్తుంది. అంతగా ప్రాధాన్యం లేని డాక్యుమెంట్స్‌కు మీ తెలివితేటల వల్ల ప్రాధాన్యం ఏర్పడుతుంది. స్థిరాస్తులు కొనుగోలు, అమ్మకాల వలన లాభపడతారు. వ్యర్థమైన ప్రయాణాలు, వర్థమైన ఖర్చులు, వీధి పంచాయితీలు,

అర్థం లేని గొడవలు విలువైన సమయాన్ని వృథా చేస్తాయి. రహస్యంగా పెట్టుబడి పెట్టిన కొన్ని విషయ వ్యవహారాలు న్యాయపరమైన చిక్కులలో పడతాయి. మనోధైర్యంతో స్వంత విషయాలు చక్కదిద్దుకోవడమే కాక, మీ ఆత్మీయులను కూడా రక్షిస్తారు. స్త్రీల భాగస్వామ్యం, వారి సహాయ సహకారాలు కీలక సమయంలో మీకు అండగా నిలుస్తాయి. మీ మాటలు, చేతల వల్ల ఎంతగా అభివృద్ధి చెందినా, ఇంట్లో వారిని ఒప్పించలేరు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. సర్పదోష నివారణా చూర్ణంతో స్నానం చేయాలి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**మకరరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. అవివాహితులకు వివాహ కాలం. సంతానం లేని వారికి సంతాన భాగ్యం కలుగుతుంది. మీ పేరు మీద అయిన వాళ్ళు చేసే వ్యాపారం బాగుంటుంది. మీరు స్వయంగా నడిపే బ్యూటీ పార్లర్లు అభివృద్ధి పథంలో ఉంటాయి. సమాజంలో ఒక స్థాయి సాధించాలని తాపత్రయ పడతారు. స్వయంగా, స్వతంత్రంగా జీవించాలని మీ కోరిక. తల్లిదండ్రులు సహోదరి, సహోదరులు, బంధువర్గం ఎంతో ప్రేమగా చూస్తారు. అయినప్పటికీ స్వంత శక్తి సామర్థ్యాలతో ఏదైనా ఘన విజయాన్ని సాధించాలని మీ కోరిక. పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగం పొందుతారు. ఐ.ఎ.ఎస్.,ఐ.పి.ఎస్, ఐ.ఐ.టి వంటి ఉన్నత స్థానాలకు ఎంపికవుతారు. కీలకమైన సమయంలో కుటుంబాన్ని ఆదుకుంటారు. కుటుంబ ప్రతిష్ఠ నిలబెడతారు. క్రీడారంగంలోనూ, కళా సాంస్కృతిక, సాహిత్య రంగాలలోను విశేషంగా రాణిస్తారు. కుళ్ళు రాజకీయాలు మీపై పని చేయని స్థాయికి ఎదుగుతారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆరోగ్యపరంగా కొన్ని జాగ్రత్తలు అవసరం అవుతాయి. కొద్దికాలం గైనకాలజీ సమస్యతో బాధపడతారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక నెరవేరుతుంది. విడిపోదామనుకున్న దంపతులకు కోర్టు ద్వారా విడాకులు మంజూరవుతాయి. జీవితంలో నమ్మక ద్రోహం ఎదురవుతుంది. విహార యాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన మానసిక సంతోషానికి కారణం అవుతుంది. సహోదర, సహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వెనకేసుకు వస్తారు. మీతోటి వారు ఏమీ శ్రమించక పోయినా దాదాపుగా మీతో సరిసమానమైన ఫలితాలు సాధిస్తారు. ఇది మీ ఆలోచనలకు అంతు చిక్కని విషయంగా మారుతుంది. పలుకుబడి, డబ్బు ఎంత పనినైనా సులభ సాధ్యం చేస్తుందని గ్రహిస్తారు. స్వల్పకారణాల వల్ల ఆత్మీయులతో విభేదాలు వస్తాయి. మీరు స్వంతంగా చేసే వ్యాపారాలలో లాభాలు బాగుంటాయి. మార్పురాని మనుషులలో మార్పు తీసుకు రావడానికి ప్రయత్నించవద్దు. వైరి వర్గం వల్ల కుటుంబం ఇబ్బందుల పాలు కాకుండా కాపాడుకోగలుగుతారు. విశ్వాసం లేని నీచ వ్యక్తుల ప్రవర్తన తీవ్రమైన కోపానికి, తీవ్ర నిర్ణయాలు తీసుకోవడానికి కారణం అవుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. ఇతరుల కోసం మధ్యవర్తి సంతకాలు పొరపాటున కూడా చేయవద్దు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వాటి భద్రతకు ప్రాధాన్యం ఇస్తారు. చెక్‌బుక్స్, డాక్యుమెంట్స్ చేజారిపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి. ఈ యాంత్రిక ప్రపంచంలో కొనుగోలు చేయడానికి ప్రేమాభిమానాలు ఉండవని గ్రహించి మనోవ్యాకులత పొందుతారు. అందరి మాటలు, చర్యలు కృత్రిమంగా ఉండడం మీకు మింగుడు పడని అంశంగా ఉంటుంది. కీలక సమయంలో పెద్దల నిర్ణయాలు మీకు ప్రతికూలంగా ఉంటాయి. అయినప్పటికీ పెద్దల మాటే వింటారు. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు మంచి కీర్తి ప్రతిష్టలు వస్తాయి. ప్రతిరోజూ ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి. అష్టమూలికా తైలంతో, అరటినార వత్తులతో దీపారాధన చేయండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**

### జ్ఞాన చూర్ణము

జ్ఞానము పెంపొందించుకోవడానికి అందరూ ఉపయోగించదగ్గది. ఇది ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో సరస్వతి ఆకు చూర్ణము, సరస్వతీ హోమం చేసిన భస్మము, మారేడు పొడి కలిగి ఉంటుంది. తినడానికి అనువుగా ఉండడానికి ఇందులో పటికబెల్లం కలపడమైనది. ఈ జ్ఞాన చూర్ణము చక్కని జ్ఞాపకశక్తిని ఇస్తుంది. చదువుకున్న చదువు గుర్తుండడానికి ఇది తిరుగులేని చిట్కా.

# 2015-2016 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 2 | రాజ - 5 | అవ - 4 |
|---|---|---|---|

**ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం 1, 2, 3, 4 పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు, "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కుంభరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**కుంభరాశి -** కుంభరాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. పోటీ పరీక్షలు, గ్రూప్స్‌కి, సివిల్ సర్వీసులకు ప్రయత్నం చేసేవారికి ఈ సంవత్సర ద్వితీయార్థంలో మెరుగైన ఫలితాలు వస్తాయి. అదేవిధంగా టీచింగ్ ప్రొఫెషన్‌లో ఉన్నవారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. ట్యూషన్లు చెప్పేవారికి డిమాండ్ పెరుగుతుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు అర్హతలకు తగిన ప్రభుత్వోద్యోగం వస్తుంది. ధనం సంపాదించడం కోసం అహర్నిశలు కష్టపడతారు. ఎప్పుడు పడనంత శ్రమ పడతారు. శ్రమకు తగిన ఫలితం మూడొంతులు చేతికి వస్తుంది. చేతికి వచ్చిన ధనం సద్వినియోగం అవుతుంది. మెల్లమెల్లగా బాధ్యతలు, ఋణాలు తీర్చుకుంటారు. కఠినమైన కాలాన్ని అధిరోహించడంలో ఒక వింత అనుభూతి పొందుతారు. ఇంట్లో ఒకరి సంపాదన ప్రారంభం కావడం మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యాభర్తలను కలపడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలించవు. కొంతమందికి పిల్లనిచ్చిన చోట అల్లుడితో సమస్యలు, కొడుకుకి పెళ్ళి చేసి పిల్లను ఇంటికి తెచ్చుకుంటే కోడలితో సమస్యలు గోడపెట్టుగా చెంప పెట్టుగా తయారవుతారు. క్లిష్టమైన ఈ సమస్య నుండి బయటపడడానికి పరిపరివిధాల శ్రమించవలసి వస్తుంది. చాలా విషయాలలో మౌనంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నిజాలు మాట్లాడే స్వేచ్ఛ కూడా ఉండదు. సనాతన సాంప్రదాయాలకు పాతర వేసి ఆధునిక, కృత్రిమ జీవితానికి అలవాటు పడి సంసార విహీనంగా ప్రవర్తిస్తున్న వారిని, వీరిని ప్రోత్సహిస్తున్న వారిని ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అత్యంత సన్నిహితమైనవి వివాహ జీవితాలు, అత్యంత బలహీనమైనవి వివాహ బంధాలు అని సరిపెట్టుకుంటారు. రెండవ వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి ఈ సంవత్సరం బాగుంది. ఏ విషయంలోనైనా వీరోచిత పోరాటం చేస్తారు. క్షుద్ర రాజకీయాలకు పాల్పడరు. పదేపదే గతం గుర్తుకు వస్తుంది. గతంలోని మధుర స్మృతులన్నీ చేదు అనుభవాలుగా నెమరు వేసుకోవడం బాధాకరంగా మారుతుంది. ఒకనాడు ఎంత ఘనకార్యమని, శుభకార్యమని ప్రశంసింపబడిన నిర్ణయాలకు నేడు విచారించవలసి వస్తుంది. కాలగమనంలో కలిసిపోయిన మీ ఆత్మీయుల జ్ఞాపకాలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. కొంతమందికి రాత్రిపూట నిద్రపట్టదు. తెల్లవారుఝామున నిద్రపడుతుంది. ఒక విధంగా ఇది చంద్రాస్తమ నిద్రగా మారుతుంది. కాలం గడుస్తున్నా మరుపుకురాదు. మిమ్మల్ని అభిమానించే స్త్రీ ఆకస్మికంగా మనస్సు మార్చుకుంటుంది. ఇది మీకు మింగుడు పడని అంశంగా మారుతుంది. అనారోగ్య కారణాల వల్ల ఒక ముఖ్యమైన ఇంటర్వ్యూలో మీ ప్రతిభా పాటవాలు ప్రదర్శించలేరు. జ్వరంతో ఉండి పోటీ పరీక్షలు వ్రాస్తారు. కీలకమైన ఘట్టాలలో ఈ విధమైన అనారోగ్యం ఇబ్బంది పెడుతుంది. అయినా ఫలితాలు మీకు అనుకూలంగానే ఉంటుంది. ఇలాంటివి సంభవించకుండా నిత్యం నాగసింధూరం ధరించండి. పెద్దవాళ్ళు చూసిన సంబంధాలలో కట్నకానుకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఆధీనంతో పలు బాధ్యతలు నిర్వహించాలని యోచిస్తారు. కాంట్రాక్టర్ల తాలూకు బిల్లులు ఆలస్యం కావడంతో ఇబ్బంది పడతారు. చివరకు లంచం ఇచ్చి బిల్లు పాస్ చేయించుకుంటారు. మీ దగ్గర సబ్‌కాంట్రాక్టులు తీసుకున్నవారు నిర్మాణాలకు పాల్పడతారు. కాంట్రాక్టుకు సంబంధించిన పనులు చేయడానికి ఋణాలు చేయవలసి వస్తుంది. నిర్మాణం పూర్తి కావడానికి, చెల్లింపులు జరగడానికి మధ్య వ్యవధి ఎక్కువగా ఉంటుంది. రాజకీయ జీవితం బాగుంటుంది. షష్ఠమంలో సంచరించు గురు గ్రహ ప్రభావం, దశమ స్థానంలో సంచరించు శని గ్రహ ప్రభావం, అష్టమంలో సంచరించు రాహు గ్రహ ప్రభావం, ద్వితీయంలో సంచరించు కేతు గ్రహ ప్రభావం, గురు శుక్రమౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. జ్యేష్ఠ కుమారుని వల్ల, లేక జ్యేష్ఠ కుమార్తె వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

నీచ రాజకీయాలను వంటబట్టించుకున్నవాళ్ళు పోటీ దారులు అవుతారు. అలాంటి వ్యక్తులతో తలపడటం ఇష్టం లేక పోయినా తప్పని స్థితి. విదేశీయాన వ్యవహారాలు, ఉద్యోగంలో బదిలీ, మీరు ఆశించినట్లుగానే అగుతాయి. ప్రతి పనికీ రెండవ యత్నంలో గాని, సంపూర్ణ ఫలితం లభించదు. మీరు ఆదరించి, మనిషిని చేసి సింహాసనం ఎవరికైతే కట్టబెట్టినారో వాళ్ళు మీకు సహాయం చేయకపోగా మీకు గిట్టని వ్యక్తులకు, ఒకప్పుడు వాళ్ళకూ శత్రువులయిన వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆవేశాన్ని, నమ్మక ద్రోహాన్ని మనసులోనే ఉంచుకొని తగిన ప్రతి వ్యూహం పన్నుతారు. అనుకున్నది సాధిస్తారు. ఏవిధంగానైనా, ఎక్కడున్నా మీదే పైచేయి అని నిరూపించుకుంటారు. శుభ కార్యాలు చేస్తారు. విదేశాల నుండి సహాయం అందుతుంది. ప్రజాసంబంధాలు మరింత మెరుగు పరచుకోవలసిన స్థితి అవసరమని భావిస్తారు. ధనం ప్రవాహంలా వస్తుంది, పోతుంది. వ్యాపారంలో గుడ్‌విల్ పెరుగుతుంది. విద్య వల్ల కీర్తి, పోటీ పరీక్షలలోవిజయం వల్ల స్థిరత్వం సాధిస్తారు. అదనపు ఆదాయం సమకూర్చుకునే విషయాల్లో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. రాని బాకీలు రాకపోగా వివాదాస్పదం అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. మీరు ఒకచోట బలహీన పడినా మరొక చోట బలపడతారు. దైవానుగ్రహం లేదని మాత్రం నిరాశ పడవద్దు. మీ శక్తి, పేరు ప్రఖ్యాతులు, నైతిక ధర్మం చాలా విషయాల్లో అండగా నిలుస్తాయి. ప్రభుత్వపరంగా రావలసిన పెండింగ్ బిల్స్ వస్తాయి. లాభాలు లేని చోట పేరు వస్తుంది. అది ధనం కన్నా ఎక్కువగా మీకు ఉపకరిస్తుంది. శుక్రమౌఢ్యమి కాలంలోజాగ్రత్త వహించండి. వస్తు భద్రత, ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరము, పన్నులు వసూలు చేయు అధికారుల వల్ల చిక్కులు వస్తాయి. పితూరీలు, పిటీషన్స్, ఆకాశరామన్న సందేశాలు ఇబ్బంది కలిగిస్తాయి. న్యాయస్థానాలలో తీర్పులు అనుకూలంగా వస్తాయి.

ప్రజా జీవితంలో విశేష ప్రభావం చూపించే అంశాలను మీరు నియంత్రించగలరు. మీకు ఇవి కలసి వస్తాయి. ఆకస్మిక కీర్తియోగం సంభవం. ఆర్థిక స్థితి సంవత్సర ద్వితీయార్థంలో మెరుగుపడుతుంది. ఇంట్లో మరొకరి సంపాదన మొదలవుతుంది. గృహంలో అంతర్గత బేధాభిప్రాయాలను సరిదిద్ద లేరు. ఇది మీ లోటుగా పరిణమిస్తుంది. శుభకార్యాల విషయంలో మీ మాట నెగ్గించుకుంటారు. ప్రేమ వివాహాల పట్ల మీ అభిప్రాయాలను స్పష్టం చేయవలసి వస్తుంది. తీర్పులు చెప్పి బలమైన జన వర్గానికి దూరం అవుతారు. అధ్యాత్మికత మీద ఆసక్తి పెరుగుతుంది. నూతన విషయాలు గ్రహిస్తారు, ఆచరిస్తారు. పరభాషా ప్రావీణ్యం, సాంకేతిక విద్య, కళా నైపుణ్యం, వైద్య విద్య, క్రీడా నైపుణ్యం మొదలైనవి గుర్తింపుకు నోచుకొని ఉన్నత స్థితికి బాటలు వేస్తాయి. మీ మాటకు, సంతకానికి విలువ పెరుగుతుంది. స్థిరాస్తులు అమ్మకుండా కాపాడుకోగలుగుతారు. నూతన ఆస్తులను కొనుగోలు చేస్తారు. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్లలో. లోపాలు గ్రహించి, జాగ్రత్త పడతారు. సీజనల్ వ్యాపారాలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు గనులు, భూవ్యాపారం, లాభాల దిశలో పయనిస్తాయి. సందర్భాన్ని బట్టి అవసరమైతేనే మాట్లాడండి. లేక ప్రకటన చేయండి. సంతానం పై వచ్చిన దుష్ప్రచారం నిజం కాదని నిరూపిస్తారు. సరిదిద్ద వలసిన వివాదాలు మితిమీరతాయి. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మేలు జరుగుతుంది. మీకు మేలు జరిగే పత్రాలు అధికారుల సుముఖానికి ఆలస్యంగా చేరతాయి.

మీ వ్యక్తిగత వృత్తి, ఉద్యోగాల పరంగా రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది. ఇది మీ నిర్లక్ష్యం వల్లనే జరుగుతుంది. మీ వైరి వర్గానికి కొమ్ము కాస్తున్న వారు బలహీనులవడం మీకు ఆయాచితపరంగా మారుతుంది. ఆర్థిక స్థిరత్వం సాధించి సంతృప్తి పొందుతారు. ఖర్చులు వృథా కావు. పెట్టుబడిగా భావించండి. మహోన్నతమైన పనులు సాధించుకొనడానికి మహోన్నత వ్యక్తుల సహకారం అవసరం లేదని నిరూపిస్తారు. జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలను ప్రభావితం చేస్తుంది. ఇది కీలకమైన అంశమని గుర్తించండి. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు అక్కడ చేసిన అప్పులు తీర్చడానికి ఇక్కడ ఉన్న ఆస్తులపై ఆధారపడతారు. ఇక్కడ ఆస్తులు అమ్ముడు పోక, అక్కడ అప్పులు తీర్చలేక ఇబ్బంది పడతారు. మీ శక్తి సామర్థ్యాలతో ఈ సమస్యకు పరిష్కారం కనుగొంటారు. అనేక సమస్యలు వస్తుంటాయి. ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు దొరుకుతుంటాయి. అనంత విశ్వంలో ఎన్నో గ్రహ శకలాలు భూమిని దాటుకుంటూ వెళ్ళిపోతుంటాయి. ఈ గ్రహ శకలం భూమిని తాకవు. తాకుతాయోమోనని మేధావులు, శాస్త్రవేత్తల ఆందోళన అన్నింటికీ అతీతంగా భగవంతుడు తీసుకున్న నిర్ణయం వల్ల శకలాలు భూమిని తాకవు. అదేవిధంగా సమస్యలు మీ వరకూ వస్తాయి. కానీ మిమ్మల్ని పడగొట్టవు. వ్యాపారావకాశాలు వృద్ధి అవుతాయి. నూతన ప్రాంతాలలో మీ ఉత్పత్తులు అమ్ముడవుతాయి. వ్యాపారంలో రొటేషన్లు లాభాలు పెరుగుతాయి. పెళ్ళిళ్ళ వంటి పెద్ద కార్యక్రమాలు, వివాహాది శుభకార్యాలను ఘనంగా చేయగలుగుతారు. ఈ రాశిలో జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులకు ఒక వింత సమస్య ఎదురవుతుంది. దీనిని మీరు తేలికగా తీసుకోవాలి. మీరు పరీక్షలు వ్రాసేటప్పుడు మీరు వ్రాసిన దానిని కాపీకొట్టిన వారు మంచి ఫలితాలు సాధిస్తారు. అసలుకన్నా నకిలీకి ఎక్కువ మార్కులు ఎలా వచ్చాయో మీకు అర్థం కాదు. దీనిని మనసులోకి తీసుకోవద్దు, బాధపడవద్దు. అంతిమ విజయం మీదే అవుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించాలి. ప్రతిరోజూ మహాగణపతిని పూజించండి. అతీంద్రీయ శక్తులు ఉన్నాయని, మహిమ కలిగిన మనుషులు మనకు బాగా సన్నిహితులని కొద్దిపాటి పెట్టుబడితో నిధులు, నిక్షేపాలు తవ్వమని బాగుపడదామని మోసకారి మాటలు చెప్పే వారిని దగ్గరకు కూడా రానీయరు. ఇలాంటి వారి వల్ల సమాజానికి కీడు జరుగుతుందని భావిస్తారు. వారికి తగిన బుద్ధి చెప్పి, వారిని మరెవరూ దగ్గరకు రానీయకుండా అందరినీ అప్రమత్తం చేస్తారు. దేవాలయాల సొమ్ము తిన్న వారెవరూ బాగుపడరని ఆచరణలో మీ కళ్ళముందు ఋజువవుతుంది. ఎందుకంటే ఆలయాల పరిరక్షణ గురించి, ఆస్తుల గురించి, రాబడి గురించి, ధూపదీప నైవేద్యాల గురించి అన్నింటినీ సక్రమంగా ఒక మార్గంలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలకు ఒక బలమైన వర్గం అడ్డుపడుతుంది. అందినంత దోచుకుంటారు. చివరకు బొక్కబోర్లా పడతారు. మీ కృషి వ్యర్థం కాలేదు. అని తెలియజేయడానికే ఈ ప్రస్తావన. సాహిత్య, సాంస్కృతిక సభలు, కళా సంబంధమైన పోటీలు మొదలైనవి ఘనంగా చేస్తారు. ఎక్కడైతే సామర్థ్యం, నిపుణత ఉంటాయో, వాటిని ప్రోత్సహించాలని నిర్ణయించుకుంటారు. మీకు ఎదురైన అనుభవాలు ఇతరులకు ఎదురు కారాదని భావిస్తారు. టీ,కాఫీ, హోటల్ వ్యాపారులకు చిల్లర సరుకులు అమ్మేవారికి, కమీషన్ ఏజెంట్లకు, ట్రావెల్ ఏజన్సీలకు, బ్యూటీ పార్లర్లకు, చెప్పుల షాపులవారికి, కోడిగుడ్ల వ్యాపారులకు, పైరసీ సీడీలు అమ్మేవారికి, ఫ్యాన్సీషాపుల వారికి, గాజుల ఉత్పత్తిదారులకు, గిల్టు నగల వ్యాపారులకు, ఫర్నిచర్ వ్యాపారులకు, బేకరీలు నడిపే వారికి, గృహ నిర్మాణ సామాగ్రి అమ్మేవారికి, ముద్రణ, ప్రచురణ రంగాల వారికి, మిల్లులు, పిండిమరలు నడిపేవారికి, ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మేవారికి, సుగంధ ద్రవ్య వ్యాపారులకు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులకు కాలం అనుకూలంగా ఉంది. నూటికి తొంభైశాతం లాభాల బాటలో నడుస్తాయి. ఫైనాన్స్ వ్యాపారంలో దిగి దివాలా తీసిన మీ మిత్రవర్గాన్ని ఆదుకోవలసిన అవసరం. మీకు ఏర్పడుతుంది. పలుకుబడి ఉపయోగించి ఋణం ఇప్పించగలుగుతారు. జూదరులకు, కోడిపందేలకు నిర్వహించేవారికి, అందులో పాల్గొనే వారికి కాలం ప్రతికూలంగా ఉంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న క్లబ్బుల మీద పోలీసుల దృష్టి పడుతుంది. జాగ్రత్త వహించండి. సంపాదనకు కొంతకాలం విరామం వేచి ఉండాలి. కాలానికి ఎదురీదకూడదని గ్రహిస్తారు. ఆర్థికపరమైన అభివృద్ధి సాధించడానికి సరికొత్త వ్యూహాలు రచిస్తారు. కొన్ని సందర్భాలలో తాత్కాలికంగా ఇతరుల సొమ్ము వాడుకోవలసి వస్తుంది. నిత్య జీవితంలో సంసార సంబంధమైన ఖర్చులు, పిల్లల ఖర్చులు, మీ వ్యక్తిగత ఖర్చులు అంచనాలను దాటి పోతాయి. ఈ ఖర్చులలో కోత విధించడానికి వీలులేని పరిస్థితి. అభివృద్ధి కోసం, సమాజం కోసం ఆ మాత్రం ఖర్చు పెట్టాలి. ఉదయించే సూర్యుడిని సతీసుమతి తప్ప మరెవరూ ఆపలేరు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మిమ్మల్ని శత్రువర్గం ఆపలేదు. నిస్సంశయమైన సూర్యోదయం వంటి అభివృద్ధిని మీరు సాధించగలుగుతారు. మీరు కోల్పోయిన వన్నీ తిరిగి సాధిస్తారు. సమాజంలో మీ గుడ్‌విల్ నిలబెట్టుకుంటారు. ఏ విధంగా ధనం సంపాదించారన్నది గోప్యంగా ఉంచుతారు. అవకాశవాదుల నిజ స్వరూపం కొన్ని సందర్భాలలో బట్టబయలవుతుంది. ఏమాత్రం ఉపేక్షించకుండా వారిని వెళ్ళగొడతారు. పిల్లల్ని అతి గారాబం చేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులు మీకు ఇబ్బంది కలిగిస్తాయి. ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేక జ్యోతిష్కులను సంప్రదిస్తారు. మీరు ఊహించినట్టుగానే యంత్ర,భూమి, వాహన, సంబంధ విషయాలు లాభిస్తాయి. అందరి సహాయం తీసుకుని కొన్ని శుభకార్యాలు పూర్తి

చేస్తారు. ప్రతిచోటా పోటీ అనారోగ్యకర వాతావరణం. సహాయ నిరాకరణ, అవినీతి మొదలైన ఈతి బాధలు అధిగమించి మీ అంతరాత్మసాక్షికి, మీరు నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. గురు మౌఢ్యమి, శుక్రమౌఢ్యమి ఏర్పడినప్పుడు జాగ్రత్తలు అవసరం. పూజలు, హోమాలు మొదలైన శాంతిక్రతువులు చేయాలి.


గతంలో మీకు అనుకూలంగా వచ్చిన ఉత్తర్వులు ఈ సారి అమలుకు నోచుకుంటాయి. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. సమాజంలో మంచి వ్యక్తిగా పేరు లభిస్తుంది. దైవానుగ్రహం వల్ల, పెద్దల అశీస్సుల వల్ల ఆర్థికంగా బలపడతారు. నిలువ చేసిన ధాన్యాల వల్ల లాభపడతారు. సివిల్ కేసుల్లో తీర్పులు అనుకూలంగా వస్తాయి. ఈ సంవత్సరం మహాపాశుపతహోమం చేయించడం మంచిది. విద్యా సంబంధ విషయాలు, ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో సీట్ల విషయాలు లాభిస్తాయి. మీకు రావలసిన వడ్డీలు సక్రమంగానే వస్తాయి. గతంలో పెట్టుబడి పెట్టిన సొమ్ము యథాతథంగా తిరిగి వస్తుంది. లాభాలు రావు. లాభాలు రాకపోయినా పెట్టిన సొమ్ము వచ్చినందుకు సంతోషపడతారు. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల తాత్కాలికంగా ఇబ్బందులు ఏర్పడతాయి. బిడ్డల కాపురాలు సరిదిద్దడానికి శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. విద్యార్థినీ, విద్యార్థులకు అధ్యాపకుల వల్ల నష్టం కలిగే అవకాశం ఉన్నది. నిరాశ, నిస్పృహలకు అతీతంగా దృఢచిత్తం కలిగి ఉంటారు. మీకు సంబంధం లేని చిల్లరమల్లర సమస్యలు ఇబ్బంది పెడతాయి. తక్కువ స్థాయి వ్యక్తులతో కలిసి పని చేయడానికి ఇష్టపడరు. ప్రయోజనాలు వదులుకుంటారు. అంగట్లో అమ్మకానికి అన్నీ ఉన్నాయి, కొనడానికి మన వద్దే డబ్బు లేదన్న వాస్తవాన్ని గ్రహిస్తారు. ఈ అవినీతి ప్రపంచంలో ధనంతో కాని పని లేదని గ్రహిస్తారు. న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా రావలసిన ప్రయోజనాలకు కూడా సమాజంలో ధనంలో వెచ్చించాల్సిన దుస్థితి దాపురించిందని బాధపడతారు. ధర్మానికి, న్యాయానికి కాని కాలం సంభవించిందని బాధపడతారు. చదివిన ధర్మశాస్త్రాల సారాంశం తెలిసి వస్తుంది. పెద్దలు చెప్పిన నీతి సూత్రాలు, ధర్మసూత్రాలు పాటించినందుకు తగిన శాస్తి జరిగిందని మీకు మీరే సరిపెట్టుకుంటారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కూళ్లు, విద్యాలయాలు లాభాల బాట పడతాయి. మీ సంస్థకు సమాజంలో మంచి పేరు వస్తుంది. దేవుడి పేరు మీద చందాలు వసూలు చేసి స్వంతానికి వాడుకునే ఆధ్యాత్మిక ప్రబుద్ధులు మీకు తెలుస్తారు. హిందూ, ధర్మాన్ని కాటాలో వేసి అమ్ముకుంటున్న వారి భాగోతం మీడియా ద్వారా తెలియజేస్తారు. ఇది సంచలనం అవుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం సత్ఫలితకరంగా ఉంటుంది. జీవితాశయం నెరవేరుతుంది. ఆర్థిక ప్రయోజనాలు నెరవేరుతాయి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణ చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**కుంభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** కుంభరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి మంచిమంచి అవకాశాలు కలిసి వస్తాయి. వ్యాపారానికి ప్రచారం కూడా కలిసి వస్తుంది. మారుతున్న కాలాన్నిబట్టి ధరలు కొంచెం పెంచాలని నిర్ణయించుకుంటారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. సంసారంలో అన్యోన్యత బాగుంటుంది. జీవిత భాగస్వామితో వాగ్వివాదాలు వద్దు వారు శ్రమిస్తున్నదీ కుటుంబం కోసమేనని గ్రహించండి. ప్రేమ వివాహాలు విఫలమవుతాయి. అందుచేత వాటి మీద పెద్దగా ఆశలు పెట్టుకోకండి ప్రేమ పేరుతో నమ్మించి మోసం చేసే వంచకులను దూరంగా ఉంచండి. ప్రతిష్టాత్మక ఉద్యోగం పోటీ పరీక్షల ద్వారా సాధిస్తారు. సాంకేతిక విద్యలో, వైద్య విద్యలో రాణిస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా ఉంటారు. మీ గురించి మీరు ఆలోచించే దానికన్నా కుటుంబ సభ్యుల గురించి ఆలోచించేదే ఎక్కువ, వంశం వృద్ధి చెందుతుంది. ఇంట్లోచంటి పిల్లలు పోరాడతారు. బ్యూటీపార్లర్లు, అలంకార వస్తు సామాగ్రి అమ్మకం లాభిస్తాయి. రాజకీయ జీవితం బాగుంటుంది. చాలా మందికి మీరు ఆదర్శం అవుతారు. అసూయకు కూడా మీరే కారణం అవుతారు. స్త్రీ సంక్షేమ ఉద్యమాలలో పాల్గొంటారు. ఉద్యోగ పరంగా వచ్చిన మార్పులు ఇబ్బంది కలిగిస్తాయి. గతించిపోయిన వ్యక్తుల జ్ఞాపకాలు బాధిస్తాయి. వారి ఆత్మశాంతికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపార సంబంధ విషయాలలో అప్పులు ఎక్కువగా ఇవ్వవలసి రావడం ఇబ్బందికరంగా మారుతుంది. మారిన రాజకీయ ప్రాంతీయ విషయాలు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ లాభిస్తాయి. అన్యభాషలు నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. మీరు ద్రోహం చేశారని భయపడుతున్న వ్యక్తులే మీకు అన్ని విధాలా సహాయ పడతారు. తండ్రి పరపతి, అండదండలు ఆయన పట్ల అభిమానం కలిగిన వ్యక్తులు చాలా విషయాలలో అండగా నిలుస్తారు. మాతృ సంబంధ వర్గీయులు సత్సంబంధాలు ఉండవు. మీ జీవితాన్ని నూతన కోణంలో ఆవిష్కరించుకోవాలని అది కూడా స్వయం శక్తితో సాధించుకోవాలని విశేషంగా శ్రమిస్తారు. మీ ఆశయ సాధనకు ప్రారంభంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా, పరిస్థితులు అనుకూలించక పోయినా మరో అవకాశం దొరకబుచ్చుకుని అనుకున్నది సాధిస్తారు. చదువుకున్న చదువుకి సార్థకత ఏర్పడుతుంది. మనసులో ఉన్న భావాలను ఇతరులతో పంచుకోవడానికి ఇష్టపడరు. కొంతకాలం నిరుత్సాహం, వత్తిడి మిమ్మల్ని క్రుంగదీస్తాయి. గృహ నిర్మాణ ఆలోచనలు వాస్తవ రూపం దాలుస్తాయి. కొంతమంది వ్యక్తుల పట్ల మీకున్న అభిప్రాయాలు మార్చుకుంటే మేలు జరుగుతుంది. లేకపోతే జీవితంలో చేదు అనుభవాలు ఎదుర్కోవలసి వస్తుంది. మీమీద ఉన్న నైతిక బాధ్యతల్ని విస్మరిస్తారు. ఎవరి మీదో ఉన్న కోపాన్ని అందరిమీద చూపిస్తారు. అందులో నిర్దోషులు కూడా ఉన్నారని గ్రహించలేరు. ఆరోగ్యం మధ్యమధ్యలో నలతగా ఉంటుంది. కీళ్ళ నొప్పులు, చెవి గొంతు, ముక్కు నొప్పి ఏర్పడవచ్చు. మెడిటేషన్, యోగా పట్ల శ్రద్ధ కలిగి ఉంటారు. వాటి పట్ల పెద్దగా ప్రయోజనం కనిపించదు. కళా,సాంస్కృతిక రంగాలలో ఉన్నవారికి ఈ సంవత్సరం బాగుంది. మీ ప్రతిభాపాటవాలు విశేషమైన గుర్తింపునకు నోచుకుంటారు. కుళ్ళు రాజకీయాలు, కుల రాజకీయాలు ఎదురైనా చివరకు మీ స్వార్థమే నెగ్గుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి, అవివాహితులకు వివాహప్రాప్తి సంవత్సర ద్వితీయార్థంలో సంభవం పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారు వచ్చిన సంబంధాలకు వంకలు పెట్టకుండా సర్దుకుపోయే ధోరణి అవలంబించడం మంచిది. మీరు చేసే వ్యాపారాలు, వృత్తి, ఉద్యోగాలలో మీ స్థానం పదిలంగా ఉంటుంది. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**



# 2015-2016 లో మీనరాశి ఫలితములు

| ఆదాయం - 2 | వ్యయం - 8 | రాజ - 1 | అవ - 7 |
|---|---|---|---|

**పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1, 2, 3, 4 పాదములు, రేవతి 1, 2, 3, 4 పాదముల యందు పుట్టినవారు, "ది, దు, శ్యం, ఝా, దా, దే, చా, చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2015-2016 సంవత్సర ఫలితములు

**మీనరాశి -** ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. గతంలో మీ జీవిత భాగస్వామి పేరు మీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరే చోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. దుష్ట స్నేహితుల బారి నుండి మీ వారిని రక్షించుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాలనిస్తాయి. కొన్ని సందర్భాలలో కీలక స్థానంలో ఉన్న అధికారులు చెప్పుడు మాటలు విని, మీ నుండి కనీసం వివరణ కూడా కోరకుండా ఏకపక్ష నిర్ణయాలు చేస్తారు. లౌక్యంగా ప్రతిఘటించి, వాస్తవాలు నిరూపించి మీ ప్రయోజనాలు, మీ స్థానాన్ని కాపాడుకోగలుగుతారు. కమర్షియల్ ఏరియాలో విలువైన షాపుకాని, స్థలంకాని కొనుగోలు చేయగలుగుతారు. మీ సన్నిహితుల ప్రవర్తన నానాటికీ దిగదుడుపుగా ఉంటుంది. తోలు ఉత్పత్తులలో చేయు వ్యాపారాలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాలు కలిసి వస్తాయి. నౌకా రవాణా, జల రవాణా లాభిస్తుంది. వివాహాది శుభకార్యానికి సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు విసుగు పుట్టిస్తాయి. దైవానుగ్రహం వల్ల, మీప్రమేయం లేకుండానే ఆకస్మికంగా పెళ్ళి సంబంధం కుదురుతుంది. పది రూపాయలు ఖర్చయ్యే చోట, ఇరవై రూపాయలు ఖర్చు చేసి ఆ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తారు. చార్టెడ్ అకౌంటెంట్స్ వారికి ఈ సంవత్సరం బాగుంది. కీర్తి ప్రతిష్టలు లాభిస్తాయి. అయితే క్లయింట్స్ నిబద్ధత గురించి ఒకటికి రెండు సార్లు ఆలోచన చేయండి. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రొఫెసర్ల వల్ల అన్యాయం జరుగుతుంది. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తాయి. వీసా స్టాంపింగ్‌కు వెళ్ళే వారికి అనుకూల కాలం. పచ్చళ్ళు, తినుబండారాలు మొదలైన వాటిని మీ అభిరుచి ప్రకారం తయారు చేయించి బంధుమిత్రులకు పంచుతారు. పూల మొక్కల పెంపకం వల్ల, తోటల పెంపకం వల్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. సమాజంలో పేరు ప్రతిష్టలు కలిగిన రాజకీయ నాయకులతో సంబంధ, బాంధవ్యాలు పెరుగుతాయి. కులం వల్ల కాని, మతం వల్ల కాని, వర్గం వల్ల కాని ప్రాంతీయ తత్వం భావాల వల్ల కాని మీరు లబ్ది పొందుతారు. దీని ద్వారా గతంలో మీకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోగలుగుతారు. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ప్రతికూల గ్రహస్థితి కారణంగా శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తుంది. వారిలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది. మీపై దుష్ప్రచారం చేసిన వారికి రావలసిన రాజకీయ పదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వారందరికీ తెలిసివస్తుంది. నిష్కారణమైన వైరానికి, ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదని తగిన మందు వేస్తారు. ఒకానొక సందర్భంలో వ్యాపారం నిమిత్తం కొన్ని అహ్వానాలు మీకు వచ్చిన తర్వాత భాగస్వాములందరినీ పరిశీలిస్తారు. వారి భావాలు తెలుసుకుంటారు. ఈ నలుగురు భాగస్వాములతో వ్యాపారం చేసే కన్నా నాలుగు గేదెలు పెట్టుకుంటే మంచిదని భావిస్తారు. గతంలో ఎదురైన చేదు అనుభవాలే మీకు కారణమవుతాయి. ఉద్యోగంలో స్థాన చలనం తప్పక పోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికి కాపాడుకోగలుగుతారు. కుటుంబంలో, బంధువుల్లో ఏకాభిప్రాయం సాధించి కొన్ని గడ్డుసమస్యలు పరిష్కరిస్తారు. సంతానం ద్వారా చిన్నచిన్న సమస్యలు ఏర్పడతాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం విషయంలో మానసికమైన వత్తిడి తరచు విసుగు కలిగిస్తుంది. డాక్యుమెంట్స్, లీజులు, డైరీలు లిఖిత పూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో లాభపడే అవకాశాలున్నాయి. నిపుణులను సంప్రదించి కొనుగోలు చేస్తారు. కార్యాలయంలో పని చేయని సోమరిపోతులను ఉపేక్షిస్తారు. మీ నుండి తగిన దండన లభించకపోవడం వల్ల పరోక్షంగా మీరు వారిని సమర్థించారన్న అపోహలు వస్తాయి. కుటుంబ వ్యవహారాలతో ముడిపడి ఉన్న ఈ వ్యవహారంలో ఒక్కసారిగా తొందరపడడం సరైన చర్య కాదు. అని మనస్సులో సర్దిచెప్పుకుంటారు. పలుకుబడి కలవారితో స్నేహాలు మరింత బలపడతాయి. పదేపదే స్నేహితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించవలసి రావడం చికాకుగా మారుతుంది. గృహంలో ఈ విషయం పట్ల అశాంతి పెరుగుతుంది. ఎవరు ఎక్కువ? ఎవరు తక్కువ? అనేది తేల్చమని గొంతుమీద కూర్చుంటారు. విదేశాలలో నివసించే వారికి గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. కీళ్ళ నొప్పులు, పాదాల నొప్పులు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి తిరిగి మంచి రోజులు వస్తాయి. మీ వాక్చాతుర్యం, శక్తి సామర్థ్యాలు మంచి ఫలితాన్నిస్తాయి. ధనం ఎంత వచ్చినా చేతిలో నిలవడం లేదన్న దిగులు తీరుతుంది. నిలువు ధనం ఏర్పడుతుంది. మీ వ్యసనాలు సమర్థించుకునే ప్రయత్నాలు చేస్తారు. పగలు, ప్రతీకారాలకు దూరంగా ఉంటారు. నరదృష్టి అధికంగా ఉంది. నాగసింధూరం ధరించండి.

ఎన్ని సమస్యలు ఉన్నా ప్రశాంతంగా నిద్రపోగలరు. నీళ్ళు ఎక్కువగా తీసుకుంటారు. స్నానాభిలాషులు, బంధువర్గం ఉన్నత స్థానాలలో ఉంటారు. వాళ్ళ సహాయ సహకారాలు

నామమాత్రం బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి. కళాసాహిత్య రంగాలలో మంచి ఆసక్తి, నిపుణత ఉంటుంది. అనువంశిక ఆస్తులను వృద్ధి చేయగల తెలివితేటలు ఉంటాయి. ఆస్తులు దక్కడం అనుమానాస్పదం. బంధువర్గం తండ్రిని మోసగించి ఆర్థికంగా నష్టపరుస్తారు. వ్యక్తిగత సంపాదన, జీవిత భాగస్వామి అదృష్టం తోడయి, మంచితనంతో ఆస్తి, ధనం సంపాదిస్తారు. మంచి ఆశయం కోసం మంచివాళ్ళ సాంగత్యం కొరకు, భాగస్వామ్యం కొరకు ఎదురు చూస్తారు. ఇలాంటి ప్రయత్నాలు ఫలించి ఐకమత్యంతో మంచి ఫలితాలు సాధిస్తారు. మరింత మంచి ఫలితాలు సాధించే సమయంలో విబేధాలు, సత్ ప్రవర్తన లేని వ్యక్తుల జోక్యం వల్ల ఆశయ సాధనకు విఘాతం కలుగుతుంది. ఆధ్యాత్మిక విషయాలు, ఆచారవ్యవహారాలు, వేదాంత, తత్వ సంబంధిత, జ్యోతిష్య, వాస్తు, హోమియోపతి, గణితం మొదలైన వాటిల్లో ప్రావీణ్యత కలిగి ఉంటారు. సంగీతాభిమానులు, క్రీడాభిమానులు, ఈ అభిమానం జీవితంలో ముఖ్యమైన మలుపులకు దారితీస్తుంది. ఇతరుల మాయమాటల ప్రభావం చాలా కాలం వీరి మీద పని చేస్తుంది. తనకంటూ సొంతశైలి అవసరమని ఆలస్యంగా గ్రహిస్తారు. స్వయం పర్యవేక్షణ లేక ఇతరుల మీద పూర్తిగా బాధ్యతలు వదిలివేయడం వల్ల కొన్ని అనుభవాలు నేర్చుకుంటారు. మంచితనం, కుటుంబ వంశగౌరవం చాలాసందర్భాలలో ఆదుకుంటుంది. ఎవరో అద్భుతాలు సాధించి ఉద్ధరిస్తారని ప్రోత్సహిస్తారు. అవి ఫలించవు మీరే కష్టపడి సాధిస్తారు. అంటే సామర్థ్యం లేని వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా, కార్యనష్టం, సమయం వృథా కావడం జరుగుతుంది. ఎవరిని ఏ పనికి వినియోగించాలో బేరీజు వేయడంలో చాలాసార్లు పొరబడతారు. విదేశాలకు సంబంధించిన అంశాలు, అన్యభాషలకు సంబంధించిన అంశాలు ముఖ్య సమయంలో కలసి వస్తాయి. ధనవంతులైన స్నేహిత వర్గం మధ్య మధ్యలో సహాయపడతారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సభా కార్యక్రమాల నిర్వహణలో మంచి పేరు లభిస్తుంది. సంతానం మంచి స్థాయిని సాధిస్తారు. జీవితంలో అందరు నిలబడతారు. గురు, శుక్ర, శని దశలు బాగుగా యోగిస్తాయి. ప్రకృతికి, సహజత్వానికి దగ్గిరగా జీవితం గడపాలన్న ఆశయం నెరవేరుతుంది. ప్రచార సాధనాలు, మీడియాతో ముఖ్య విషయాలు ముడిపడి ఉంటాయి. స్వజనులు, బంధువర్గం లేక కుల వర్గానికి చెందిన ఓ వ్యక్తి వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. నిష్కారణ శతృత్వం ఏర్పడుతుంది. మనుషుల మనోభావాల్ని స్పష్టంగా చదవగలరు. ధనం లేకపోయినా దర్జాగా జీవిస్తారు. విలాసవంతమైన జీవితం గడుపుతారు. మీతో ఉన్న అవసరాలే స్నేహానికి, బంధువర్గానికి కారణం అవుతాయి. మీతో అవసరాలు తీరిన తర్వాత కూడా స్నేహ బాంధవ్యాలు నిలబడతాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఆశించిన గుర్తింపు మాత్రం లభించకపోవచ్చు. ఎక్కువ ఆశలు లేకపోవడం, కొన్ని విషయాలపై మాత్రమే దృష్టి సారించడం మీ విజయానికి మానసిక ప్రశాంతతకు దారి తీస్తుంది. వివాద రహితమైన వ్యక్తులుగా ఉండాలని భావిస్తారు. వివాదాలు, గొడవలు మనస్పర్థలు ఇతరులతో సొంతవాళ్ళ వలన ఏర్పడతాయి. జీవితంలో సాధించే విజయాలకు ప్రధానంగా దైవానుగ్రహమేనని నమ్ముతారు. సుదర్శన కవచ పారాయణ,విష్ణు సహస్ర నామ పారాయణ నిత్యజీవితంలో ఓ భాగం చేయడం చెప్పదగిన సూచన, సువర్ణ ఆభరణాలు, సెంటిమెంట్ వస్తువులు, భూములు ఎట్టి పరిస్థితిలోను తనఖా పెట్టవద్దు. భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. కాస్త ఆలస్యమైనా అదృష్ట దేవత అనుగ్రహం పొందుతారు.

మీ సన్నిహిత వర్గం, స్నేహితులు మీ మాట వినకుండా దురాశకు పోయి నష్టపోతారు. మీ మాట విననందుకు వారిని కొంతకాలం దూరంగా ఉంచుతారు. కొన్ని దిక్కుమాలిన విషయాలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ బాధ్యత వహించవలసి వస్తుంది. శక్తి సామర్థ్యాలు లేని బలహీన వ్యక్తులు, అవినీతి పరులు ఎందుకూ పనికి రాని వారు రాజకీయ పరపతి వల్ల అర్హత లేని ప్రయోజనాలు పొందుతారు. ఇది మీకు బాధ కలిగించే అంశంగా మారుతుంది. అత్యంత ఆశ్చర్యం కలిగించే విషయంగా కూడా మారుతుంది. నీతి, నిజాయితీ, శ్రమ, శక్తి సామర్థ్యాలు, క్రమశిక్షణ, దైవ భక్తి అన్నీ వ్యర్థమే. కులమతాలు, కుళ్ళు రాజకీయాలు సమాజాన్ని శాసిస్తున్నాయి. అన్న భావన మీలో కలుగుతుంది. ఈ కఠోరమైన వాస్తవం మీ నిర్వేదానికి, నిరాశకు దారి తీస్తాయి. శ్రమించిన వారికి, దొంగకు ఒకే విధమైన స్థానం లభించడం మీరు సహించలేరు. కీర్తి, ధనం పరిత్యాగం చేస్తారు. అసమర్థులతో, స్వార్థపరులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడచి వెళ్ళడమే మేలని గ్రహిస్తారు. అంతరాత్మసాక్షిగా వ్యతిరేకంగా సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి జీవించడం మీ వల్ల కాదని మీరు గ్రహిస్తారు. ప్రేమ వివాహాల విషయంలో మీకిష్టం లేదని స్పష్టంగా చెప్పేస్తారు. మనో నిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెడతారు. విలువైన స్థిరాస్తులు ఏర్పడతాయి. సాంకేతిక, న్యాయ, వైద్యరంగాలలో రాణిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. నూతన బాషలు అభ్యసిస్తారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపికవుతారు. ఎ.పి.పి.ఎస్.సి. పరీక్షలలో కూడా సానుకూల ఫలితాలు సాధిస్తారు. ఆహార నియమాలు పాటిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. విదేశాలు వెళ్ళడానికి అవకాశాలు వస్తాయి. పార్ట్‌టైం జాబ్‌లు పర్మినెంట్ అవుతాయి. ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. కుటుంబ విషయాల కారణంగా కొంతమంది వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలని భావిస్తారు. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. నిర్మాణ సంబంధమైన పనులు వేగవంతం అవుతాయి. స్వంత వ్యాపారాలు, భాగస్వామ్య వ్యాపారాలు బాగుంటాయి. విద్యాసంబంధ విషయాలు బాగుంటాయి. మెరిట్ మార్కులు వస్తాయి. వివాహం ఘనంగా చేస్తారు. రాజకీయ జీవితం బాగుంటుంది. వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్ఠ పెంచుకోగలుగుతారు. ఇష్టం లేని వ్యక్తులతో, స్థాయి తక్కువ మనుషులతో సంబంధ బాంధవ్యాలు తెంచుకుంటారు. మానసికమైన ఉల్లాసాన్ని, మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. సామాజిక సేవా కార్యక్రమాలలో, యూనియన్ కార్యక్రమాలలో మంచి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. కారణాలు ఏమైనా కొంతమంది సన్నిహితులు దూరమవుతారు. మరొకరు సన్నిహితులవుతారు. సంతానం విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం అవుతాయి. నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తుల వల్ల వృత్తిపరంగా ఇబ్బందులు ఎదురవుతాయి. మహోన్నత శిఖరాలు అధిరోహించాలని మీ ఆశయం పురోగతిలో ఉంటుంది. మీ వ్యక్తిగత, వ్యాపార విషయాలు ఎంత గుట్టుగా ఉంటే అంత మంచిది. ఈ రాశిలో జన్మించిన వారికి ప్రేమ వ్యవహారాలు చెప్పదగినవి కావు. తాత్కాలిక వ్యూహంలో

జీవితాన్ని కష్టాల పాలు చేసుకోవద్దు. మధ్యమధ్యలో జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన కొంతమంది చట్టబద్ధంగా, శాశ్వతంగా విడిపోయే పరిస్థితులు గోచరిస్తున్నాయి. విదేశాలలో ఉన్న మీ సన్నిహితులు, రక్తసంబంధీకులు పురోగతిలో ఉంటారు. అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటారు. ఆధునిక వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంటారు. మీ అభిరుచికి తగిన విధంగా ఒక గార్డెన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరు. అందరితో చర్చించి నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తారు. అందరినీ కలుపుకు పోయే పద్ధతి అనుసరిస్తారు. పెట్టిన పెట్టుబడి లాభాల రూపంలో ఉండిపోతుంది. విశేషించి వ్యక్తిగత అవసరాలకు, కుటుంబ అవసరాలకు ఖర్చులు విశేషంగా సూచిస్తున్నాయి. మీ దైనందిన జీవితంలో వినూత్నమైన మంచి మార్పులు వస్తాయి. కార్యాలయంలో రాజకీయాలు అధికమవుతాయి. వర్గసంబంధ రాజకీయాలు చోటు చేసుకుంటాయి. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. ఇతరులు సలహాలు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలతోపాటు పట్టువిడుపులు మంచికి దారి తీస్తాయి. నూతన కొనుగోళ్లు లాభిస్తాయి. వివాదాస్పద అంశాలు, మధ్యవర్తి పంచాయితీలు మీకు అనుకూలంగా మారతాయి. వైరివర్గం మీ గుడ్‌విల్‌ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తుంది. సభావిపత్తుల అవసరాల కోసం స్థలాన్ని రహస్యంగా కొనుగోలు చేస్తారు. ప్రైవేటు పరంగా రావాల్సిన బిల్లులు ఆలస్యమవుతాయి. లైసెన్సు రెన్యువల్ సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతుంది. ఆర్థిక సంస్థల నుండి, బ్యాంకుల నుండి లోను తీసుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో, రాజకీయాలను రాజకీయ పలుకుబడితో అధిగమిస్తారు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ప్రాధాన్యం లేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. కుటుంబ వ్యవహారాలలో కొంత అశాంతి ఏర్పడుతుంది. ఎవరినీ ఏమీ అనకుండా తలవంచుకు వెడితే గొడవలు ఉండవు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే ... గొడవలు, తగాదాలు చిన్న పిల్లలకు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి ఎదురవుతుంది. సంవత్సర ద్వితీయార్ధంలో పోటీ పరీక్షలలో ఘన విజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. గతించిన వ్యక్తుల జ్ఞాపకాలు మధ్యమధ్య బాధిస్తాయి. విద్యారంగంలో కృషి చేసే వారికి ఆ రంగంలోనే ఉద్యోగం వస్తుంది. వ్యాపార సంబంధ విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల లబ్ది పొందుతారు. కోర్టు తీర్పులు మీ సంస్థకు అనుకూలంగా వస్తాయి. కోర్టు తీర్పు అమలుకు నడచుకోవడానికి సమయం పడుతుంది. చాలా సందర్భాలలో మీ మేధస్సు ప్రదర్శించబడుతుంది. శక్తి సామర్థ్యాలు కలిగిన వారిని దరి జేర్చుకుంటారు. కుల, మత వర్గాలకు అతీతంగా శక్తిసామర్థ్యాలకు పెద్ద పీట వేస్తారు. ఏరోనాటికల్ ఇంజనీర్‌గా మీ ప్రతిభ రాణిస్తుంది. ఉద్యోగపరంగా ఇతరులపై వచ్చిన నిందలు, ఆరోపణలు ఎంతవరకు నిజమో విచారించి నివేదిక ఇవ్వవలసిన బాధ్యత మీపై పడుతుంది. సున్నితమైన ఈ అంశంలో వాస్తవాలకన్నా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయం చేస్తారు. బాగా చదువుకుని కుటుంబ ప్రతిష్ఠ నిలబెట్టడానికి ఉత్సాహంగా శ్రమిస్తారు. పంచమంలో సంచరించు గురు గ్రహ ప్రభావం, సప్తమంలో సంచరించు రాహు గ్రహ ప్రభావం, జన్మరాశిలో సంచరించు కేతు గ్రహ ప్రభావం, గురు,శుక్ర మౌఢ్యములు, రవి, చంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. విలువైన వస్తువులను భీమాచేయడం మర్చిపోవద్దు. వివాదాస్పద, ఆర్థిక లావాదేవీల జోలికి వెళ్ళవద్దు. మీరు చేసే పనులకు, మీ మాటలకు వక్రార్థాలు వస్తాయి. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణంగా తగవులు పెట్టుకుని నోరుజారి, పరువు తీసుకుని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనో వేదనకు కారణమవుతుంది. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చిపెట్టుకున్నవని అందరికీ అర్థం అవుతుంది. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. ఊహలు, సహనానికి ఉన్నతేడా ఆశ్చర్యం కలిగిస్తుంది. మీపై అధికారుల ఆంతరంగిక రహస్యాలు మీకు తెలుస్తాయి. విదేశాల నుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయంపై బంధువులతో, స్నేహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట వినడం పట్ల బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. మీపై వచ్చిన పిటీషన్లు, విచారణలు ఏవీ మీపై ప్రభావం చూపవు. స్థిరాస్తులు అమ్మేటప్పుడు అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలించండి. గొప్ప కార్యక్రమాలకు ఒంటరిగా శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నత స్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు మీ వైరి వర్గానికి దిగ్భ్రాంతి కలిగిస్తాయి. స్వేచ్ఛ, స్వతంత్రాలు హరించుకు పోతున్నాయన్న భావన మీకు కలుగుతుంది. మీ వ్యాపారానికి సంబంధించిన విషయాలు అభివృద్ధి పథంలో ఉంటాయి. సంతానంలేని వారికి సంతాన ప్రాప్తి, అవివాహితులకు వివాహకాలం. ఈ రాశివారు ప్రతిరోజూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణ చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**స్వచ్ఛమైన రుద్రాక్షలకు, మీ వ్యక్తిగతమైన జాతక సమస్యల గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి. : 8466932223/4/5, 9014126121**

**మీనరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈసంవత్సరం చాలా బాగుంది. కళా,సాంస్కృతిక, సాహిత్య రంగాలలో విశేషంగా రాణిస్తారు. సంతానం కలుగుతుంది. విద్యా, ఉద్యోగ విషయాలు పురోగతిలో ఉంటాయి. మెరిట్ మార్కులు సాధిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని స్వంతం చేసుకుంటారు. క్రమశిక్షణాయుత జీవితం మనశ్శాంతి ఇస్తుంది. ప్రతిరోజు యోగా, ధ్యానం, పూజ మొదలైనవి మంచి ఫలితాన్నిస్తాయి. సివిల్, సర్వీసులకోసం కష్టపడే వారికి తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా టెంపరరీగా చేస్తున్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. కుటుంబ సభ్యులంతా పరస్పర ప్రేమాభిమానాలతో ఉంటారు. ఇతరుల ప్రమేయం మీ కుటుంబంలో లేనప్పుడు ప్రశాంతత ఉంటుంది. విదేశాలలో నివసిస్తున్న వారికి కాలం అనుకూలంగా ఉంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. ఆర్థిక స్థితి బాగుంటుంది. విలువైన ఆభరణాలు, ఆస్తులు కొనుగోలు చేస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. అన్నీ మీరు అనుకున్నట్టే జరుగుతాయి. ఎక్కడా నమ్మకద్రోహం ఎదురుకాదు.

మారుతున్న సామాజిక పరిస్థితులలో మీపై ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ప్రభావం చూపుతాయి. కొన్ని ముఖ్యమైన పరీక్షలు వాయిదా పడడం మీ నిరాశకు కారణం అవుతుంది. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం ఉంటుంది. వాటిపై మరింత దృష్టి పెడతారు. సభలు, సమావేశాలు, ఫంక్షన్స్ మంచిగా నిర్వహిస్తారు. యూనియన్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు ఇ.ఎన్.టి. సమస్యలు బాధిస్తాయి. మీ ఆధ్వర్యంలో నడిచే బ్యూటీపార్లర్లు, విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు మంచి అభివృద్ధి పథంలో నడుస్తాయి. కుటుంబానికి అన్ని విధాలా అండదండగా నిలుస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి ఒకరికి తెలియకుండా మరొకరికి ఆర్థిక సహాయం చేస్తారు. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. మీ స్వయం సంపాదన వల్ల వచ్చిన డబ్బుతో నూతన గృహం కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఎక్కువగా దృష్టి సారిస్తారు. దొంగ స్వామీజీల వల్ల నష్టపోతారు. కొంతమంది అతీంద్రియ శక్తులు, మానవతాతీత శక్తులు ఉన్నాయని మిమ్మల్ని నమ్మించి మోసం చేస్తారు. అలాంటి వాటిని నమ్మక దూరంగా ఉంచుతారు. పొదుపు చేద్దామనుకున్న మీకు పెరుగుతున్న ధరలు ఆటంకంగా నిలుస్తాయి. టి.వి., సినిమా రంగంలో ఉన్న వారికి కొత్తకొత్త అవకాశాలు కలిసి వస్తాయి. భార్యాభర్తల మధ్య అన్యోన్యత బాగుంటుంది. పుట్టింటి అండ, మెట్టినింటి అండ సంపూర్ణంగా ఉంటుంది. కష్టం తెలియకుండా కాలం దొర్లిపోతుంది. బంధువులతో సంబంధం కలుపుకోవాలనుకునే మీ పెద్దవాళ్ళ ఆలోచనకు మీరు అడ్డుకట్ట వేస్తారు. ఆప్తులు, సన్నిహితులు ఇబ్బందులలో పడతారు. వారిని ఆదుకోవలసిన బాధ్యత మీపై పడుతుంది. కష్టాలలో ఉన్నవారికి మాట సహాయం చేయడానికి వెనుకాడరు. కానీ స్వయం కృతాపరాధాల వల్ల కష్టాలు తెచ్చుకునే వారిపై మీ అభిప్రాయాలు వేరుగా ఉంటాయి. కొందరి విషయంలో మీ సాంగత్యం నాకు కుదరదని చెప్పిన ఆత్మీయులు తిరిగిరారు. గతించిన వారి జ్ఞాపకాలు బాధిస్తాయి. వేధిస్తాయి. మెడిసిన్ సీటుకోసం ప్రయత్నించే వారికి కాలం అనుకూలంగా ఉంది. ప్రేమ పెళ్ళిళ్ళు వివాదాస్పదం అవుతాయి, ఆగిపోతాయి. పెద్దల అభిప్రాయంతో తీవ్రంగా విభేదిస్తారు. వాగ్వివాదాలకు దిగుతారు. అయినా ప్రయోజనం ఉండదు. పెద్దలు మిమ్మల్ని శాశ్వతంగా వదులుకోవడానికి ఇష్టపడతారు. కానీ, ప్రేమ వివాహానికి అంగీకరించరు. మీ ప్రమేయం లేకుండా సంప్రాప్తించిన పదవి వల్ల లాభపడతారు. కోర్టు వ్యవహారాలు ఒక దశకు చేరుకుంటాయి. మేధావులతో, సంఘంలో పెద్దలతో పరిచయాలు ఏర్పడతాయి. అవివాహితులకు వివాహ ప్రాప్తి, పునర్వివాహం కోసం యత్నిస్తున్న వారికి అనుకూల కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి మొత్తం మీద ఈ సంవత్సరం స్వయం కృషితో అనుకూల ఫలితాలు సాధిస్తారు. దైవానికి పదేపదే కృతజ్ఞతలు చెప్పుకుంటారు. నిత్యం మహాలక్ష్మీ దేవిని ఆరావళి కుంకుమతో పూజించండి.

**మీ వ్యక్తిగత జాతకం గురించి తెలుసుకోవాలంటే సంప్రదించండి.**

**: 8466932223/4/5, 9014126121**



## నవగ్రహాలు - రుద్రాక్షలు



రుద్రాక్ష ధారణ మంచిది. శుభప్రదం. రుద్రాక్ష ధరించేటప్పుడు కొన్ని ప్రామాణిక సూత్రాలు పాటించాలి. ఏ రుద్రాక్ష ధరిస్తున్నామో ఆ రుద్రాక్షకి సంబంధించిన మంత్రాన్ని అభిమంత్రించి ధరించాలి. ఒక్కొక్క రుద్రాక్షకి ఒక్కొక్క మంత్రం ఉంటుంది. అంతేకాకుండా జాతకాన్ని అనుసరించి రుద్రాక్ష నిర్ణయం చేయాలి. ఏదో ఒక రుద్రాక్ష, ఎవరో చెప్పారని ధరించటం సరికాదు. నిష్ణాతులైనటువంటి జ్యోతిష్కులకు జాతకం చూపించి, వారి సలహా మేరకు రుద్రాక్ష ధరించాలి. స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. నిష్ణాతులైన జ్యోతిష్కులు ఎవరో మీరే విచారించి తెలుసుకోవాలి. ప్రకటనలు చూసి గొప్ప జ్యోతిష్కులు అని నమ్మి మోసపోవద్దు. ప్రచారం లేకపోయినా గొప్ప జ్యోతిష్కులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు.

**రుద్రాక్ష ధరించడానికి కొన్ని ఉదాహరణలు :-**

1. జాతకంలో కాలసర్పదోషం ఉంటే షణ్ముఖి రుద్రాక్ష ధరించాలి.
2. లగ్న దశమాధిపతుల్లో ఏ ఒక్కరైనా నీచస్థితిలో ఉంటే చతుర్ముఖి రుద్రాక్ష ధరించాలి.
3. చంద్ర లగ్నవశాత్తు ద్వితీయ, ద్వాదశములలో గ్రహములు లేనప్పుడు పంచముఖి రుద్రాక్ష ధరించాలి.
4. భాగ్యాధిపతి నీచస్థితిలో ఉన్నా, పాపగ్రహ దృష్టి కలిగి ఉన్నా ద్విముఖి రుద్రాక్ష ధరించాలి.
5. శష్టాష్టమ వ్యయాధిపతులు ఉచ్ఛ స్థితిలో ఉన్నా, కేంద్ర కోణములలో ఉన్నా అష్టముఖి రుద్రాక్ష ధరించాలి.
6. సప్తమ స్థానాధిపతి (వివాహ స్థానాధిపతి) జాతకంలో బాగా లేనప్పుడు, వైవాహిక సంబంధమైన చిక్కులు ఏర్పడినప్పుడు వివాహం ఆలస్యం అవటం వంటి సమస్యలు ఎదురైనప్పుడు సప్తముఖి, షణ్ముఖి రెండు రుద్రాక్షలు ధరించాలి.
7. నీచ స్థితిలో ఉన్న దశమాధిపతి దశ నడుస్తున్నప్పుడు 18 ముఖాల రుద్రాక్ష ధరించాలి. ఈ విధంగా జాతకాన్ని పరిశీలించి ఎవరికి ఏ రుద్రాక్ష అవసరమో తెలుసుకొని ఆ రుద్రాక్షకి సంబంధించిన మంత్రాన్ని అభిమంత్రించి ఇవ్వాలి. ఇది రుద్రాక్షధారణ విధివిధానం. పైన చెప్పిన విధంగా స్వచ్ఛమైన రుద్రాక్షలను విధి, విధానంగా మీ జాతకం పరిశీలించి **ప్రముఖ జ్యోతిష్కుడు శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి** ఇవ్వగలరు. ఈ అవకాశాన్ని వినియోగించుకొండి. స్త్రీలు రుద్రాక్షలు ధరించరాదు. వారికి రుద్రాక్షలు ఇవ్వబడవు. మేం రుద్రాక్షలు వ్యాపార దృక్పథంలో అమ్మే ఉద్దేశ్యమే ఉంటే స్త్రీలు రుద్రాక్షల ధరించవచ్చు అని చెప్పేవాళ్లం.

ఇట్లు

**రుద్రాక్ష నిపుణులు, డా. ములుగు రామలింగేశ్వర ప్రసాదు సిద్ధాంతి**

**సంప్రదించండి : 8466932223/4/5, 9014126121**